ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://epaper.prajakalam.in
https:// prajakalam.in
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 18-06- 2025 సంపుటి: 16 , సంచిక: 79, నిజామాబాద్ పేజీలు : 12, వెల : 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



# భద్రత లేని బాసర తీరం

## అయిదేండ్లలో 51 మంది మృతి

- ఇది ముమ్మాటికీ అధికారుల నిర్లక్ష్యమే
- పుణ్యస్నానాలకొచ్చి చనిపోతున్న భక్తులు
- రెండు రోజుల కిందట అయిదుగురు యువకులు మృతి
- జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో పిటీషన్

**బాసర, జూన్ 17 (ప్రజాకలం ప్రతినిధి) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర గోదావరి నదిలో పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు భద్రత కరువైంది. ఆలయానికి కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నా.. భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే చోట భద్రతా చర్యలు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఐదేళ్లుగా అధికారుల నిర్లక్ష్యానికి 51 మంది బలయ్యారు. సాధారణంగా జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు తొలుత గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరిస్తుంటారు. అయితే స్నాన ఘాట్‌ల వద్ద సరైన ఏర్పాట్లు లేకపోవడంతో భక్తులు అవస్థలు పడుతున్నారు. అలాగే ప్రమాదాలకు కూడా గురవుతున్నారు. కొందరు నది మధ్యలో ఉన్న ఇసుకమేటల వరకూ పడవలో వెళ్లి అక్కడ స్నానాలు చేస్తున్నారు. ఇక్కడ సుమారు ముప్పయి వరకు పడవలు ఉన్నాయి. ఇసుక మేటల వరకూ తీసుకెళ్లి అక్కడ వదిలి పడవ నిర్వాహకులు వచ్చేస్తున్నారు. ఆ ఇసుక మేటల వద్ద స్నానాలు చేసే వారికి నీటి లోతు తెలియక ప్రమాదాలకు గురై గల్లంతు అవుతున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని చింతల్ బరి, దిల్‌షుక్‌నగర్‌కు చెందిన ఐదుగురు గోదావరి నదిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. గత వారం పుణ్యస్నానాలు చేయడానికి వచ్చి ఇద్దరు మృతి చెందారు.

**ఐదేళ్లలో 51 మంది బలి**

గోదావరి నదిలో ఐదేళ్లలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. 2021లో పది మంది 2022లో 12 మంది, 2023లో 11 మంది, 2024లో పది మంది 2025 లో ఆరు నెలలకు ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు.

**ఇదీ నిర్లక్ష్యం..** స్నానాల ఘాట్ వద్ద ఎటువంటి సూచిక బోర్డులు లేవని, గజ ఈతగాళ్ల జాడే లేదని, లైవ్ జాకెట్లు మచ్చుకైనా కనిపించలేదని, అధికారులు, సిబ్బంది భక్తులను పట్టించుకున్న పాపాన పోవడంలేదని పలువురు భక్తులు ఆరోపించారు.

తరువాయి 2వ పేజీలో...




### కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్

# దుష్ప్రచారం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- సాకుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించాం

**హైదరాబాద్, జూన్ 17 (ప్రజాకలం ప్రతినిధి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు చేసి 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రల శంకుస్థాపన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..

తరువాయి 2వ పేజీలో...

### టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కి

# కేటీఆర్ లీగల్ నోటీస్



- ఫోన్ ట్యాపింగ్ కేసులో మహేష్ గౌడ్ చేసినవి అసత్య ఆరోపణలే
- కాంగ్రెస్ సర్కార్ తన చేతగానీతనాన్ని కప్పిపుచ్చేందుకే ఈ రాద్ధాంతం
- ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు
- భేషరతుగా మహేష్ కుమార్ గౌడ్ క్షమాపణలు చెప్పాలి : కేటీఆర్ డిమాండ్

**హైదరాబాద్, జూన్ 17 (ప్రజాకలం ప్రతినిధి) :** టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు ఇచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మహేష్ గౌడ్ చేసినవి అసత్య ఆరోపణలేనని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కార్ తన చేతగానీతనాన్ని కప్పిపుచ్చేందుకు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా తమపై, తమ పార్టీ నేతలపై ఇంతటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు.

తరువాయి 2వ పేజీలో...



### నేడు గోదావరి-బనకచర్లపై

# ఎంపీల సమావేశం

## రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్
## హాజరుకానున్న సీఎం రేవంత్ రెడ్డి
## కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ లకు ఆహ్వానం

**హైదరాబాద్, జూన్ 17 (ప్రజాకలం ప్రతినిధి) :** గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును మరింత గట్టిగా ప్రతిఘటించడంతో పాటు కేంద్ర జలసంఘం అనుమతులు ఇవ్వకుండా ఒత్తిడి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ పథకాన్ని రూపొందిస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగ బుధవారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర సచివాలయంలో పార్లమెంటు సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్న ఈ సమావేశంలో ప్రత్యేక అతిధులుగా కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ లను ఆహ్వానించినట్లు ఆయన పేర్కొన్నారు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్ లకు స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోన్ చేసి సమావేశానికి అహ్వానించారు. అందుబాటులో ఉన్న లోకసభ సభ్యులు, రాజ్యసభ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి

తరువాయి 2వ పేజీలో...

# దారల కబ్జాలో వందల ఎకరాల భూమి



## ప్రజాపాలనలో విముక్తి కలిగేనా..?

- దౌలత్ నగర్ గ్రామ కంఠం భూమి కబ్జా
- ఎస్సీ కార్పొరేషన్ లో మహిళలకు ఇచ్చిన 40 ఎకరాల భూమి దొరల పాలు
- కల్లెడ గ్రామంలో ప్రభుత్వం గౌడ సంఘానికి ఇచ్చిన 4 ఎకరాల్లో మూడు ఎకరాలు పత్తాలేని వైనం
- కల్లెడలో గొల్లలకు ఇచ్చిన గొల్ల కంచ మాయం...
- ఐదు లక్షల కొని 18 లక్షలకు అమ్మి... మండల పరిధి గ్రామాలకు రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని తెచ్చిన వైనం..
- అన్నారం... సర్వే నెం 489 లో అక్రమ నిర్మాణం

( వరంగల్/ పర్వతగిరి) జూన్ 17, ప్రజాకలం ప్రతినిధి

దొరల కబ్జాలో మండల వ్యాప్తంగా వందల ఎకరాల భూమి ఉందని అన్యాయంగా గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు ఎమ్మెల్యేలకు రెండు మూడు ఏకరాలు దారదత్తం చేసి వందల ఎకరాలను అధికారుల గుప్పేట్లో పెట్టుకోని పక్కన ఉన్న రైతుల భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ నెంబర్లను బై వన్ బై టు

తరువాయి 2వ పేజీలో...

### అహ్మదాబాద్ విమాన ప్రమాదం

## 135 మంది బాధితుల గుర్తింపు



అహ్మదాబాద్: అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో 270 మంది ప్రాణాలు కోల్పోయిన ఐదు రోజుల తర్వాత, ఇప్పటివరకు 135 మంది బాధితులను డీఎన్ఏ మ్యాచింగ్ ద్వారా గుర్తించామని, 101 మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించామని అధికారులు మంగళవారం తెలిపారు. అనేక మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో బాధితుల గుర్తింపును నిర్ధారించడానికి అధికారులు డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు. "మంగళవారం ఉదయం వరకు, 135 డీఎన్ఏ నమూనాలను సరిపోల్చారు. 101 మృతదేహాలను ఇప్పటికే సంబంధిత కుటుంబాలకు అప్పగించారు.

తరువాయి 2వ పేజీలో...

### ఇది హేయమైన చర్య..

# కేటీఆర్ సిగ్గుతో తలదించుకో

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, జూన్ 17 (ప్రజాకలం ప్రతినిధి):** ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జూబ్లీ హిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిప డ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్‌లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా ఉండలనే చెడు ఆలోచనతో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలే పారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తరువాయి 2వ పేజీలో...

# భద్రత లేని బాసర తీరం

మొదటి పేజీ తరువాయి...

నది లోపలికి వెళ్లకుండా ఉండేందుకు ఎలాంటి భద్రతా చర్యలు చేపట్టలేదని, కనీసం కంచె ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకునేలా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయాలనిడిమాండ్ చేశారు.

**ఇష్టానుసారంగా బోటింగ్ నిర్వహణ**

బాసర వద్ద గోదావరి నదిలో బోటింగ్ నిర్వహణ ఉంది. నాటు పడవలతో బోటింగ్ నిర్వహిస్తుంటారు. ఎక్కడ నిబంధనలు పాటించడం లేదు. సుమారు ముప్పయికి పైగా పడవలు ఉన్నాయి. గోదావరి నది మధ్యలో ఉన్న ఇసుక మేటల వద్దకు పడవలో కొందరు భక్తులు వెళ్లి అక్కడ స్నానాలు చేసి వస్తుంటారు. అయితే ఇసుక దిబ్బల వద్ద కూడా హెచ్చరికా బోర్డులు లేవు. గజ ఈతగాళ్లు కూడా లేరు. అలాగే పడవ నిర్వహకులు కూడా భక్తులను ఇసుక మేటల వద్ద దించి తిరిగి వచ్చేస్తారు. దీంతో ఇసుక మేటల సమీపంలో స్నానాలు చేసే వారికి గోదావరి లోతు తెలియక ప్రమాదాలకు గురవుతున్నారు. భక్తుల భద్రత దృష్ట్యా బాసర వద్ద గోదావ రిలో పడవల సంచారంపై నిషేధం విధిస్తూ భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి సోమవారం ఉత్త ర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు నదిలో పడవలను తిప్పరాదని పడవలు నడిపే వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు.

**పర్యవేక్షణ కరువు..**బాసర ఆలయానికి గత రెండు సంవత్సరాలుగా రెగ్యులర్ ఈవోను నియమించకపోవడంతో పర్యవేక్షణ కరువైంది. ఆలయంతో పాటు గోదావరి నది తీరం పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత, భద్రత చర్యలపై పర్యవేక్షించే వారు లేకపోవడం తో భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కీసర ఆలయ ఈఓ సుధాకర్ రెడ్డిని ఇక్కడ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

**జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో పిటీషన్**

నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రం సమీపాన గోదావరిలో రెండు రోజుల కిందట ప్రమాదానికి గురై ఐదుగురు మృతి చెందిన సంఘటనపై న్యాయవాది ఇమ్మానేని రామారావు జాతీయ మానవ హక్కుల కమిషన్(ఎన్‌హెచ్ఆర్సీ)లో పిటీషన్ దాఖలు చేశారు. బాసరలో అధికారుల నిర్వహణ లోపం, అడుగడుగునా నిర్లక్ష్యం కారణంగా ఐదు నిండు ప్రాణాలు బలైనట్టు ఆయన తన పిటిషనలో పేర్కొన్నారు. రెండు రోజుల కిందట మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పిటిషన్ స్వీకరించిన కమిషన్ ఘటనపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ దుష్ప్రచారం

మొదటి పేజీ తరువాయి...

సమస్యలు ఉన్నవారు రాజధాని వరకు రాలేరని, కానీ ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించే వాళ్లు ఉండటం గొప్ప విషయమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదని గత బీఆర్ఎస్ ప్రభుత్వ నేతలు దుష్ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది మార్చిలో గరిష్ఠంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడిందని, ఎంత డిమాండ్ ఉన్నప్పటికీ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాకు కృషి చేసిన అధికారులు, సిబ్బందికి భట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలియజేశారు. 29 లక్షల పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, సాకుకు ఉచిత విద్యుత్ కోసం రూ.11,500 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. పేదల ఇళ్లకు గృహజ్యోతి కింద 200 యూనిట్లు, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ కోసం ఏటా రూ.13 వేల కోట్లకు పైగా ఖర్చు చేస్తున్నమని డిప్యూటీ సీఎం వివరించారు. రైతులకు రుణమాఫీ కింద రూ.21 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని, 1,49,35,000 మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా వేస్తున్నామని వ్యాఖ్యానించారు. 9 రోజుల వ్యవధిలోనే రూ.9 వేల కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో వేసిన సందర్భాలు గతంలో లేవని తెలిపారు. భూమిలేని పేదలకు కూడా ఇందిరమ్మ భరోసా కింద రూ.12 వేల చొప్పున ఇస్తున్నామని, ఇప్పటికే రేషన్ కార్డులున్న 90 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం ఇస్తున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కి

# కేటీఆర్ లీగల్ నోటీస్

మొదటి పేజీ తరువాయి...

వెంటనే భేషరతుగా మహేష్ కుమార్ గౌడ్ క్షమాపణలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**కేటీఆర్ మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్ ఏసీబీకి ఇవ్వాల్సిన అవసరం లేదు: న్యాయవాదుల స్పష్టత**

కాగా, మరోవైపు కేటీఆర్ మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్ ఏసీబీకి ఇవ్వాల్సిన అవసరం లేదని న్యాయవాదుల బృందం స్పష్టంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లావాదేవీలకు సంబంధించి ఎలాంటి కోర్టు తీర్పు లేనప్పుడు మొబైల్ ఫోన్లు అడిగే హక్కు ఏసీబీకి లేదని, గతంలో హైకోర్టు, సుప్రీం కోర్టులు ఇచ్చిన తీర్పులను న్యాయవాదులు ప్రస్తావించారు. ఫార్ములా ఈ -కార్ రేస్ విచారణ సందర్భంగా కేటీఆర్ మొబైల్ ఫోన్లతో పాటు ల్యాప్‌టాప్ ఇవ్వాలనే ఏసీబీ అంశంపై కేటీఆర్ న్యాయవాదులతో కలిసి చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. ప్రాథమికంగా కేటీఆర్ న్యాయవాదులు పేర్కొనదాన్ని ప్రకారం... ప్రస్తుతం కొనసాగుతున్న విచారణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో నిర్వహించిన క్రీడా కార్యక్రమానికి సంబంధించినదని న్యాయవాదులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత ఫార్ములా ఈ -కార్ రేస్ నిర్వహణ పూర్తిగా అధికారుల యంత్రాంగం ద్వారా సాగిందని అన్నారు. ఇందులో కేటీఆర్ నిర్ణయానికి మినహా వ్యక్తిగతంగా పరిమిత పాత్ర మాత్రమే వహించారని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కేసు అనేది ప్రభుత్వ లావాదేవీకి సంబంధించినదే తప్పా, వ్యక్తిగత సంభాషణలకు సంబంధించినది కాదని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశానికి సంబంధించిన అవగాహన ఒప్పందాలతో పాటు ఆయా సంస్థలతో జరిగిన ఒప్పందాలన్నీ రాష్ట్ర ప్రభుత్వానికి అందుబాటులో ఉన్నాయని, జరిగిన ప్రతి నగదు లావాదేవీ అధికారికంగా బ్యాంకుల ద్వారా జరిగినప్పుడు, అప్పట్లో మంత్రిగా ఉన్న కేటీఆర్ వ్యక్తిగత సమాచారం అడిగే హక్కు ఏసీబీకి లేదని అన్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న సమయంలో కేవలం రాజకీయ వేధింపుల కోణంలో మొబైల్ ఫోన్ అడగటం వెనుక న్యాయ సమ్మతమైన కారణాలు లేవని కేటీఆర్ న్యాయవాదులు పేర్కొన్నారు. విచారణ సంస్థలు ఒక పౌరుడి నుంచి సేకరించిన సమాచారాన్ని తిరిగి అదే వ్యక్తిపై వాడే కుట్ర చేయడం అన్యాయమని గతంలో హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చాయని న్యాయవాదులు గుర్తు చేశారు. పైగా, వ్యక్తిగతంగా వాడే ఫోన్లను ఎలాంటి కోర్టు తీర్పు లేకుండా, వాటితో నేరుగా ఆరోపణల సంబంధం లేనప్పుడు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అంతేకాక, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం, ఐటీ చట్టం ప్రకారం, ప్రైవసీ హక్కులకు విఘాతం కలిగించేలా ఉంటుందని అన్నారు. ఈ చట్టాల ప్రకారం కేవలం కోర్టు తీర్పు ఉన్నప్పుడు మాత్రమే విచారణ సంస్థలు మొబైల్, ల్యాప్‌టాప్ లాంటి పర్సనల్ డివైసులు అడగవచ్చని వివరించారు. అంతేకాక, ఎలాంటి ప్రజాప్రయోజనం లేని సందర్భంలో విచారణ సంస్థలు ఇలాంటి ఆదేశాలు ఇవ్వలేవని అన్నారు. ఎటువంటి నిధుల దుర్వినియోగం లేకుండా, స్కాంలు లేని పరిస్థితిలో ఈ కేసు పూర్తిగా రాజకీయ వేధింపుల కోణంలో జరుగుతోందని కేటీఆర్ న్యాయవాదులు స్పష్టంగా పేర్కొన్నారు.

# దొరల కబ్జాలో వందల ఎకరాల భూమి





మొదటి పేజీ తరువాయి...

లాగా వేసుకుంటూ అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడ్డారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజాపాలనలో మాకు విముక్తి కలిగేనా అని భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో ఫిర్యాదులు చేయడానికి వచ్చిన రైతులు సంధిస్తున్న ప్రశ్నలు..ఎన్నో ఉన్నాయి. ఇప్పటివరకు పర్వతగిరి మండల వ్యాప్తంగా 4800 పై చిలుకు సమస్యలు భూభారతి చట్టం ద్వారా కల్పించిన అవగాహన సదస్సులో ఫిర్యాదులు వచ్చాయని స్థానిక ఎమ్మార్వో వెంకటస్వామి తెలిపారు. అందులో అధికంగా భూకబ్జాలు జరిగాయని అన్యాయంగా మా భూములు లాక్కున్నారని వచ్చిన ఫిర్యాదులే ఎక్కువగా ఉన్నట్లు సమాచారం. అందులో కల్లెడ గ్రామానికి చెందిన ఎస్సీ కార్పొరేషన్ 2010 లో ఎల్ పి ఎస్ స్కీం లో 22 ఎకరాల భూమి దళితులకు కేటాయించగా అందులో నాలుగు ఎకరాల భూమి ఎలాంటి సంబంధం లేని మహిళ కల్లెడ గీతా సహకార సంఘం పేరుపై అక్రమ పట్టా చేశారని ఫిర్యాదు చేశారు.మండలంలోని దౌలత్ నగర్ గ్రామంలో... కల్లెడ గ్రామానికి చెందిన దొర సంపెల్లి వెంకటేశ్వరరావు తండ్రి రాజయ్య ధరణిని అడ్డుపెట్టుకొని సర్వేనెంబర్ లేకున్నా ఆర్ అండ్ బి నెక్కొండకు వెళ్లేదారి పక్కన సర్వే నెంబరు (424) లో గల నెంబర్ వేసి తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకుని ప్లాట్లు చేసి అమ్ముకొనడం జరిగినదని భూభారతి అవగాహన సదస్సులో ఫిర్యాదు చేశారు. అదే దౌలత్ నగర్ గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నలభై ఎకరాల భూమిని ఎస్సీ మహిళలకు 40 మందికి కేటాయిస్తూ ఇచ్చిన భూమిని కౌలు పేరుతో సంతకాలు తీసుకొని అదే దొరలు కబ్జా చేశారని గతంలో కలెక్టర్కు ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకుండా ఉన్నారని ప్రజాపాలనోనైన న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు స్థానిక ఎస్సీ మహిళలు తెలియజేశారు. కల్లెడ గ్రామానికి చెందిన గొల్ల కంచే యాదవులకు గొర్ల మేపుకోనే కొన్ని కులస్తుల కుటుంబాలకు ఉండవలసిన భూమిని కూడా కొందరు తక్కువ మొత్తంలో కొని అందులో వాటాలు ఉన్నవారికి ఇవ్వకుండా పంచుకున్న దాఖలు ఉన్నాయని ఇటీవల ఫిర్యాదులు జిల్లా కలెక్టర్ గారికి నేరుగా అందడం విశేషం. చెరువుకొమ్ము తండాకు చెందిన ధరవత్ హేమ్లీ(85) ధరావత్ చక్రి (80) లకు వారసత్వంగా రావాల్సిన ఎకరంన్నర భూమిని అక్రమంగా ధారావత్ బిక్య అతని కుమారుడు పోలీస్ కానిస్టేబుల్ ధరావత్ వీరన్న 287/A,290/B/2 లో వారికి తెలియకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఫిర్యాదు చేశారు. ఇలాంటి ఫిర్యాదులు మండల వ్యాప్తంగా ఎన్నో అందాయి ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని బాధితులకు న్యాయం చేస్తూ భరోసా కల్పిస్తారని భూభారతి చట్టం అందరికీ చుట్టంగా ఉంటుందని ఆశిస్తున్నట్లు స్థానికంగా అన్యాయం జరిగిన బాధితులు కోరుకుంటున్నారు.

# నేడు గోదావరి–బనకచర్లపై ఎంపీల సమావేశం

మొదటి పేజీ తరువాయి...సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు ఈ మేరకు నేడిక్కడ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి,తాను ఈ నెల 3 న కొత్త ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్ ను స్వయంగా కలసి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం తరపున అభ్యంతరాలను లేవ నెత్తిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు అందుకు ప్రతిగా స్పందించిన కేంద్రమంత్రి సి.ఆర్ పాటిల్ స్పందిస్తూ తనకు రాసిన లేఖలో గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించిన డి.పి.ఆర్ కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటి వరకు అందలేదని చెబుతూనే అది అందిన మీదట నీటి కేటాయింపులలో ప్రస్తుతం ఉన్న మార్గదర్శకాలు, ట్రిబ్యునల్ తీర్పులు, అంతర్ రాష్ట్ర ఒప్పందాలతో పాటు 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాలను పరిగణనలోకి తీసుకున్నకే సమీక్షిస్తామన్నారు. ఈ నెల 13 న తిరిగి తాను కేంద్ర జలశక్తి మంత్రికి రాసిన లేఖలో గోదావరి–బనకచర్ల లింక్ పథకంపై అభ్యంతరాలను తెలియ పరచడం జరిగింద న్నారు. అంతే గాకుండా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతులను కేంద్ర జల సంఘం నిలువరించాలని డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన ఉటంకించారు వీటన్నింటినీ సమీక్షించిన మీదట గోదావరి–బనకచర్ల విషయంలో భవిష్యత్ లో అనుసరిం చాల్సిన వ్యూహం పై బుధవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో లోకసభ, రాజ్యసభ సభ్యులతో సమావేశం ఏర్పటు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

# 135 మంది బాధితుల గుర్తింపు

మొదటి పేజీ తరువాయి...

ఈ 101 మంది మరణించిన వారిలో ఐదుగురు విమానంలో లేరు" అని అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ జోషి విలేకరులకు తెలిపారు. గుజరాత్, మహారాష్ట్ర, బీహార్, రాజస్థాన్, డయ్యూలోని వివిధ ప్రాంతాలకు చెందిన 101 మంది మృతదేహాలను వారి బంధువులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. మంగళవారం సాయంత్రం లేదా బుధవారం ఉదయం నాటికి బాధితులందరి డీఎన్ఏ ప్రొఫైలింగ్ పూర్తవుతుందని డాక్టర్ రాకేష్ జోషి తెలిపారు. జూన్ 12న మధ్యాహ్నం 1.39 గంటలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 242 మందితో ప్రయాణిస్తున్న బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్‌లోని ఒక మెడికల్ కాలేజీ కాంప్లెక్స్‌పైకి టేకాఫ్ అయిన కొద్ది క్షణాల్లోనే కూలిపోయింది. లండన్ వెళ్తున్న విమానంలో 241 మంది మరణించగా, రమేష్ విశ్వాస్ కుమార్ అనే ఒక ప్రయాణీకుడు మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు.

ఈ ప్రమాదంలో ఐదుగురు ఎంబీబీఎస్ విద్యార్థులు సహా 29 మంది నేలపైనే మరణించిన విషయం తెలిసిందే.

# కేటీఆర్ సిగ్గుతో తలదించుకో

మొదటి పేజీ తరువాయి...

తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టుబట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూ తిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరుమలని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు. తమ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నింది తులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్క్‌లు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# వల్లభి కుర్రోడు తీసిన సినిమాకు గద్దర్ ఫిలిం అవార్డు.

**-మెర్సీ కిల్లింగ్ సినిమాలో నటించిన బేబి హారిక కు గద్దర్ సినీ పురస్కారం .**

**2. సినీ దర్శకుడు ఎస్వి రమణ ప్రతిభకు తొలిసారి దక్కిన అరుదైన గౌరవం.**

ఖమ్మం, జూన్ 17 (ప్రజాకలం ప్రతినిధి) :

జిల్లాలోని ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన యువ సినీ దర్శకుడు సూరపల్లి వెంకటరమణ దర్శకత్వంలో తీసిన మెర్సీ కిల్లింగ్ సినిమాలో బాలనటికి ప్రతిష్టాత్మక గద్దర్ ఫిలిం అవార్డు లభించింది. తెలంగాణ ప్రభుత్వం తొలిసారిగా గత 14 ఏళ్ల తర్వాత సినీ అవార్డులను తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డులను ప్రకటించగా ఈ అవార్డ్స్ లో ఎస్ వి రమణ దర్శకత్వం వహించిన మెర్సీ కిల్లింగ్ సినిమాకు బాల నటి విభాగంలో బేబీ హారిక కు ఫిలిం అవార్డు అందుకున్నారు. సినీ దర్శకుడు ఎస్వి రమణ దర్శకత్వ ప్రతిభకు ప్రతిష్టాత్మక సినీ పురస్కారం లభించింది. సూరపల్లి వెంకటరమణ వల్లభి గ్రామంలో జన్మించి పదవ తరగతి వరకు విద్యాభ్యాసాన్ని వల్లభి గ్రామం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్తిచేసి ఆ తర్వాత ఉన్నత విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన అనంతరం తనకు ఉన్న అభిరుచి మేరకు హైదరాబాదులో ఫిలింనగర్లో పలు సినిమాలకు వివిధ విభాగాలలో పనిచేసి ఇప్పటివరకు మూడు సినిమాలకు దర్శకత్వ బాధ్యత వహించి మూడు సినిమాలను సూపర్ హిట్ చేశారు. మూడవ సినిమా మెర్సీ కిల్లింగ్ కు ప్రతిష్టాత్మక గద్దర్ పురస్కారం లభించింది.



బేబీ హారికను అభినందిస్తున్న మెర్సీ కిల్లింగ్ సినీ దర్శకుడు ఎస్వి రమణ.

అంచలంచెలుగా ఎదిగి ఎస్వీ రమణ నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం తెలుగు చిత్ర పరిశ్రమకు అందిస్తున్న ప్రతిష్టాత్మక గద్దర్ అవార్డ్స్ లో మెర్సీ కిల్లింగ్ లో నటించిన బేబి హారిక ఉత్తమ చైల్డ్ ఆర్టిస్టులుగా గద్దర్ అవార్డ్స్ ను అందుకున్నారు. ఎస్వి రమణ దర్శకత్వంలో సాయి సిద్ధార్ద్ మూవీ మేకర్స్ బ్యానర్ పై తెరకెక్కిన సినిమా మెర్సీ కిల్లింగ్ సినిమాలో సాయి కుమార్, పార్వతీశం, ఐశ్వర్య, బేబి హారిక ప్రధాన పాత్రల్లో సిద్ధార్ద్ హరియల, మాధవి తాలబత్తుల నిర్మించిన ఈ సినిమాకు వేదుల బాల కామేశ్వరి సమర్పించారు. సూరపల్లి వెంకటరమణ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాకు జి.అమర్ సినిమాటోగ్రాఫి అందించగా ఎం.ఎల్.రాజా సంగీతం సమకూర్చారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఆధారంగా తెరకెక్కిన చిత్రం మెర్సీ కిల్లింగ్ . స్వేచ్ఛ అనే అనాథ బాలిక తనకు న్యాయం జరగాలంటూ ఈ కథ ప్రారంభం అవుతుంది. గత ఏడాది ఏప్రిల్ 12న థియేటర్స్ లో విడుదలై మంచి విజయం సాధించింది. ఎమోషనల్ కథ ,కథనాలను సమాజంలో జరిగే కొన్ని సంఘటనలను తీసుకొని చేసిన మెర్సీ కిల్లింగ్ సినిమా ప్రస్తుతం అహలో స్ట్రీమింగ్ అవుతోంది. వల్లభి గ్రామానికి చెందిన యువ సినీ దర్శకుడు ఎస్వి రమణ దర్శకత్వంలో వచ్చిన మెర్సీ కిల్లింగ్ సినిమాకు గద్దర్ ఫిలిం అవార్డు లభించడం పట్ల గ్రామానికి చెందిన ఎస్వి రమణ బంధుమిత్రులు, ప్రముఖ న్యాయవాది బిచ్చాల బిక్షం , పోలీస్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు వంగూరి పాపారావు, ఎస్ఐ చేకూరి లక్ష్మీనారాయణ, గురుకుల ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

# మైనార్టీకి మంత్రి పదవి ఇవ్వాలి

## -బిఆర్ఎస్ నాయకులూ షాహిద్ అలీ

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) జూన్ 17:

బిఆర్ఎస్ నాయకులూ షాహిద్ అలీ మాట్లాడుతూ ముస్లిం ప్రాతినిధ్యంని పక్కన పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నారు కర్ణాటక రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు ముస్లిం నేతలను మంత్రి వర్గంలో తీసుకున్నారు. అన్నారు మరి తెలంగాణ రాష్టంలో ముస్లిం లకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వక పోవడం బాధకరం అన్నారు.కాంగ్రెస్ పార్టీ కష్టాలో ఉన్నపుడు కష్ట పడిన నాయకులూ షబ్బీర్ అలీ ఫిరోజ్ ఖాన్ అజర్ ఉద్దీన్ ఉన్న మంత్రి వర్గంలో అవకాశం ఇవ్వకపోవడాన్ని ఎందుకు ఢిల్లీ పెద్దలు అడగడం లేదు అన్నారు రాష్టంలో కాంగ్రెస్





పార్టీ అధికారం లో రావడాన్ని ముస్లింల కీలక పాత్ర ఉంది అన్నారు. మండల్ లో ఏమ్మెల్సీ అమీర్ అలీ ఉన్న మంత్రి వర్గంలో తీసుకోలేని పరిస్థి ఏముంది అన్నారు మైనార్టీ మంత్రి లేక ప్రభుత్వం ఏర్పడింది అంటే అది కేవలం తెలంగాణ రాష్టంలో అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న ఏ రాష్టంలో ముస్లిం మంత్రి లేని ప్రభుత్వం లేదు అన్నారు బి ఆర్ స్ పార్టీ ప్రభుత్వం లో ఉపముఖ్యమంతి హొమ్ శాఖ మంత్రి ఇచ్చిన ఘనత బి ఆర్ స్ పార్టీ ది అన్నారు గత ప్రభుత్వంలో రాష్ట్రలో ప్రతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ వైస్ చైర్మన్ పదవి ఇచ్చిన ఘనత బి ఆర్ పార్టీ ది అన్నారు.

## శామీర్ పేట శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం

శామీర్ పేట / జూన్ 17 ( ప్రజా కలం ప్రతినిధి ) : శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం చేపట్టారు.



మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శామీర్ పేటకు చెందిన దేశం సత్య స్వామి గౌడ్, నాగలక్ష్మి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారి కుమారులు దేశం నరేష్ గౌడ్ మేఘన దంపతులు, దేశం రాజ్ కిరణ్ గౌడ్ వాసవి దంపతులు, దేశం మహిపాల్ గౌడ్ లక్ష్మి దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

వలిగొండ జూన్ 17 ప్రజాకలం:వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని,వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ బీమా నాయక్,మండల అధ్యక్షుడు



పాశం సత్తిరెడ్డి అన్నారు.మంగళవారం వ్యవసాయ మార్కెట్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నా రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేశారన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక కృత్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు మామిడి నరేందర్ రెడ్డి, వలిగొండ పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య,వెల్వేర్తి గ్రామ శాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి,తుర్కపల్లి మాజీ ఉపసర్పంచ్ బట్టు స్వామి, బట్టు నరసింహ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

## అర్థిక సహాయం అందజేత

వలిగొండ జూన్17 ప్రజాకలం:మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన కాడిగళ్ల రాములమ్మ కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ



మృతి చెందగా,ఆమె కుటుంబ సభ్యులకు పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన (AJR ఫౌండేషన్) అదినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5000 వేల రూపాయలు అందజేశారు..ఈ కార్యక్రమంలో వేములకొండ గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల వెంకన్న,కేసిరెడ్డి జనార్దన్ రెడ్డి, బోడ బాలయ్య,మట్టిపల్లి రమేష్,కాడిగళ్ల నరసింహ, కాడిగళ్ల దేవేందర్,కాడిగళ్ల రాములు,AJR టీం సభ్యులు పాల్గొన్నారు

## విద్యను వ్యాపారం చేస్తున్న స్కూల్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**- అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి**

**-విద్యా హక్కు చట్టం 2009 పడ్కబంధింగా అమలు చేసి పేద విద్యార్థులకి 25% ప్రైవేట్ స్కూల్స్ లో కల్పించాలి**

**-ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బోడ వంశి ఏర్పుల తరంగ్**

**-విద్యను వ్యాపారం చేస్తున్న స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి అని ఎంఇఓ కి వినతిపత్రం.**



**ఇబ్రహీంపట్నం, జూన్ 17(ప్రజా కలం)**

విద్య అనేది సమాజ ఆధారస్తంభం, మానవ జీవనంలో పురోగతికి మూలం. అయితే, నీటిమీద నడిచే నీటి బుడగలా, కొన్ని విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి, దాని పవిత్రతను కాలుష్యం చేస్తున్నాయి. ఈ రోజుల్లో అనేక పాఠశాలలు, ముఖ్యంగా ప్రైవేట్ స్కూల్స్, విద్యను లాభసాటి సాధనంగా మార్చి, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నాయి. ఇటువంటి సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం.విద్యా వ్యాపారీకరణ యొక్క లక్షణాలు అధిక ఫీజులు చాలా ప్రైవేట్ స్కూల్స్ అనవసరమైన ఫీజుల పేరుతో తల్లిదండ్రులపై భారం మోపుతున్నాయి. ట్యూషన్ ఫీజు, రవాణా ఫీజు, యూనిఫాం, పుస్తకాలు, స్పోర్ట్స్, ఈవెంట్‌లు లాంటి పేర్లతో అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నాయని తరంగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అజయ్, రాకేష్ రామ్ చరణ్, హర్షవర్ధన్ ,తదితరులు పాల్గొన్నారు

# పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్

**-మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి,**



**శామీర్ పేట / జూన్ 17 ( ప్రజా కలం ప్రతినిధి ) :** ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వానికి పెను భారమైన పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రగతి కోసం పథకాలు సంక్షేమ కార్యక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో అమలు అయితాయని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని శామీర్ పేట మండలంలోని ఎస్ ఎన్ ఆర్ పుష్ప కన్వెన్షన్ లో మంగళవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మల్కాజిగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి లతో కలిసి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఛీఫ్ విప్ మాట్లాడుతూ..... ఆర్థిక భారం ఉన్న పేదల సంక్షేమం విడువమని, ఇచ్చిన హామీలను పక్కాగా నెరవేరుస్తామని అన్నారు. అన్ని పార్టీలకు అతీతంగా ఎంతో పెద్దఎత్తున ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు హాజరు కావడం ఈ కార్యక్రమాన్ని పండుగగా చేనుకోవడం ఎంతో హర్షనీయమన్నారు. జిల్లాలో మొత్తం 805 మంది లబ్ధిదారులకు 8 కోట్ల 5 లక్షల 93 వేల విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఛీఫ్ విప్ పంపిణీ చేసారు. మేడ్చల్ మండలంలో 139 లబ్దిదారులకు రూ. 1,39,16,124/-, శామీర్ పేట్ మండలంలో 71 మంది లబ్దిదారులకు రూ.71,08,236/-. మూడుచింతలపల్లి మండలంలో 27 మంది లబ్దిదారులకు గాను రూ.27,03,132/-, కీసర మండలంలోని 136 మంది లబ్దిదారులకు రూ.1,36,15,776/-, కాప్రా జవహార్ నగర్ మండలానికి గాను 81 మంది లబ్దిదారులకు రూ.81,09,396/-, ఘట్కేసర్ మండలంలో 131 మంది లబ్దిదారులకు రూ.1,31,15,196/-, మేడ్ పల్లి మండలానికి గాను 220 మంది లబ్దిదారులకు రూ. 2,20,25,520/-ల విలువ గల చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. కార్యక్రమానికి ముందుగా తెలంగాణ సాంస్కృతిక సారథి మేడ్చల్ జిల్లా కళాకారులు ప్రభుత్వ పథకాల పై పాడిన పాటలు అర్భుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ యాదవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, ఘట్కేసర్ తహసీల్దారు రజిని, కీసర తహసీల్దారు అశోక్, మూడుచింతపల్లి తహసీల్దారు నర్సింహారెడ్డి, కాప్రా తహసీల్దారు సుచరిత, మేడ్పల్లి తహసీల్దారు హాసీన, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఆర్టీసీ డిపో నుంచి దైవదర్శన టూర్ ప్యాకేజీలు

సంగారెడ్డి జూన్ 17 ప్రజా కలం ప్రతినిధి

సంగారెడ్డి పట్టణ పరిసర ప్రాంతంలోని ప్రజలు పుణ్యక్షేత్రలను దర్శించుకొనుటకు స్పెషల్ దైవ దర్శనం టూర్ ప్యాకేజీ లు తీసుకొచ్చినట్లు సంగారెడ్డి డిపో మేనేజర్ పి.ఉపేందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేది:27.06.2025 నాడు ఉదయం 6.00 గంటలకు సంగారెడ్డి నుండి బయలుదేరి వర్గల్ సరస్వతి అమ్మవారి టెంపుల్ యాదగిరిగుట్ట టెంపుల్ స్వర్ణగిరి టెంపుల్ దేవాలయాలను ఒకేరోజు దర్శించుకునేందుకు ఎక్స్ప్రెస్ లో కేవలం పెద్దలకు 500



పిల్లలకు 350 రూపాయలు అని తెలిపారు. రెండవ ప్యాకేజీ సంగారెడ్డి నుండి బయలుదేరి నాచారం లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ వర్గల్ సరస్వతి అమ్మవారి టెంపుల్ కొమురవెల్లి మల్లన్న దేవాలయం కొండపోచమ్మ ఆలయము మరియు మల్లన్న సాగర్ ను దర్శించుకుంటూ ఎక్స్ప్రెస్ ప్యాకేజీ ఒక్కరోజుకు గాను పెద్దలకు 500/-పిల్లలకు 350/- చెల్లించాలని సూచించారు. ముఖ్యంగా 30 మంది పైన భక్తులు ఉన్నచో వారి ఊరు కాలనీ దగ్గరికి బస్సు రావడం జరుగుతుందన్నారు. భక్తులు ఈ సదవకాశం వినియోగించుకొని పైన తెలుపబడిన దేవాలయాలను దర్శించుకోవాలని కోరారు మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ 9959226267 అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ 9398690602 సంప్రదించండి కోరారు

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వం ఉద్దేశ్యం.

**అనాజ్ పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాలు పంపిణీ.**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ బడులకు మరింత మహర్దశ రానుంది.**

**.గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి**



అబ్దుల్లాపూర్ మెట్, జూన్ 17(ప్రజా కలం) అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో ఉన్న ప్రైమరీ పాఠశాల ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఉపాధ్యాయుల ఆహ్వానం మేరకు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్య పుస్తకాలను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సూరిబాబు తో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జూన్ 17. అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగిందని ఇందుప్రియల్ అంగన్వాడి టీచర్ మహమ్మద్ సుల్తాన అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియాల్ గ్రామంలో అంగన్వాడి కేంద్రం-3లో అక్షరాభ్యాసం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోషక పదార్థాలను ఉచితంగా చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందన్నారు. చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తూ, ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల మానసిక, శారీరక అభివృద్ధికి తోడ్పాటునందించడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాడిబాటలో భాగంగా టీచర్లు రెండున్నర నుంచి ఐదేళ్లలోపు చిన్నారులను గుర్తించి వారిని అంగన్వాడి కేంద్రాలకు పంపించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా పెంటమ్మ, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## దక్షిణ మధ్య రైల్వే

Follow us on X @SCRailwayindia S.C రైల్వే యొక్క టెండర్ నోటీసుల వివరాలను మా వెబ్‌సైట్‌లో చూడవచ్చు: www.scr.indianrailways.gov.in

**ప్రకటన నోటీసు No.01/2025/ATVMS తేదీ .16.06.2025 నాండెడ్ డివిజన్ కంటే కాంట్రాక్ట్ ప్రాతిపదికన ATVMS ద్వారా అన్-రిజర్వ్డ్ టిక్కెట్లను జారీ చేయడానికి ఫెసిలిటేటర్ల నిశ్చితార్థం కోసం**

PUB/0723

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే, నాండెడ్డివిజన్, నాండెడ్, భారత అధ్యక్షుడు తరపున, సౌత్ సెంట్రల్ రైల్వే యొక్క రిటైర్డ్ రైల్వే ఉద్యోగుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది మరియు 18 సంవత్సరాల మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల సాధారణ ప్రజల వయస్సు గల దరఖాస్తులను ఆహ్వానిస్తుంది, వంద మరియు పదకొండు (111) నిమగ్నమవ్వడానికి, ఈ క్రింది రైల్వే డివిజన్స్‌లో అన్-రిజర్వు చేయని టిక్కెట్ల ద్వారా వంద మరియు పదకొండు (111) సదుపాయాల కోసం. ప్రారంభంలో, ఫెసిలిటేటర్‌గా పనిచేయడానికి నిశ్చితార్థం 2 సంవత్సరాల కాలానికి ఉంటుంది మరియు విధాన మార్గదర్శకాల ప్రకారం ఎప్పటికప్పుడు మరియు సమర్థ అధికారం యొక్క సంతృప్తి ప్రకారం పాలసీ మార్గదర్శకాల ప్రకారం ఈ పథకం యొక్క పొడిగింపుకు లోబడి మరింత ఒక సంవత్సరం వరకు విస్తరించవచ్చు. ATVM ఫెసిలిటేటర్‌గా నిశ్చితార్థం కారణంగా ఎంచుకున్న దరఖాస్తుదారునికి రైల్వేలో ఉపాధి కోసం ఎటువంటి దావా ఉండదు. రైల్వే ద్వారా వేతనం/జీతం/వేతనాలు చెల్లించబడవు. ATVM స్మార్ట్ కార్డులలో ఎప్పటికప్పుడు వర్తించే విధంగా ఎంచుకున్న ఫెసిలిటేటర్ బోనస్‌ను నిలుపుకోవటానికి అనుమతించబడుతుంది. మరిన్ని వివరాల కోసం, దయచేసి బోనస్ యొక్క అర్హతపై నిబంధనలు మరియు షరతుల యొక్క పారా నెం .3 చూడండి. నాండెడ్ డివిజన్‌లో ప్రయాణించే ప్రజలకు టిక్కెట్లు జారీ చేయడానికి ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్స్ (ఎటివిఎంఎస్) వద్ద ఫెసిలిటేటర్లకు అవసరమైన స్టేషన్ల జాబితా ఈ క్రింది విధంగా ఉంది:

| S No. | స్టేషన్ | వర్గం | ఫెసిలిటేటర్ల కోసం కేటాయించిన ATVM ల సంఖ్య | షిఫ్టుల సంఖ్య | ఫెసిలిటేటర్ల సంఖ్య అవసరం |
|---|---|---|---|---|---|
| 1 | నాగార్సోల్ | NSG-3 | 1 | 2 | 2 |
| 2 | రోటెగావ్ | NSG-5 | 1 | 2 | 2 |
| 3 | లాసూర్ | NSG-5 | 1 | 2 | 2 |
| 4 | ఔరంగాబాద్ | NSG-2 | 4 | 3 | 12 |
| 5 | ముకుంద్వాడి | NSG-5 | 1 | 2 | 2 |
| 6 | జల్నా | NSG-3 | 2 | 3 | 6 |
| 7 | పార్టూర్ | NSG-5 | 2 | 2 | 4 |
| 8 | సెలు | NSG-5 | 2 | 2 | 4 |
| 9 | మన్వాట్ రోడ్ | NSG-5 | 1 | 2 | 2 |
| 10 | పర్భాని | NSG-3 | 5 | 3 | 15 |
| 11 | పూర్ణ | NSG-4 | 3 | 2 | 6 |
| 12 | నాండెడ్ | NSG-2 | 7 | 3 | 21 |
| 13 | మడ్ ఖేడ్ | NSG-5 | 2 | 3 | 6 |
| 14 | భోకర్ | NSG-5 | 1 | 2 | 2 |
| 15 | హిమాయత్నగర్ | NSG-5 | 1 | 2 | 2 |
| 16 | కిన్వత్ | NSG-5 | 2 | 2 | 4 |
| 17 | ఆదిలాబాద్ | NSG-4 | 2 | 2 | 4 |
| 18 | బాస్మత్ | NSG-5 | 1 | 3 | 3 |
| 19 | హింగోలి | NSG-5 | 2 | 2 | 4 |
| 20 | వాషిమ్ | NSG-4 | 2 | 2 | 4 |
| 21 | గ్నాగఖేర్ | NSG-5 | 2 | 2 | 4 |
| Total | | | 45 | 48 | 111 |

ప్రకటన నోటీసు మరియు దరఖాస్తు ఫారం సౌత్ సెంట్రల్ రైల్వే వెబ్‌సైట్‌లో www.scr.indianrailways.gov.in వద్ద లభిస్తుంది. సౌత్ సెంట్రల్ రైల్వే యొక్క రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు మరియు ATVM ల ద్వారా అన్-రిజర్వు చేయని టిక్కెట్లు జారీ చేయడానికి ఫెసిలిటేటర్‌గా పనిచేయడానికి ఆసక్తి ఉన్న సాధారణ ప్రజలు తమ దరఖాస్తులను దరఖాస్తులోని అన్ని స్తంభాలలో నింపి నోటిఫికేషన్ యొక్క అన్ని పేజీలలో సంతకం చేయాలి. అప్లికేషన్ సూపర్ స్క్రైబ్ చేయబడుతుంది "_______ రిల్వే స్టేషన్ వద్ద ATVM ఫెసిలిటేటర్ కోసం దరఖాస్తు_______ (రిటైర్డ్ రైల్వే ఇప్లోవీ/జనరల్ పబ్లిక్) విభాగంలో".

వర్గం (రిటైర్డ్ రైల్వే ఉద్యోగి/జనరల్ పబ్లిక్) ఒకటి మూసివున్న కవర్‌లో స్పష్టంగా సూచించబడాలి. మూసివున్న కవర్‌లో ఉన్న దరఖాస్తు గది సంఖ్య 102 లోని టెండర్ బాక్స్‌లో పడిపోతుంది, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, DRM ఆఫీస్ కాంప్లెక్స్, S.C. రైల్వే, నాండెడ్ డివిజన్, నాండెడ్ - 431605 10.07.2025 న 15.00 గంటలకు ముందు. దరఖాస్తును పోస్ట్/కొరియర్ అంగీకరించదు.

10.07.2025 యొక్క 15.00 గంటల తర్వాత అందుకున్న దరఖాస్తులు అంగీకరించబడవు.

| | | |
|---|---|---|
| 1 | రైల్వే వెబ్‌సైట్ నుండి దరఖాస్తు ఫారమ్‌లను డౌన్‌లోడ్ చేయడం | 19.06.2025 యొక్క 10.00 గంటల నుండి 10.07.2025 యొక్క 10.07.2025 గంటల వరకు |
| 2 | టెండర్ బాక్స్‌లో దరఖాస్తులను సమర్పించడానికి చివరి తేదీ, | 10.00 గంటల నుండి 10.07.2025 - 15.00 గంటలు 10.07.2025 |
| 3 | టెండర్ మూసివేయడం | 15.00 గంటలు 10.07.2025 |
| 4 | టెండర్ బాక్స్ తెరవడం | 15.30 గంటలు 10.07.2025 |

A0893 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, నాండెడ్



గళం మీద కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

బుధవారం, జూన్ 18, 2025




## నాణ్యత లేని సిసి రోడ్ల నిర్మాణం

### వేసిన కొద్ది రోజులకే తేలిన కంకర - ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు



రుద్రంగి, జూన్ 17,(ప్రజాకలం ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల అభివృద్ధి కోసం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించిన విషయం తెలిసిందే. ఈ మధ్య ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం నాసిరకంగా వేశారు. కొద్ది రోజులుగా కురుస్తున్న మామూలు వర్షాలకే సిమెంటు రోడ్లలో కంకర తేలడం, మధ్యమధ్యలో గుంతలు పడడం చూసి, ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. లక్షల ప్రజాధనం రోడ్డుపాలు చేశారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పుడిప్పుడు వేసిన రోడ్లే ఇలా ఉంటే, భవిష్యత్తులో ఈ రోడ్ల పరిస్థితి ఎలా ఉంటుందో, అసలు రోడ్డు కనిపిస్తుందా లేదా అని స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారులు చొరవ తీసుకొని సీసీ రోడ్ల నిర్మాణం నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేని పక్షంలో బిల్లులు నిలిపివేస్తామని హెచ్చరించి ఉంటే ఇలా జరిగేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనైనా ప్రజల కోరిక మేరకు సంబంధిత అధికారులతో పరిశీలించి, నిర్లక్ష్యం ఎవరిదో వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



**బిల్లులు ఇంకా పంపలేదు**

**– మనోహర్, పంచాయితీరాజ్ ఏఈ**

నెల రోజుల క్రితం వేసిన సీసీ రోడ్లు ఇంకా పరిశీలించలేదు, బిల్లులు పంపలేదు, సీసీ రోడ్డులో నాణ్యత పాటించారా లేదా అని చూసి నాణ్యత ఉంటేనే బిల్లులు పంపుతాము, నాణ్యత తగ్గిందంటే బిల్లులు నిలిపి వేస్తాం.

## ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు వరం

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు





మెట్ పల్లి(కోరుట్ల)ప్రతినిధి జూన్ 17 (ప్రజా కలం)

ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదలకు వరం లాంటిదని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు అన్నారు. మెట్ పల్లి పట్టణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆయన మంగళవారం భూమి పూజ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి భూమి చేసి ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను ఇటీవల అందజేయగా, ఇందులో భాగంగా శనివారం 7 వార్డు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, 7వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్, అబుల్ ఖయ్యుమ్, శంకర్, మహేంధర్, రాజగోపాల్, అలీం, ఖలీం తదితరులు పాల్గొన్నారు

## తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

రుద్రంగి, జూన్ 17, (ప్రజాకలం ప్రతినిధి) తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మీకుడికి తీవ్ర గాయాలపాలైన ఘటన రుద్రంగి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మల్యాల మల్లేశం అనే యువకుడు రోజు లాగే సాయంత్రం తాటి చెట్టి ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశత్తు కాలు జారి కింద పడగ తీవ్ర గాయాల పాలైయ్యాడు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా మల్లేశం ది నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం స్పందించి భాదిత కుటుంబాన్ని ఆదుకోవాలని గౌడ కులస్తులు కోరుతున్నారు.



### పరిసరాల పరిశుభ్రతతో

# సీజన్ వ్యాధులు దూరం

## - మున్సిపల్ కమిషనర్ టీ మోహన్



మెట్ పల్లి(కోరుట్ల) ప్రతినిధి జూన్ 17 (ప్రజా కలం)పరిసరాల పరిశుభ్రత వల్ల సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చని మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ తెలిపారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ టి మోహన్ 25వ వార్డులో తడి చెత్త,పొడి చెత్త, హానికరమైన చెత్తపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ 25 వ వార్డులో తడి, పొడి చెత్త, హానికరమైన చెత్త పై ప్రజలకు అవగాహన చేసి తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అంది ఇవ్వాలన్నారు. ప్రజలు మార్కెట్ వెళ్లేటప్పుడు ప్లాస్టిక్ కవర్ కాకుండా జ్యూట్ బ్యాగులు తీసుకొని వెళ్లాలని తెలిపారు. ఇంటి నుండి వెలువడే చెత్తను డ్రైనేజీలలో గాని రోడ్లపై గాని వేయకుండా మున్సిపల్ ఆటోకు అంది ఇవ్వాలన్నారు. మెట్పల్లి పట్టణంలో చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుతామన్నారు. ఇందుకు ప్రజలందరూ సహకరించాలని, పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధుల దృష్టి తో ఇంట్లో ఉండే కుండీలలో కూలర్లలో నీరు నిలవకుండా చూడాలన్నారు. చెత్తను వేరుచేయడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, వ్యాధులు ప్రబలకుండా నిరోధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో చెత్త నిర్వహణ పట్ల అవగాహన పెరిగిందని, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చెత్తను వేరు చేసి మున్సిపాలిటీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ టిఎంసి సోమిడి శివ అనిల్ ఎండి నిజాం నరేష్ అశోక్ ఆర్పీలు పట్టణ సమైక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు

### గనులపై ముందస్తు అంతర్జాతీయ

# యోగా దినోత్సవ వేడుకలు..



గోదావరిఖని, జూన్ 17: (ప్రజా కలం ప్రతినిధి)

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 లోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్ లలో ముందస్తు సాముహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం జియం కార్యలయం లో ఉద్యోగులు, అధికారులతో సాముహిక యోగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-1 ఏరియా జియం డి.లలిత్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్జీ-1 జియ డి.లలిత్ కుమార్ మాట్లడుతూ.. ప్రతీ ఒక్కరు నిత్య జీవితంలో ఒక్క గంట సమయం కెటాయిస్తే ఏలాంటి జబ్బులు దరిచేరవని యోగా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని యోగా ద్వారనే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని ఇట్టి యోగా ద్వారా భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపు లభించిందని సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులు వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐ.ఆర్.ఎస్) ఇట్టి కార్యక్రమం సింగరేణి వ్యాప్తంగా నిర్వహించడం సంతోషించదగిన విషయమని ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా యోగా బహుళ ప్రాచుర్యం పొంది నేడు ఆరోగ్య ప్రధాయినిగా నిలుస్తున్నదని దీనిని అందరు ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా శిక్షణ ఆచరించి మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని, అందరి చేత యోగ ప్రతిజ్ఞ చేయించారు. ఆలాగే ఆర్జీ-1 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్స్ లలో ఉద్యోగులచే సాముహిక యోగా కార్యక్రమములు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, సిఎం.ఓ.ఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పిఒ హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, జిఎం ఆఫీస్ సిబ్బంది యోగ శిక్షకులు అన్నపూర్ణ, జ్యోతి తదితరులు పాల్గోన్నారు.

## ఆర్జీ.1 సిఈఆర్ రిక్రియేషన్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం..



గోదావరిఖని, జూన్ 17: (ప్రజా కలం ప్రతినిధి) ఆర్జీ.1 సిఈఆర్ క్లబ్ కాలరీ ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ ఫ్యామిలీ డే వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 జియం కార్యలయ సమావేశ హాలు లో సిఈఆర్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులతో గోపాల్ సింగ్ యస్ఓటు జియం అధ్యక్షతన సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ సింగ్ యస్ ఓ టు జియం మాట్లాడుతూ..ఆర్జీ-1 లో అన్ని గనులు, డిపార్ట్ మెంట్స్ లలో నూతనంగా వచ్చిన ఉద్యోగులతో సభ్యత్వం చేపట్టాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఫ్యామిలీ డే వేడుకలు జరగడం వలన అధికారులు ఉద్యోగులు ఒక కుటుంబ సభ్యుల వాలే కలిసే అవకాశం ఉంటుందని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి ఫ్యామిలీ డే వేడుకలు నిర్వహించడం లేదని, ఈసారి ఔత్సహికులను ప్రోత్సహించి భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. క్లబ్ మెంబర్ షిప్ కోసం ఉద్యోగులలో అవగాహన కల్పించాలని. త్వరలో జనరల్ బాడీ సమావేశం పెట్టుకునేలా ఏర్పాటు చేద్దాం అన్నారు. ఉద్యోగులు అందరూ కలిసి ఆనందంగా సి.ఈ.అర్ క్లబ్ ఫ్యామిలీడే త్వరలో ఘనంగా నిర్వహించుకుందామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓటు జిఎం గోపాల్ సింగ్, ఏఐటీయుసి బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోషం, డిప్యూటీ పర్సనల్ అధికారి వేణు, సీనియర్ పిఓ హనుమంతరావు, సిఈఅర్.క్లబ్ సెక్రటరీ రఫీక్, సీనియర్ అసిస్టెంట్ అన్వేష్, స్పోర్ట్ సూపర్వైజర్ రమేష్, రంగు శ్రీను, ఇజిగిరి రాజు, క్లబ్ మెంబెర్స్ పాల్గొన్నారు.

## ఆలయ హుండీ లెక్కింపు

మెట్ పల్లి(కోరుట్ల) ప్రతినిధి జూన్ 17 (ప్రజా కలం) శ్రీ ఎల్లమ్మ దేవాలయానికి వివిధ సేవ టికెట్స్ ద్వారా రూ. 72442 ఆదాయం, సమకూరిందని ఆలయ సీఈఓ కాంతారెడ్డి తెలిపారు.



అమ్మవారి హుండీలు విప్పి లెక్కించగా వచ్చిన ఆదాయము రూ.10897,మిశ్రమ వెండి15 గ్రాములు వచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ సిబ్బంది కల్వకుంట్ల అనిల్ రావు కూకట్ల రాజేందర్ గుంటుక కేశవ్, మేత బావయి, మేత జమున పాల్గొన్నారు. మెట్ పల్లి పోలీస్ శాఖచే భక్తులకు ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య రాకుండా పర్యవేక్షించారు. అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం కోసం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఏ లాంటి ఇబ్బంది లేకుండా దేవాలయం నిర్వాహణ చేయనైనది అని దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్ గురై చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్





మెట్ పల్లి (కోరుట్ల) ప్రతినిధి జూన్ 17 (ప్రజా కలం)విద్యుత్ ఘాతంతో గాయపడిన బాధితులను మంగళవారం నాడు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. కోరుట్ల గణేష్ విగ్రహాల తయారీ కేంద్రంలో పని చేస్తున్న కార్మికులకు గత రెండు రోజుల క్రితం షార్ట్ సర్క్యూట్ లో గాయపడిన యువకులను హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అనంతరం విద్యుత్ ఘాతానికి గురైన యువకులకు వైద్యం అందిస్తున్న వైద్యులతో మాట్లాడి యువకులకు మెరుగైన చికిత్స అందించలని కోరారు. ఈ ఘటనలో మృతి చెందిన వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మండల పరిధిలో రైతు భరోసా ను పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాలో జమ

ఎండపల్లి, జూన్ 17 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజ కవర్గం ఎండపల్లి మండల పరిధిల లోని గుల్లకోట కొత్తపేట గొడిశెల పేట క్లస్టర్ పరిధిల లో రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన పెట్టుబడి సాయం కింద (రైతు భరోసా) ను ప్రారంభించింది ఎండపల్లి మండలం లో తేదీ 17/06/2025 మంగళవారం రోజు నాటికి 8371 రైతులకి 5,16,40,347 రూపాయ లను మూడు క్లస్టర్ పరిధిల లో మొత్తం రూపాయలు జమ చేయడం జరిగింది. గుల్లకోట క్లస్టర్ పరిదిలో 3261 రైతులకి 1,94,13,970 రూపాయలు, జమ చేయడం జరిగింది. అలాగే గొడిశెలపేట క్లస్టర్ పరిది లో 1901 రైతులకి 1,35,93,201 రూపాయలు జమ చేయడం జరిగింది. కొత్తపేట క్లస్టర్ పరిది లో 3209 రైతులకి 1,86,33,176 రూపాయలు రైతుల ఖాతాల లో జమచేయడం జరిగిందని ఎండపల్లి మండలం వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ తెలిపారు.




# మేజిక్ రాజాకు ఆత్మీయ సత్కారం..

### కళారంగంలో ఖని ఐకాన్ మేజిక్ రాజా - బ్రహ్మరథం పట్టిన కళాకారులు, కళా సంఘాల ప్రతినిధులు

గోదావరిఖని, జూన్ 17: (ప్రజా కలం ప్రతినిధి)

కళాకారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాను స్థానిక కళాకారులు, కళాసంఘాల ప్రతినిధులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కళారంగంలో ఆయన ప్రతిభను, చేసిన సేవలను కొనియాడారు. ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవ వేడుకలలో రాజా స్ఫూర్తి పురస్కారాన్ని అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నిరీక్షణ ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో స్థానిక గోదావరి కళా సంఘాల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం రాజాకు ఆత్మీయ సన్మానాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అవకాశాలు అందుబాటులో లేని రోజుల్లో.. ప్రత్యక్ష గురు శిక్షణ లేకుండా రాజా పలు కళలలో ప్రావీణ్యం సంపాదించడం, పలు రాష్ట్రాలలో ప్రదర్శనలివ్వడమే కాకుండా.. లెక్కకు మిక్కిలి అవార్డులు, పురస్కారాలు అందుకోవడం అభినందనీయమ న్నారు. రాజా కవి, రచయిత, వ్యాఖ్యా త, ఇంద్రజాలికుడు, ధ్వన్యనుకరణ, మూకాభినయ కళాకారుడిగా, వెంట్రిలాక్విస్ట్, నటుడిగా, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో చిరపరిచితులన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బహిరంగ




సభలకు వ్యాఖ్యాతగా వ్యవహ రించడం రాజా ప్రతిభకు నిదర్శనమ న్నారు. వర్ధమాన కళాకారులకు రాజా మార్గదర్శిగా నిలవాలన్నారు. కళాసంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిరీక్షణ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.చంద్రపాల్, ఇప్టా జాతీయ ఉపాధ్యక్షులు కే.స్వామి, ప్రజానాట్యమండలి, సాంస్కృతిక సారథి, కృషి, శిల్పి, శ్రీలక్ష్మీ నరసింహ, వీరాంజనేయ, స్నేహ, బాలాజీ ఫైన్ ఆర్ట్స్, నటరాజ నృత్య నికేతన్, బిట్ బిట్ డ్యాన్స్ అకాడెమీ, యూ ట్యూబర్స్ అసోసియేషన్, బీసీ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు దయా నర్సింగ్, కాసిపాక రాజమౌళి, పొన్నం విజయకుమార్ గౌడ్, దేవి లక్ష్మినర్సయ్య, మొగరం రాంశంకర్, గట్టయ్య, మేజిక్ హరి, నాగెల్లి సాంబయ్య, కొండ్ర రాధాకృష్ణ, కోల కృష్ణ, తిప్పబత్తిని అంజయ్య, మేజిక్ శశి, వేముల అశోక్, కుమార్ పటేల్, పులియాల సతీశ్ కుమార్, గుమ్మడి పెద్దులు, నూకల మొండి, నాగుల శ్రీనివాస్, బీర్క లక్ష్మణ్, గొట్టె నాగరాజు, లెల్ల వెంకటేశ్వరరావు, అట్ల జగ్గయ్య, పులిపాక దేవా, గద్దల శశిభూషణ్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొని రాజాను అభినందించారు.

# ఇరాన్,ఇజ్రాయిల్ వార్.. ఏం జరుగుతోంది

ఇరాన్‌పై దాడులకు ఆ దేశ అణు కార్యక్రమాలే కారణమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చెప్పారు. అవి తమ దేశ మనుగడకు ముప్పు అని తెలిపారు. కానీ దీని వెనుక ఇరాన్‌లో ప్రభుత్వాన్ని మార్చడమనే విస్తృత లక్ష్యం కూడా ఉన్నట్టుంది.ఈ దాడుల వల్ల ఉత్పన్నమయ్యే వరుస పరిణామాలు ప్రజలలో అశాంతిని రేకెత్తించి ఇరాన్ పాలకుల పతనానికి దారితీస్తాయని ఆయన ఆశిస్తున్నారు.ఇరాన్ ప్రజలు కలిసి రావాల్సిన సమయం ఆసన్నమైంది, మీ గర్వించదగ్గ చరిత్రను తలుచుకొని, ఈ క్రూరమైన, కఠినమైన ప్రభుత్వం నుంచి స్వేచ్ఛ కోసం పోరాడాలి” అని పిలుపునిచ్చారు.ఇరాన్ ఆర్థిక దుస్థితి,భావప్రకటన స్వేచ్ఛ కొరవడటం, మహిళలు, మైనారిటీ వర్గాల హక్కులను పరిమితం చేయడంపై చాలామంది ఇరాన్ ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు.ఇజ్రాయెల్ దాడి ఇరాన్ నాయకత్వానికి నిజమైన ముప్పుగా పరిణమిస్తోంది. ఈ దాడుల్లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్, ఆర్మీ చీఫ్ ఆఫ్ స్టాఫ్, ఐఆర్‌జీసీ సీనియర్ అధికారులు మరణించారు. అయితే, ఇజ్రాయెల్ దాడులు ఇంకా ముగియలేదు.ఇరాన్ ప్రతీకార దాడులు చేసింది. ఇజ్రాయెల్‌లోని సైనిక స్థావరాలు, లక్ష్యాలపై దాడి చేసినట్లు రివల్యూషనరీ గార్డ్ ప్రకటించింది.ఇరుదేశాలు దాడులకు దిగడంతో , పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరాన్ క్షిపణి దాడుల తర్వాత, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు “మరికొన్ని దాడులు చేస్తాం” అని హెచ్చరించారు.ఇరాన్‌లోని కొందరు నాయకులను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకోవచ్చు. ఈ దాడులు ఇరాన్ ప్రభుత్వాన్ని కదిలించి, ప్రజలు పాలకులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలని ఇజ్రాయెల్ ఆశిస్తూ ఉండవచ్చు. నెతన్యాహు కోరుకుంటున్నది ఇదే.కానీ ఇదొక జూదం - చాలా పెద్దది. ఎందుకంటే, అటువంటిది జరుగుతుందని స్పష్టమైన సంకేతం లేదు. నిరసనలు ప్రారంభమైనప్పటికీ, ఇదంతా ఎక్కడికి వెళుతుందో తెలియదు.ఇరాన్‌లో సైన్యాన్ని, ఆర్థిక వ్యవస్థను నియంత్రించే వారి చేతుల్లోనే నిజమైన అధికారం ఉంది. ఇందులో ఎక్కువగా ఐఆర్‌జీసీకి చెందిన వారు, ఇతర ఎన్నిక కాని గ్రూపుల వారున్నారు. వారు ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోవలసిన అవసరం లేదు, ఎందుకంటే, అది ఇప్పటికే వారి చేతుల్లో ఉంది. వారు మరింత దూకుడుగా స్పందించవచ్చు.ప్రస్తుత సంక్షోభానికి మరొక ఫలితం ఏమిటంటే, ఇరాన్ ప్రభుత్వం కూలిపోయి, దేశాన్ని గందరగోళంలో పడేయవచ్చు. ఇరాన్‌లో దాదాపు 9 కోట్ల జనాభా ఉంది, కాబట్టి ఇక్కడి విషయాలు మిడిల్ ఈస్ట్ అంతటా ప్రభావాన్ని చూపవచ్చు.ఇరాన్‌లో తిరుగుబాటు వచ్చి, కొత్త, స్నేహపూర్వక ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఇజ్రాయెల్ ఆశిస్తున్నట్లు కనిపిస్తోంది.కానీ పెద్ద ప్రశ్న ఏమిటంటే - ఎవరు అధికారం చేపడతారు?. ఇటీవలి సంవత్సరాలలో ఇరాన్ ప్రతిపక్షాలు విడిపోయాయి.2022లో “స్త్రీ జీవితం, స్వేచ్ఛ” పేరుతో సాగిన ఉద్యమంలోని నిరసనలు ఇరాన్‌ను కుదిపేశాయి. దీంతో ఇస్లామిక్ రిపబ్లిక్ వ్యతిరేక గ్రూపులను, వ్యతిరేక గళాలను ఏకం చేయడానికి కొంతమంది ప్రతిపక్ష నాయకులు ప్రయత్నించారు.అయితే, వారి ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఉద్యమానికి ఎవరు నాయకత్వం వహించాలి? ప్రస్తుత ప్రభుత్వాన్ని ఏ విధమైన వ్యవస్థ ద్వారా భర్తీ చేయాలి? అనే దానిపై వారిలోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.ఇరాన్‌ను నడిపించడానికి అక్కడి కొన్ని ప్రతిపక్ష గ్రూపులను లేదా వ్యక్తులను ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయాలుగా చూడవచ్చు.ఇరాన్ మాజీ క్రౌన్ ప్రిన్స్ రెజా పహ్లవి ఇందుకు ఒక ఉదాహరణ.1979 ఇస్లామిక్ విప్లవం సమయంలో ఆయన తండ్రి షాను అధికారం నుంచి తొలగించారు. రెజా పహ్లవి ప్రస్తుతం ఇరాన్ బయట నివసిస్తున్నారు. ఇతర దేశాల మద్దతు కోసం ఆయన ప్రయత్నిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాలలో రెజా ఇజ్రాయెల్‌ను కూడా సందర్శించారు .కొంతమంది ఇరానియన్లు రెజాకు మద్దతు ఇస్తున్నప్పటికీ, అది ఇరాన్ ప్రభుత్వంలో త్వరగా మార్పు తీసుకురావడానికి తగినంత బలంగా ఉందో లేదో స్పష్టంగా లేదు.ఇరాన్‌ను నడిపించడానికి అక్కడి కొన్ని ప్రతిపక్ష గ్రూపులను లేదా వ్యక్తులను ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయాలుగా చూడవచ్చు.బహిష్కరణకు గురై, ప్రవాసంలో ఉంటున్న ముజాహిదీన్-ఇ ఖల్క్ (ఎంఈకే) అనే ఒక ప్రతిపక్ష గ్రూపు కూడా ఉంది. వారు ఇరాన్ ఇస్లామిక్ ప్రభుత్వాన్ని దించాలని కోరుకుంటున్నారు కానీ, రాచరిక పాలనను వ్యతిరేకిస్తున్నారు.ఎంఈకే ఒక వామపక్ష ముస్లిం గ్రూపుగా ప్రారంభమైంది, ఇరాన్ మాజీ రాజు (షా)ను తీవ్రంగా వ్యతిరేకించింది.1979 విప్లవం తర్వాత ఈ గ్రూపు ఇరాక్‌కు వెళ్లింది, 1980లలో జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధంలో సద్దాం హుస్సేన్ పక్షాన నిలిచింది. ఈ నిర్ణయం వల్ల చాలామంది ఇరానియన్లు ఎంఈకే గ్రూపును వ్యతిరేకించారు.ఎంఈకే ఇప్పటికీ చురుకుగా ఉంది. అమెరికాలో ముఖ్యంగా డోనల్డ్ ట్రంప్‌కు దగ్గరగా ఉన్న కొందరితో స్నేహం ఉంది. ట్రంప్ మొదటి పదవీకాలంలో మైక్ పాంపియో, జాన్ బోల్టన్, రూడీ గియులియాని వంటి సీనియర్ యూఎస్ అధికారులు ఎంఈకే కార్యక్రమాలలో ప్రసంగించారు.అయితే, ఈ గ్రూపుకు ఇప్పుడు వైట్‌హౌస్‌లో తక్కువ ప్రభావం ఉన్నట్లు కనిపిస్తోంది.కొన్నిపార్టీలు లౌకిక ప్రజాస్వామ్యాన్ని కోరుకుంటుండగా, మరికొన్ని పార్లమెంటరీ రాచరికానికి మద్దతు ఇస్తున్నాయి.ఇక, జూన్ 13 దాడులపై ఇప్పుడే ఓ అంచనాకు రాలేం. గత సంవత్సరం కూడా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పోరాటం జరిగింది. దాన్ని ప్రభుత్వాన్ని దించడానికి ఒక అవకాశంగా ఇరానియన్లు భావించినట్లు బలమైన సంకేతాలు కనిపించలేదు.ఇజ్రాయెల్‌లోని అనేక లక్ష్యాలను ఇరాన్ ఛేదించినప్పటికీ, దానికి అంత మంచి అవకాశాలు ఉన్నట్లు అనిపించడం లేదు.అమెరికాతో మళ్లీ చర్చలు ప్రారంభించి, ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నించడం ఇరాన్‌కు సురక్షితమైన మార్గం అని కొంతమంది భావిస్తున్నారు.కానీ, ఇరాన్ నాయకులకు ఇది ఇబ్బందికరం. ఎందుకంటే, ట్రంప్ డిమాండ్ మేరకు చర్చలకు వస్తే, వారు ఓటమిని అంగీకరించినట్లేనని అనుకుంటారు.ఇరాన్‌కు ఉన్న మరో ప్రత్యామ్నాయం ఏమిటంటే, ఇజ్రాయెల్ దాడులకు ప్రతిస్పందనగా దానిపై దాడి చేస్తూ ఉండటం. ప్రస్తుతం వారు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నది ఇదే అనిపిస్తోంది.ప్రతీకారం తీర్చుకుంటామని తమ మద్దతుదారులకు ఇరాన్ నాయకులు హామీ ఇచ్చారు. అలాగే కొనసాగిస్తే, ఇజ్రాయెల్ ప్రతిస్పందన దాడులకు దిగవచ్చు.ఆ ప్రాంతంలోని అమెరికా సైనిక స్థావరాలు, రాయబార కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ గతంలో కూడా బెదిరించింది. కానీ, అదంత సులభం కాదు, అలా చేస్తే అమెరికాను నేరుగా ఈ వివాదంలోకి లాగినట్లవుతుంది, ఈ పరిణామం తలెత్తకుండా ఇరాన్ నిజంగా నివారించాలనుకుంటోంది.ఈ ప్రత్యామ్నాలు ఏవీ సులభం కాదు, ఫలితాలు ఎలా ఉంటాయో తెలుసుకోవడం కష్టం. పరిస్థితులు ఇప్పటికీ అనిశ్చితంగానే ఉన్నాయి. స్పష్టంగా కనిపించే వరకు పూర్తి ప్రభావం తెలియదు.

## చల్పాకలో తీవ్ర ఉద్రిక్తత

ములుగు : ఏటూరునాగారం మండలం చల్పాక శివారులో ఉద్రిక్తత నెలకొంది. అటవీభూముల్లో గిరిజనులు గుడిసెలు వేసుకున్నారు. దాంతో గుడిసెలు తొలగించేందుకు అటవీశాఖ అధికారులు, పోలీసులు భారీఎత్తున మొహరించారు. పోలీసులు, అటవీశాఖ అధికారులపై గిరిజనులు తిరగబడ్డారు. కర్రలతో ఎదురుదాడికి దిగారు. రిజర్వ్ ఫారెస్ట్ లో వేసిన గుడిసెలను తొలగించేందుకు అటవీశాఖ, అధికారులు పోలీసులు ప్రయత్నించారు. గిరిజనులు- అటవీశాఖ సిబ్బంది మధ్య తీవ్రవాగ్వాదం, తోపులాట జరిగింది...

# ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై కేసులు..

### - మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్



గోదావరిఖని, జూన్ 17: (ప్రజా కలం ప్రతినిధి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, రేవంత్ రెడ్డి తన 18 నెలల పాలనలో కేటీఆర్ పై 14 కేసులు పెట్టారని మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి కుట్రలో భాగంగా ఏసీబీ కార్యాలయానికి విచారణకు తెలంగాణ భవన్ నుంచి వెళ్తున్నా సందర్భంగా కేటీఆర్ ను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, 420 హామీల ఊసే లేదన్నారు. ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. కేటిఆర్ కడిగిన ముత్యంలా బయటికి రావాలని అంజనేయ స్వామి నీ వేడుకున్నామని, ఆయన కు అంజనేయ స్వామి దీవెనలు ఉంటాయని మా వానరా సైన్యం తోడుగా ఉంటుందని కేటీఆర్ కు తెలిపామని చెప్పారు. ఈ కార్యక్రమం లో మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ తో పాటు నాయకులు పాల్గొన్నారు.

# ఎరువులు..విత్తన దుకాణాల్లో తనిఖీలు



పెద్దపల్లి,జూన్17:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి)

జిల్లా కేంద్రంలోని ఎరువులు,పురుగుమందుల దుకాణాలపై జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్,మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి అలివేణి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఆది రెడ్డి మాట్లాడుతూ దుకాణదారులు రైతులకు విక్రయించే విత్తనాలు,ఎరువులకు తప్పనిసరిగా ఒరిజినల్ రసీదును అందజేయాలని,ప్రభుత్వం అనుమతించిన విత్తనాలనే విక్రయించాలని సూచించారు.స్టాక్ బోర్డుపై వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఆదేశించారు.బిల్ బుక్కులు,స్టాక్ రిజిస్టర్లను పరిశీలించిన అధికారులు,ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు.ఎరువులు, పురుగుమందులు,విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని దుకాణదారులను హెచ్చరించారు. రైతులు అడిగిన విత్తన రకాలను,ఎరువులు,పురుగుమందులను మాత్రమే విక్రయించాలని,నాణ్యత లేని లేదా గడువు ముగిసిన ఉత్పత్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇవ్వరాదని స్పష్టం చేశారు.గడువు ముగిసిన సరుకులను తక్షణమే వెనక్కి పంపించాలని ఆదేశించారు.ఈ తనిఖీల సందర్భంగా వ్యవసాయ అధికారులు రైతులకు కీలక సూచనలు చేశారు.ప్రస్తుతం వరి సాగు సమయం కావడంతో,మధ్యకాలిక రకాలను ఎంచుకోవడం వల్ల మంచి దిగుబడి పొందవచ్చని తెలిపారు.రైతులు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,పురుగుమందులను మాత్రమే కొనుగోలు చేయాలని,అనుమానం వస్తే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు.తద్వారా నకిలీ ఉత్పత్తుల బారిన పడకుండా తమ పంటలను కాపాడుకోవచ్చని అన్నారు.ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# ‘స్టాప్ డయేరియా’ పై విస్తృత అవగాహన



రామగిరి,జూన్ 17:(ప్రజాకలం ప్రతినిధి)

యేరియా నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో జూన్ 16 నుండి జులై 31 వరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారి ప్రదీప్ తెలిపారు.ఈ ప్రచారంలో భాగంగా,మంగళవారం బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,ఇతర ఉప కేంద్రాలలో ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్,జింక్ కార్నర్‌లను ప్రారంభించారు.స్టాప్ దయేరియా ప్రచారంలో భాగంగా 5 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి,ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంల ద్వారా ప్రతి ఇంటికి ఒక ఓఆర్ఎస్ అందజేస్తున్నారు.0-5 సంవత్సరాల లోపు పిల్లలకు అతిసారం వచ్చినప్పుడు వెంటనే ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించి,దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లాలని అధికారులు సూచించారు. దీనివల్ల పిల్లలు డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుకోవచ్చని,సకాలంలో చికిత్స అందించడం ఉత్తమమని తెలిపారు.పాలిచ్చే తల్లుల పిల్లలకు వాంతులు,విరేచనాలు అయినప్పటికీ తల్లి పాలను యథావిధిగా పట్టించవచ్చని డాక్టర్ ప్రదీప్ పేర్కొన్నారు.అలాగే పరిశుభ్రత చర్యలు పాటించాలని,ఇంట్లోని ఆహార పదార్థాలపై మూతలు ఉంచి అవి కలుషితం కాకుండా చూసుకోవాలని సూచించారు.భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, నీటిని కాచి చల్లార్చి వడకట్టి త్రాగాలని అన్నారు.ఇలా చేయడం ద్వారా వర్షాకాలంలో వచ్చే డయేరియా వ్యాధి నుంచి తమను తాము రక్షించుకోవచ్చని వివరించారు.ఈ వర్షాకాలంలో జ్వరం, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ ఇల్లు,పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ వి.భరత్ కుమార్,ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

### - జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని



పెద్దపల్లి,జూన్ 17:(ప్రజాకాలం జిల్లా ప్రతినిధి)

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు ర్యాంప్ ప్రాజెక్టు పై నిర్వహించిన ఒక్కరోజు అవగాహన సదస్సులో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఆర్డిఓ ఎం.కాళిందిని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు అందించే ఏకరూప దుస్తులు నాణ్యతతో కుట్టెందుకు ఒక్కో మహిళా సభ్యురాలి పై రోజుకు 200 రూపాయలు ఖర్చు చేస్తూ 10 రోజులు ప్రత్యేక శిక్షణ అందించామని అన్నారు.బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించి మహిళలకు శాశ్వతంగా కుట్టు పని ఉండేలా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.మనం అన్ని రకాల అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడాలని అన్నారు.ర్యాంప్ ప్రాజెక్టు క్రింద ఎం.ఎస్.ఎం.ఈ రంగంలో చిన్నచిన్న వ్యాపారాల ఏర్పాటు కోసం,వాటి నిర్వహణకు అవసరమైన సంపూర్ణ సహాయక సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు.స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు ఆర్థిక రంగంలో ఎదిగేందుకు వినూత్నంగా కృషి చేయాలని అన్నారు.జూన్ 20 నుంచి రాఖీల తయారీ చేయుడం పై శిక్షణ అందిస్తామని,దీని వల్ల రాబోయే రోజుల్లో మంచి వ్యాపార అవకాశాలు ఉంటాయని అన్నారు.స్వశక్తి మహిళా సంఘాల మార్కెట్ చాలా పెద్దగా ఉంటుందని అన్నారు.కిరాణా షాపు,గిర్ని సెంటర్ ఏర్పాటు వంటి బిజినెస్ ఏర్పాటు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ కరాటే దినోత్సవ వేడుకలు



మెట్ పల్లి(కోరుట్ల)ప్రతినిధి జూన్ 17 (ప్రజా కలం)అంతర్జాతీయ కరాటే దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా చీఫ్ ఇన్స్ట్రక్టర్ పసునూరి అవినాష్ ఆధ్వర్యంలోని కరాటే విద్యార్థులతో ప్రపంచ కరాటే డే నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు కరాటే విన్యాసాలు చేసి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెట్ పల్లి మండల్ ఎంఈఓ. మేకల చంద్రశేఖర్, ఇబ్రహీంపట్నం మండలం ఎంఈఓ బండారి మధు చేతుల మీదుగా కరాటే లోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు విద్యార్థులు అందరికీ మెడల్స్ వేసి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఎంఈఓ లు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు నేపథ్యంలో తమని తాము కాపాడుకోవడానికి ప్రతి ఒక విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు చిన్ననాటి నుండే కరాటే శిక్షణ ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ అవినాశ్, శివాని, రోహిత్, రోషన్ విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

# రామగిరి మండల విద్యుత్ కార్యకలాపాలకు కొత్త కేంద్రం



రామగిరి,జూన్17:(ప్రజాకలం ప్రతినిధి) రామగిరి మండలంలోని రత్నాపూర్లో ఉన్న 33/11 కెవి సబ్ స్టేషన్‌ను ఇకపై మండల కేంద్రంగా ప్రకటిస్తూ ఎన్‌పిడిసిఎల్ సిఅండ్ఎండి కర్నాటి వరుణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు మంగళవారం ఎస్.ఈ మాధవరావు,మంథని డి.ఈ వెగ్గలం ప్రభాకర్ తెలిపిన వివరాల ప్రకారం,సింగరేణి యాజమాన్యం సహకారంతో రూ.4.50 కోట్లతో రత్నాపూర్ గ్రామంలో ఈ సబ్ స్టేషన్ నిర్మాణం జరిగిందని,ఇంతకు ముందు మండలంలోని విద్యుత్ కార్యకలాపాలు బేగంపేటలోని సబ్ స్టేషన్ నుండి జరిగేవని, అయితే ఇప్పుడు రత్నాపూర్‌లో కొత్త సబ్ స్టేషన్ నిర్మించడంతో,అన్ని విద్యుత్ ఆపరేషన్ పనులు ఇక్కడి నుంచే జరుగుతాయని తెలిపారు.దీంతో వినియోగదారులకు, ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుందని అన్నారు.రామగిరి రత్నాపూర్ సబ్ స్టేషన్‌లో ఒక సహాయ ఇంజనీర్ కూడా అందుబాటులో ఉంటారని తెలిపారు. స్థానికంగా అందుబాటులోకి వచ్చిన ఈ సేవలను వినియోగించుకోవాలని ఏ.ఈ కోరండ్ల మహేందర్ రెడ్డి వినియోగదారులను కోరారు.

# మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### - రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖా మంత్రి వివేక్ వెంకటస్వామి



పెద్దపల్లి,జూన్ 17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీల సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. పెద్దపల్లి పర్యటనలో భాగంగా మంగళవారం మంత్రిని కలిసిన స్థానిక మైనారిటీ నాయకులు,మీర్జా అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో మంత్రి వివేక్ వెంకటస్వామిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మీర్జా అహ్మద్ బేగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు మైనార్టీలందరికీ చేరువయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా ముస్లిం యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, విద్య,ఆర్థిక సాధికారతకు సంబంధించిన పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతూ మంత్రికి వినతి పత్రం సమర్పించారు.వినతి పత్రాన్ని స్వీకరించిన మంత్రి వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించారు.మైనార్టీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మీర్జా జావిద్ బేగ్,మీర్జా సాజిద్ బేగ్,మీర్జా మొహిద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలపై అవగాహన..

గోదావరిఖని, జూన్ 17: (ప్రజా కలం ప్రతినిధి) వంద రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల పరిశుభ్రం చేయడం, మురుగు నీటి కాలువల పూడిక తొలగింపు పనులతో పాటు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లపై వ్యాపారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న ప్రజా మరుగుదొడ్డి శుభ్ర పరిచే కార్యక్రమాన్ని, లక్ష్మీ నగర్ లో వ్యాపారులకు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 23 వ డివిజన్ లో మురుగునీటి కాలువల్లో పూడిక తొలగించే కార్యక్రమాన్ని డిప్యూటీ కమీషనర్ వెంకట స్వామి పర్యవేక్షించారు. అనంతరం చెత్తను వేరు చేయడం, ప్లాస్టిక్ నిషేధం,వీధి కుక్కల కాటు బారినపడకుండా కాపాడుకోవడంపై అవగాహన కల్పించారు. వంద రోజుల కార్యక్రమం విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాలలో సానిటరీ సిబ్బంది, మెప్మా సిబ్బంది,ఆర్ పి లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, జవాన్లు తదితరులు పాల్గొన్నారు



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

బుధవారం, జూన్ 18, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## వేములవాడలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

వేములవాడ : దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ లో ఏళ్ళ తరబడి ఎదురుచూస్తున్న రోడ్ల విస్తరణ పనులు ప్రారంభమయ్యాయి. మూలవాగు బ్రిడ్జి నుండి దేవాలయం వరకు 750 మీటర్ల వరకు రోడ్ల విస్తరణ చేపట్టనున్నారు. 47 కోట్లతో 80 ఫీట్ల వరకు విస్తరణ పనులు చేపడతారు. 250 మంది బాధితుల్లో ఇప్పటికే 70 మందికి నష్ట పరిహారం చెక్కులు అందజేశారు. మిగతా వారికి త్వరలో అందజేయనున్నారు. దుకాణాలను, ఇల్లు ఖాళీ చేయాలని 15 రోజుల క్రితమే నోటీసులు జారీ చేసిన అధికారులు, నిన్న ప్రభుత్వ భవనాలు, దేవాలయానికి సంబంధించిన దుకాణాలను తొలగించారు. నష్టపరిహారం అందుకున్న వారి నివాసాలను తొలగిస్తున్నారు. పోలీసులు, రెవెన్యూ, ఆర్ అండ్ బి, వివిధ శాఖల అధికారుల పర్యవేక్షణలో విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. కోర్టు స్టే ఉన్న ఇళ్ళను మినహా అన్నిటిని తొలగిస్తున్నట్లు అధికారులు చెప్పారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న నిర్మాణాల తొలగింపుతో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఫైరింజన్లను ఏర్పాటు చేశారు.

## ఆభరణాలతో మగువల అందం రెట్టింపు

జూబ్లీహిల్స్ : ఆభరణాలతో మగువల అందం రెట్టింపు అవుతుందని వర్ధమాన నటి గౌరీ ప్రియ అన్నారు. జూబ్లీహిల్స్ నూతనంగా ఏర్పాటు చేసిన హరా జువెలరీ షోరూంను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుల తో కలిసి మాట్లాడారు. సాంప్రదాయ ఆధునిక మేల వంపుతో రూపొందించిన ఆభరణాలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. అన్ని వయసుల వారు ధరించే ఆభరణాలు ఇక్కడ అందుబాటులో వచ్చినప్పుడు చెప్పారు.

### ముఖ్యమంత్రి సహాయనిధి పేద, మధ్యతరగతి

# ప్రజలకు వరం

- పేద ప్రజల అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి
- ముఖ్యమంత్రి సహాయ నిధి తో పేదలకు కార్పొరేట్ వైద్యం
- పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి...





మెట్ పల్లి కోరుట్ల ప్రతినిధి జూన్ 17 (ప్రజా కలం) ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రభుత్వ ప్రజలను ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ అనేది పేద మధ్య తరగతి ప్రజలకు వరం లాంటిదని పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని అనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. మెట్పల్లి పట్టణంలో గల జువ్వాడి నర్సింగరావు స్వగృహం జువ్వాడి భవన్లో మెట్పల్లి పట్టణ మండలానికి సంబంధించిన 14 లక్షల 4 వేల రూపాయల విలువ గల 36 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఇంత తొందరగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చేవి కావాలని ఇది ప్రజా ప్రభుత్వం అని పేదల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలుసని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను త్వరగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎవరికి ఏ ఇబ్బంది వచ్చిన తన వద్దకు నేరుగా వచ్చి సమస్య చెప్పుకుంటే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి, , జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేశ్, నాయకులు నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కృషికి 'పద్మశ్రీ' గౌరవం

### - మంద కృష్ణ మాదిగకు పెర్క శ్యామ్ సన్మానం




పెద్దపల్లి,జూన్ 17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఇటీవల అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు అందుకున్న ప్రముఖ సంఘ సంస్కర్త,మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకుడు పెర్క శ్యామ్ మంగళవారం హైదరాబాద్లోని వారి నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పెర్క శ్యామ్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ నిస్వార్థ సేవకు,నిరంతర పోరాటానికి ప్రతీకఅని,సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన అంకితభావం,దృఢ సంకల్పం అందరికీ ఆదర్శప్రాయమని, పద్మశ్రీ పురస్కారం ఆయన చేసిన కృషికి,త్యాగాలకు తగిన గుర్తింపు అని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఆయన స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం తాము కృషి చేస్తామని పెర్క శ్యామ్ పునరుద్ఘాటించారు. ఈ అవార్డు కేవలం మంద కృష్ణ మాదిగ కు మాత్రమే కాదని,దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన లక్షలాది మంది మాదిగ ప్రజలకు దక్కిన గుర్తింపు అని ఆయన పేర్కొన్నారు.

## ఎండపల్లి గ్రామం లో అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు




ఎండపల్లి, జూన్ 17 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజ కవర్గం ఎండపల్లి మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టపకంగా చెప్పట్టిన ఇందిరమ్మ ఇళ్లు పంపిణీలో భాగంగా మంగళవారం రోజున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అదేశాల మేరకు అధికారుల తో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండపల్లి మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ బషీర్ ఆధ్వర్యం లో పేదోడి సొంత ఇంటి కల నిజం చేయాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇళ్లు కు అర్హులైన 28 మంది లబ్ధిదారులకు స్థానిక ఎంపీడీఓ ఉప్పరపల్లి నరేష్ కుమార్ చేతుల మీదుగా ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంది గ్రామా గ్రామనా ప్రతి పేదవాడి స్వంత ఇంటి కల నెరవేరాబోతుంది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాప్రభుత్వం అని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కి ,ఎస్సి ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ప్రజలందరి తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీఓ శ్రీనివాస్,గ్రామపంచాయితీ కార్యదర్శి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ అభి,సత్యనారాయణ రావు తోడేటి బాలింగ్ గౌడ్, మంతెన నర్సయ్య, లక్ష్మణ్, దేవి రవీందర్, అందుర్తి గంగాధర్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి

### - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



మల్లాపూర్ జూన్ 17 ( ప్రజా కలం ప్రతినిధి) ప్రజా ఫిర్యాదుల పై పోలీసులు ఎలాంటి జాప్యం చేయకుండా బాధితుల ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం ఆకస్మికంగా మల్లాపూర్ పోలీసు స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో పరిసరాలను స్టేషన్ పరిధిలో నమోదవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించద్దని అన్నారు. బ్లూ కోల్ట్,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పాత నేరస్తులపై నిఘా ఉంచి నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. విదేశాల్లో ఉద్యోగం ఇప్పిస్తానని యువకులను మోసం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉంటూ క్రమశిక్షణతో ఉండాలని సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరూ కృషి చేయాలని కోరారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని ఏమైనా ఉంటే ఉన్నత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎస్పీ వెంట మల్లాపూర్ ఎస్సై కోసన రాజు సుధీర్ రావు మరియు సిబ్బంది ఉన్నారు.

## దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

### - అరెస్ట్ చేసిన దళిత బంధు సాధన సమితి నాయకులను విడుదల చేయాలి
### - దళిత గిరిజన ఆదివాసి జేఏసీ నాయకుడు బొంకూరి సురేందర్ సన్నీ



పెద్దపల్లి,జూన్ 17:( ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

దళిత బంధు పథకం కింద లబ్ధిదారుల ఖాతాల్లో నిలిచిపోయిన నిధులను తక్షణమే విడుదల చేయాలని,అలాగే అరెస్ట్ చేసిన దళిత బంధు సాధన సమితి నాయకులను వెంటనే విడుదల చేయాలని మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు,దళిత గిరిజన ఆదివాసి జేఏసీ నాయకుడు బొంకూరి సురేందర్ సన్నీ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన సందర్భంగా దళిత బంధు సాధన సమితి జిల్లా అధ్యక్షులు నముండ్ల సంపత్ మహారాజ్,ఉపాధ్యక్షులు వేమునూరి జక్కయ్యలను అరెస్ట్ చేసి కాటారం పోలీస్ స్టేషన్లో ఉంచడాన్ని పెద్దపల్లి దళిత గిరిజన ఆదివాసి జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఈ అరెస్టులు కాంగ్రెస్ ప్రభుత్వానికి దళితుల పట్ల చిత్తశుద్ధి లేదని స్పష్టం చేస్తున్నాయని జేఏసీ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా బొంకూరి సురేందర్ సన్నీ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకంలో భాగంగా ఆ ప్రాంతానికి చెందిన సుమారు 445 మంది లబ్ధిదారుల ఖాతాల్లో ఒక్కొక్కరికి పది లక్షల రూపాయలు జమ చేసిందని,అయితే ఆ నిధులు బ్యాంకుల్లో ఫ్రీజింగ్లో ఉన్నాయని గుర్తు చేశారు. ఈ డబ్బులను తక్షణమే లబ్ధిదారులకు అందజేసి,దళిత కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. దళితుల హక్కుల పరిరక్షణకు,వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు. అరెస్ట్ చేసిన సంపత్,జక్కయ్యలను వెంటనే విడుదల చేయాలని,లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## మరణించినా.. ఇద్దరికీ చూపునిచ్చాడు..!

### అనారోగ్యంతో ఆకస్మిక మరణం - విషాదంలో కూడా నేత్రాలను దానం చేసిన కుటుంబం



గోదావరిఖని, జూన్ 17: (ప్రజా కలం ప్రతినిధి) గోదావరిఖని ఎల్బీనగర్ కు చెందిన బొల్లి సతీష్(35) అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందాడు. సతీష్ అకాల మరణంతో విషాదంలో ఉన్న కుటుంబం.. మరో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి సతీష్ నేత్రాలను దానం చేసి బస్తీలో స్ఫూర్తిగా నిలిచారు. గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్)లో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. నేత్రదానంపై కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అవగాహన కల్పించగా, సతీష్ నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో, మంగళవారం మృతుని నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. దుఃఖంలో కూడా సతీష్ నేత్రాలను దానం చేసి, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించడానికి ముందుకు వచ్చిన మృతుని తల్లి విజయ, సోదరులు కిషోర్, రమేష్ ను ఎన్ ఎస్ యూ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటం ఉదయ్ రాజ్ తోపాటు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు.

## 19 న క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు



### - సుల్తానాబాద్ ఎంఈఓ రాజయ్య

సుల్తానాబాద్,జూన్ 17:(ప్రజకాలం జిల్లా ప్రతినిధి) సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 19న క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎం ఈ ఓ రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలకు నాలుగవ తరగతి చదువుతూ 01 సెప్టెంబర్ 2016 నుండి 31 ఆగస్టు 2017 మధ్య జన్మించిన విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. ఇదివరకే ఆన్లైన్లో అప్లై చేసుకున్న అభ్యర్థులు లాగిన్ అయిన రిజిస్ట్రేషన్ ఫామ్,నాలుగో తరగతి బోనఫైడ్ సర్టిఫికెట్,5 పాస్ ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని సూచించారు. గురువారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మండల ఫిజికల్ డైరెక్టర్లు సంధ్య, శ్రీవాణి,ఆసియా,వెంకటేష్,ప్రణయ్,సరోజ లను సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9618336976 నంబర్కు ఫోన్ చేయవచ్చని తెలిపారు.

## 'ప్రయాణంతో పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం'

### ఊషన్నపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య



కాల్వ శ్రీరాంపూర్,జూన్ 17:(ప్రజాకలం ప్రతినిధి) తల్లిదండ్రులు తమ పిల్లల్ని బస్సులు,వ్యాన్లలో దూర ప్రాంతాల్లోని ప్రైవేట్ పాఠశాలలకు పంపించడం వల్ల దూరభారం,అలసట,దుమ్ముధూళి వంటివి పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని పెద్దపల్లి జిల్లా,కాల్వశ్రీరాంపూర్ మండలం, ఊషన్నపల్లిలోని ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. బస్సులు,వ్యాన్లు,ఆటోలలో ప్రతిరోజు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి,వచ్చే విద్యార్థులు తరచుగా అనారోగ్యానికి గురవ్వడమే కాకుండా దగ్గు,జలుబు,ఆస్తమా వంటి వాటితో బాధపడుతున్నారన్నారు. పిల్లల ఈ అనారోగ్య పరిస్థితులు వారి విద్యపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని,అందుకోసమే తల్లిదండ్రులు తమ పిల్లల్ని స్థానికంగా ఉండే ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. మంగళవారం ఆయన పాఠశాలలో పిల్లలకు ఉచిత దుస్తులు,ఉచిత పాఠ్య పుస్తకాలను ఉపాధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. పేద,ధనిక,కుల,మత భేదాలు లేకుండా సమానత్వ భావనను పెంపొందించడానికి ప్రభుత్వ పాఠశాలలే చక్కటి వేదికలని,పిల్లల్లో సమానత్వ భావనను సాధించాలంటే తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సేవా భావం కనిపిస్తుందని,అదే ప్రైవేట్ పాఠశాలల్లో వ్యాపార ధోరణి గోచరిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రజల సమిష్టి ఆస్తి అని,అందుకే ఉన్న ఊరు కన్నతల్లి లాంటి ప్రభుత్వ పాఠశాలల్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ విషయంలో ప్రత్యేకంగా పిల్లల తల్లిదండ్రులపై ఎక్కువ బాధ్యత ఉందన్నారు. ఒక ప్రభుత్వ పాఠశాల నిర్వాహణకు నెలకు సుమారుగా దాని స్థాయిని బట్టి రూ.6 నుంచి 10 లక్షల ఖర్చవుతుందని, అదంతా ప్రజల సొమ్మనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుచేసుకోవాలన్నారు. ప్రజల సొమ్ముతో నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలలను పక్కనపెట్టి,కొందరు తల్లిదండ్రులు ప్రైవేటు విద్యపై మోజు పెంచుకోవడం బాధాకరమన్నారు. చెమటోడ్చికష్టపడి సంపాదించిన డబ్బును వృధా చేసుకోవద్దని ఆయన తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థి నాగిరెడ్డి ఆర్యాన్ష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్యాన్ష్ స్వీట్ తినిపించి,నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో,విద్యాబుద్ధులతో వర్ధిల్లాలని ఉపాధ్యాయులు దీవించి, ఆశీర్వదించారు. పాఠశాల పిల్లలు ఆర్యన్ష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.సురేష్ కుమార్,కొంకటి శ్రీవాణి,విద్యార్థినీ,విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.

# రైతును రాజును చేసేందుకు ప్రభుత్వం కృషి

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

కాల్వశ్రీరాంపూర్,జూన్17:(ప్రజాకలం ప్రతినిధి)రైతును రాజును చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.మండలంలోని పెద్దంపేట, లక్ష్మీపూర్, ఆరేపల్లి,మల్యాల,మీర్జంపేట గ్రామాల్లో మంగళవారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ఇండ్ల మంజూరు పత్రాలు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. మిర్జాంపేట గ్రామం రూ.13 లక్షలతో దాతల సహాయంతో నిర్మించిన రామాలయం షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ రైతు భరోసా ఈ వర్షాకాల పంటకు ఈ తొమ్మిది రోజులలో ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎంత మంది రైతులకు ఎంత భూమి ఉన్న రైతు భరోసా పడుతుంది అన్నారు.ఇప్పటికే రెండు ఎకరాల వరకు ప్రభుత్వం అందజేసింది అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసాతో పాటు, రెండు లక్షల రైతు రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం వలన రైతులకు ఎంతో లాభం కలుగుతుంది అన్నారు.రైతుకు



లాభం చేసిన ప్రభుత్వం ఈ 30 ఏళ్లలో నేను ఎప్పుడూ చూడలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతుకు ఎంతో లాభం జరుగుతుంది అన్నారు.నేను నియోజకవర్గంలో పాదయాత్ర చేసేటప్పుడు ఒక్క గింజ కటింగ్ లేకుండా ధాన్యం అందిస్తానని మాట ఇచ్చిన ప్రకారం ఏ వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం అందించడం జరిగింది అన్నారు. అంతేకా కుండా ఈ వేసవి కాలంలో టేలాండ్ ప్రాంతాలకు సాగునీరు అందించి రైతుల పంటలను కూడా కాపాడడం జరిగింది అన్నారు.గత ప్రభుత్వంలో ఇసుక,మట్టి మాఫియా జోరుగా జరిగిందని నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఇసుక మాఫియాను అరికట్టి ఎవరైనా ఇల్లు కట్టుకుంటే వారికి ట్రాక్టర్ల ద్వారా తీసుకపోయేందుకు వెసులుబాటు కల్పించాను అన్నారు.ఈ నియోజకవర్గంలో అక్కడక్కడ చెరువులలో ఇటుక బట్టీల యజమానులు ప్రస్తుతం బట్టీలకు మట్టిని ప్రభుత్వానికి లారీకి రూపాయలు 2700 జిల్లా కలెక్టర్ ధర నిర్ణయిస్తే ఆధర ప్రకారమే బట్టి యజమానులు మట్టిని తీసుకపోతున్నారు అన్నారు.ఈ మట్టి తీసుకపోవడంలో నేను ఎలాంటి అవినీతికి పాల్పడిన ఎవరైనా నిరూపిస్తే దానికి సిద్ధంగా ఉన్నానని మిర్జంపేట రామాలయం లోని ఈ దేవుని సాక్షిగా చెప్పుతున్నానని సవాల్ విసిరారు.మట్టి తీసుకపోయే యజమానులు రేపు ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఇటుక తక్కువ ధరకు ఇవ్వాలని వారికి చెప్పడం జరిగిందని వారు అందుకు అంగీకరించినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు గ్రామాల్లో ఎంతమంది కి భూమి ఉండి కట్టుకునే ఆలోచన ఉంటే అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.పెద్దంపేట గ్రామంలో 2009లో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు వందిళ్ళ,లక్ష్మీపూర్, పెద్దంపేట మీదుగా కాల్వ శ్రీరాంపూర్ కోటి రూపాయలతో బీటీ రోడ్డు వేయించాను అన్నారు.2009 నుంచి 2014 వరకు నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప పది సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ ఏ గ్రామాల్లో చేసిన అభివృద్ధి ఎక్కడ కనబడడం లేదన్నారు.మిర్జంపేట సమ్మక్క సారలమ్మ జాతర రోడ్డుకు బీటీ రోడ్డు వేయిస్తానన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పరిపాలనలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారు అన్నారు.వరితో పాటు రైతులు పంట మార్పిడి చేసి అధిక లాభాలు పొందాలని రైతన్నలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి,ఎంపీడీవో పూర్ణచందర్,సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి,మాజీ జెడ్పిటిసిలు లంక సదయ్య,వంగల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజన వేనసదయ్య,మునీర్, తుల మనోహర్ రావు,శివకృష్ణ,బంగారి రవేష్,మాదాను నతీష్,ఎండీ సజ్జు,సబ్బానీ రాజమల్లు,ఓరిగంటి కొమురయ్య,రానవేణి శ్రీనివాస్, ఇబ్రహీం,మండల నాయకులు ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ఆయా గ్రామాల ప్రజలు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు

- కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు



ఇబ్రహీంపట్నం జూన్ 17 (ప్రజా కలం ప్రతినిధి) నిరుపేదలకు వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పనిచేస్తున్నాయని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలోముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అర్హులకు మంగళవారం కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు అర్హులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వెన్ను వెంటనే ముఖ్యమంత్రి సహాయని చేతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. మొత్తం 30 చెక్కులు 10 37 500 గల విలువ గల రూపాయల చెక్కులను అందజేశారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ప్రభుత్వ పనితీరుని గుర్తించాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడ్డ ప్రతి ఒక్కరికి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరింగ్ రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పొనకంటి వెంకట్, మాజీ మండల అధ్యక్షుడు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

## జిల్లా విద్యాశాఖ అవినీతిపై పూర్తి స్థాయి విచారణ చెయ్యాలి

- పల్లె నాగరాజు, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

మంగపేట జూన్ 17 (ప్రజా కలం ప్రతినిధి)

ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక జూనియర్ అసిస్టెంట్ తో కలిసి ఒక ఉపాధ్యాయుడి నుండి 20000 లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి పట్టుబడటం చాలా దుర్మార్గం అని తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ ఘటన జిల్లా విద్యాశాఖలో పాతుకుపోయిన అవినీతికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని తద్వారా అవినీతికి



సంబందించిన మూలాలను వెలికితీయ్యాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఏసీబీ వెలికి తీసిన అవినీతి వ్యవహారంలో ఇంకెవరైనా భాగస్వాములై ఉన్నారా అనే కోణంలో సమగ్ర విచారణ చెయ్యాలి అన్నారు. జిల్లాలో ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలలో ఏమైనా అక్రమాలు జరిగాయా అనే దానిపై ప్రత్యేక దృష్టి సారించాలి అన్నారు. ఏమైనా లంచాలు తీసుకోని పదోన్నతులు, బదిలీలు చేపట్టినట్లు తెలీతే బాద్యుల పైన కఠిన చర్యలు తీసుకోవాలి అన్నారు.జిల్లా విద్యాశాఖలో మరోసారి ఇలాంటి అవినీతి జరుగకుండా ఉన్నత అధికారులు జిల్లా విద్యాశాఖ కార్యాలయంను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చెయ్యాలన్నారు.

## దళిత మైనార్టీ కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వంఆదుకోవాలి

డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ "దళిత రత్న"

తెలంగాణమాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు.




ఖమ్మం జూన్ 17( ప్రజా కలం న్యూస్) ఉమ్మడి ఖమ్మం జిల్లా మంగళవారం అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వరావుపేట మెయిన్ రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా చిరు వ్యాపారాలు చేసుకుంటూ షెడ్లు ఏర్పాటు చేసుకొని గత 30 సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న మమ్ములను నిర్ధాక్షణంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా జెసిబిల సహాయముతో మా నివాసాలను పడగొట్టారని మమ్ములను అక్రమంగా రోడ్డును పడవేశారని దళిత రత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్,ని మాకు న్యాయంచేయాలంటూ చిరు వ్యాపారాలు కోరినందున మంగళవారం అశ్వరావుపేట డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ వచ్చి చిరువ్యాపారులను పరామర్శించి స్థానిక అధికారులతో మాట్లాడి, విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రోడ్డు పక్కన స్థిర నివాసం ఏర్పాటు చేసుకునిచిరు వ్యాపారాలు చేసుకుంటూజీవనం కొనసాగిస్తున్న దళితమైనారిటీ కుటుంబాలను అక్రమంగా వీదిన పడేయడం అన్యాయమని వీరికి న్యాయం జరిగే వరకూ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా తరఫున పోరాటం చేస్తామని వీరికి మళ్ళీ రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకునే విధంగా మీరు షాపులు వీరికి కట్టించి ప్రభుత్వంఇవ్వాలని లేని పక్షంలో ఈ యొక్క సమస్యను మేము తీవ్రతం చేస్తామని విలేకరులు సమావేశంలో డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ తెలిపినారు.ఈ కార్యక్రమంలో పడిశాల వెంకన్న డేవిడ్ రాజ్ కుక్ ముడి సంపత్ దేవరకొండ కిరణ్ ఇనగంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రచ్చబండ వద్ద పెద్ద మనుషుల మాటా మంతి

- గుల్లకోట గ్రామపంచాయతీ ముందు మర్రి చెట్టు కింద..

ఎండపల్లి, జూన్ 17 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజ కవర్గం ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గల మర్రి చెట్టు కింద రచ్చబండ (సమావేశ స్థలం) వద్ద మంగళవారం జీవన వైవిధ్యభరి తమైన ఛాయాచిత్రం చూపరుల ను అమితంగా ఆకర్షిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు గుల్లకోట లో గ్రామ పంచాయతీ కార్యాల యం ముందు అచ్చంగా అనాది సాంప్రదాయ హంగులు పొంగు లను పోలి ఉంది. ఇక్కడ పెద్ద మర్రి చెట్టు కూడా ఉంది. గుల్లకోట గ్రామానికి చెందిన కొందరు పెద్ద మనుషులు పాలకుర్తి సాయిలు, బుర్ర వెంకయ్య, పొన్నం బుచ్చయ్య, గోనె మల్లేశం, గొల్లపెల్లి నర్సయ్య పొన్నం రాజయ్య మంగళవారం రోజున ఉదయం సమావేశమయ్యారు. వారి జీవన పరమాంకంలో ఎదుర్కొన్న, గత, అనుభవాలను ప్రస్తుత అనుభవాలను పరిస్థితులను నెమరు వేసుకున్న నేపథ్యంలో గుల్లకోట గ్రామానికి చెందిన సామాజిక సేవకులు గుల్లకోట తాజా మాజీ ఎంపీటీసీ గొల్లపల్లి శ్రీజ భర్త గొల్లపెల్లి మల్లేశం వారిని చూసి దృష్టి వారి పై మళ్ళింది. ఆయన ఆలోచన వారిని ఛాయాచిత్రంగా తీసిన ఫోటో ఆధారంగా ఈ అనాది పెద్ద మనుషుల నడవడికలు, జీవన విధానాలు, సాంప్రదాయ, వ్యవహారాల విషయాలను నేటి తరానికి తెలియవని వాటిని నేటి సభ్య సమాజానికి తెలిపే విధంగా ప్రయత్నం చేసింది ఈ ఛాయాచిత్రం పెద్దమనుషుల మాటలు ఎలా ఉన్నాయంటే నేటి సెల్ ఫోను 6 జీ అంతర్జాల నూతన తరం సగటు



మనిషి జీవితం లో సమాచార విప్లవాన్ని శృంస్టించిన సెల్ ఫోన్ వాడకానికి విరుద్ధంగా ఉంది. నాటి తరం పెద్ద మనుషులు రచ్చబండల వద్ద అనేక సమాచారం ఒకరి నుంచి మరొకరికి తెలిసేది నేటితరం యువకులు సెల్ ఫోన్ లలో బిజీగా ఉండే యువకులకు ఈ పెద్ద మనుషులను చూసైనా ఈ తరం యువకులు రచ్చబండ అంటే ఏంటో ఈ పెద్దమనుషులను చూసి అన్న నేర్చుకోవాలని గొల్లపెల్లి మల్లేశం తెలిపారు అదేవిధంగా ఎంత వెుండి పంచాయితీలైనా కూడా ఈ రచ్చబండ వద్ద నే ఇక్కడే నివృత్తి అయ్యేవి. నేటి నూతనతరం మనిషి కి దైనందిన జీవితంలో జీవన విధానం ఒత్తిడి, ఉరుకుల పరుగుల జీవితంలో బిగింపులతో కొనసాగుతున్న వేళ ఈ పెద్ద మనుషుల రచ్చబండ వద్ద అందరి కలయిక తో ఈ తరం యువకులు రచ్చబండ అంటే ఏంటిదో ఈ పెద్దమనుషులను చూసి తెలుసుకోవాలని సామాజిక సేవకులు గొల్లపెల్లి మల్లేశం విజ్ఞప్తి చేశారు.

## ఫలించిన పర్వతగిరి ప్రెస్ క్లబ్ కృషి

- స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవికి కృతజ్ఞతలు తెలిపిన పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్



జూన్ 17, ప్రజాకలం ప్రతినిధి. ( వరంగల్/ పర్వతగిరి)

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల ప్రెస్ క్లబ్ తరఫున ఇటీవల మండలానికి జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి వచ్చిన సందర్భంగా ఇచ్చిన దరఖాస్తును దృష్టిలో ఉంచుకొని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల విషయంలో రాయితీ కల్పించాలని కోరారు. దానికి స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించగా జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి స్పందించి ప్రైవేట్ స్కూల్లలో చదివే వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు 50% రాయితీ కల్పించాలని డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ద్వారా జివోని విడుదల చేసిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు పర్వతగిరి మండల అధ్యక్షులు ముదురకోల నాగరాజు మరియు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సంతోష్ గౌరవ అధ్యక్షులు కొల్లూరు నాగరాజు ఉపాధ్యక్షులు అజీమ్, దుర్గారావు కోశాధికారి నాగుల రాజు,రంజీత్, కరుణాకర్, దొడ్డ రమేష్, అనుమండ్ల దేవేందర్ , ఇస్లావత్ దేవేందర్, ఏం డి రఫీ, శ్రీకాంత్, రాజా గౌడ్, ప్రవీణ్ ముదురకోల మనీషా, రఘు, పర్వతగిరి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమ

రైతు భరోసాతో అన్నదాతకు ఆదరువు కల్పించిన ప్రభుత్వం

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా జూన్ 17(ప్రజాకలం ప్రతినిధి)

వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన వికారాబాద్ జిల్లాలోని అందరు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. వానాకాలం - 2025 సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 3,18,447 మంది రైతులకు రూ. 384.4 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా మంగళవారం సాయంత్రం వరకు జిల్లాలోని 205361 మంది రైతుల ఖాతాలలో రూ. 163.6 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. పెట్టుబడి సాయం ప్రారంభించి మంగళవారం వరకు మూడు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని రైతుల ఖాతాలలో ఎకరాకు పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. తాజాగా మంగళవారం మూడెకరాల వరకుసాగు భూమి ఉన్న 205361 మంది రైతుల ఖాతాలలో రూ. 163.6 కోట్ల నిధులు జమ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.మిగతా రైతులకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు.పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు.వానాకా లం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధు లు అందించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## సబ్సిడితో రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ

- టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ చేతుల మీదుగా

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక , జూన్ 16: కూటమి ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని టిడిపి అరకు పార్లమెంటు కార్యదర్శి మువ్వ శ్రీనివాస్ పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా , రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. ఎటపాక మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన విత్తన పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విత్తనాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఖరీఫ్ సీజన్లో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ సబ్సిడీతో అందిస్తోందని తెలిపారు. ఇది రైతు మేలు కోరే మంచి ప్రభుత్వమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూన్ 21 నుంచి అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత కింద రూ.7000/- లు , కేంద్రం ఇచ్చే రూ.2000/-లు కలిపి మొత్తం రూ.9000/- నగదు జమ చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఎస్.రవితేజ , బి.స్వాతి , కె.శశికాంత్ , పి.శ్రీనివాస్ , రైతులు , తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ .. నీ డ్రామాలు, దొంగ నాటకాలు ఆపు

హైదరాబాద్ : చట్టం మీద గౌరవం ఉందని అంటూనే కేటీఆర్ సన్నాయి నొక్కులు నొక్కు తున్నాడు. సత్యహరిశ్చంద్రుడిలా కేటీఆర్ తెగ బిల్డప్ ఇస్తున్నాడని ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మండిపడ్డారు. అధికారులకు అవసరమైతే మూడు సార్లు కాదు 300 సార్లైనా పిలుస్తారు..వెళ్లాల్సిందే. కేటీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే విచారణ లో నిజాయితీ గా సమాధానాలు చెప్పాలి. కేసులు బనాయించాల్సిన అవసరం మా ప్రభుత్వానికి ఏ మాత్రం లేదు. ఈ ఫార్ములా రేస్ అస్తవ్యస్థంగా నిర్వహించి దొరికిపోయింది కేటీఆర్. మంత్రి వర్గం అనుమతి లేకుండా ఇష్టానుసారంగా విదేశీ కంపెనీ కి 55 కోట్లు చెల్లించింది నువ్వని అన్నారు. నిబంధనలు పాటించకుండా, ఆర్బీఐ కి చెప్పకుండా డబ్బులు పంపించ మన్నది నువ్వు.అడ్డంగా దొరికిపోయి నంగనాచి లా కేటీఆర్ కబుర్లు చెపుతున్నాడు. కేవలం విచారణ కు పిలిస్తేనే పైశాచిక ఆనందం తెగ ఆవేదన వ్యక్తం చేస్తున్నావు.. అక్రమ కేసుల్లో ఇరికించి మా రేవంత్ రెడ్డిని, మమ్మల్ని రోజుల తరబడి జైల్లో పెట్టినదాన్ని ఏమనాలి.. పైశాచిక ఆనందం లేక శాడిజమా ..? అరెస్టులకు భయపడనని తెగ బిల్డప్ లు ఇస్తున్నావు. నీ కోరిక నెరవేరాలని మేం కూడా కోరుకుంటున్నాం.

## గంజాయి వినియోగిస్తే కేసులు నమోదు

ఖమ్మం : గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని చదువుకుంటున్న యువకులు నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయిని సేవిస్తే కేసులు నమోదు చేస్తామని వైరా ఎస్సై రామారావు హెచ్చరించారు వైరా పోలీస్ స్టేషన్లో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో గంజాయి సేవిస్తున్న యువతకు మత్తు పదార్థాల నిషేధంపై ఎస్సై రామారావు అవగాహన కల్పించారు గ్రామీణ పట్టణ ప్రాంతాలలో ఇంటర్ డిగ్రీ బీటెక్ చదువుకున్న యువకులు నిషేధిత మత్తు పదార్థాలైన గంజాయి. మద్యం ను సేవిస్తూ చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు చిన్న వయసులోనే చెడు వ్యసనాలకు బానిస కావటం వలన కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని అన్నారు విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

# మేఘాలయ హనీమూన్ కేసు..షాకింగ్ నిజాలు



భోపాల్ : దేశవ్యాప్తంగా మేఘాలయ ఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో మరిన్ని సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. దీంతో అవాక్కవడం పోలీసుల వంతవుతున్నదిఅప్పట్లో బాలీవుడ్లో ఓ సినిమా వచ్చింది. పెద్దలు మాత్రమే చూసే విధంగా ఆ చిత్రాన్ని రూపొందించారు. అందులో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ.. తన ప్రియుడి సహాయంతో భర్తను అంతం చేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంది. చివరికి దొరికిపోతుంది. ఆ సినిమా మాదిరిగానే సోనం వ్యవహరించినట్లు కేసు దర్యాప్తులో వెల్లడైన నిజాల ద్వారా తెలుస్తోంది. రఘు వంశీ తో వివాహం చేరడానికి అంటే ముందే సోనం ప్రేమలో ఉంది. అయితే ఆమె ప్రేమను ఇంట్లో కుటుంబ సభ్యులు ఒప్పుకోలేదు. పైగా అతనితో వివాహం జరిపించడానికి ఏమాత్రం అంగీకరించలేదు. కుటుంబ సభ్యులు ఒత్తిడి తీసుకురావడంతో రఘువంశీని వివాహం చేసుకుంది. వివాహం చేసుకున్న తర్వాత అతడిని భర్తగా అంగీకరించలేకపోయింది. అంతేకాదు అతడిని అంతం చేస్తే ప్రియుడితో కలిసి జీవితాన్ని కొనసాగించవచ్చని తప్పుడు అంచనా వేసింది. ఇందులో భాగంగానే తన భర్తను హనీమూన్ నిమిత్తం మేఘాలయ తీసుకెళ్లింది. అక్కడ శారీరకంగా కలవడానికి ఒప్పుకోలేదు. పైగా కామాఖ్య దేవి ఆలయంలో పూజలు చేసిన తర్వాతే శారీరకంగా ఒక్కటవ్వుదామని అతని ముందు ప్రతిపాదన ఉంచింది. దీంతో అతడు ఆమె చెప్పినట్టు విన్నాడు. కామాఖ్య ఆలయానికి వెళ్లినప్పుడు.. అక్కడే అతని అంతం చేయాలని భావించింది.. ఆ తర్వాత కూడా సోహ్రా అనే ప్రాంతంలో అంతం చేయడానికి ప్రయత్నించింది. దానికంటే ముందు గుహవాటి ప్రాంతంలోనే తొలిసారి అతని అంతం చేయాలని ప్రయత్నించింది. ఇలా మూడుసార్లు ఆమె ప్రయత్నాలుకుఫలమయ్యాయి.రఘువంశని అంతం చేయడానికి మూడుసార్లు ప్రయత్నాలు చేయడం.. అవి విఫలం కావడంతో సోనం నాలుగోసారి గట్టి ప్రణాళిక రూపొందించింది. తన ప్రియుడిని మేఘాలయకు రప్పించుకుంది. అంతకుముందు నుంచి అతడు అక్కడ ఉంటున్నప్పటికీ.. నాలుగో సారి మాత్రం గట్టి ప్రణాళిక రూపొందించారు. రఘు వంశీని కావాలని కొండ ప్రాంతానికి తీసుకెళ్లిన సోనం.. ఆ తర్వాత అతడిని అక్కడే అంతం చేయించింది. ప్రియుడు, ఇతర నిందితులు రఘువంశీని అంతం చేస్తుండగా.. సోనం దగ్గరుండి చూసింది. అతడు చనిపోయాడు అని నిర్ధారించుకున్న తర్వాత.. మేఘాలయ నుంచి వెళ్లిపోయింది. రకరకాల ప్రాంతాలు తిరిగింది. తన ఫోన్ కూడా పగలగొట్టింది.తనను ఎవరో అపహరించారు అనే నాటకం కూడా ఆడింది. అయితే పోలీసులు అత్యంత లోతుగా దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో సోనం అసలు వ్యవహారం బయటికి వచ్చింది. ఇక ప్రస్తుత కస్టడీలో ఉన్న సోనం ను పోలీసులు విచారిస్తుండగా సంచలన నిజాలు వెలుగుచూస్తున్నాయి. కాగా సోనం ఈ స్థాయిలో దారుణానికి పాల్పడిన నేపథ్యంలో ఆమెపై ఎంత కఠినమైన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్చేస్తున్నారు. అంతేకాదు రఘువంశీ కుటుంబాన్ని వారు పరామర్శించారు.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# అమెరికా డిమాండ్లకు నో చెప్పిన భారత్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌తో వాణిజ్య ఒప్పందం కోసం 'టేక్ ఇట్ లేదా లీవ్ ఇట్' విధానంతో ముందుకొచ్చినప్పటికీ, భారత్ ఒత్తిడి వ్యూహాన్ని తిరస్కరించి, రెండు దేశాలకూ సమాన ప్రయోజనం చేకూర్చే ఒప్పందం కోసం చర్చలను కొనసాగిస్తోంది. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, వాణిజ్య చర్చలు సంక్లిష్టమైనవని, అన్నీ ఖరారు కాకముందే ఏదీ నిర్ణయించబడదని స్పష్టం చేశారు.డొనాల్డ్ ట్రంప్, అమెరికాతో వాణిజ్యంలో లోటును తగ్గించే లక్ష్యంతో, భారత్‌తో సహా అనేక దేశాలపై భారీ సుంకాలు విధించే వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. ఏప్రిల్ 2025లో భారత వస్తువులపై 27% వరకు సుంకాలు విధించిన ట్రంప్, ఈ సుంకాలను మరింత పెంచేందుకు 90 రోజుల గడువు ప్రకటించారు. ఈ గడువు లోపు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలని భారత్‌పై ఒత్తిడి తెచ్చారు. ట్రంప్, భారత్ అమెరికా వస్తువులపై సుంకాలను పూర్తిగా తొలగిస్తూ ఒప్పందం ప్రతిపాదించిందని పేర్కొన్నారు, కానీ ఈ వాదనను భారత్ ఖండించింది.విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయని, అయితే ఒప్పందం రెండు దేశాలకూ ప్రయోజనకరంగా ఉండాలని స్పష్టం చేశారు. 'అన్నీ ఖరారు కాకముందే ఏదీ నిర్ణయించబడదు,' అని తెలిపారు. ట్రంప్ 'జీరో టారిఫ్' వాదనను తిరస్కరిస్తూ. భారత్, వ్యవసాయం, డెయిరీ, ఆటోమొబైల్ వంటి సున్నితమైన రంగాలలో సుంకాలను తగ్గించడానికి వెనుకాడుతోంది, ఎందుకంటే ఈ రంగాలు దేశీయ రైతులు, పరిశ్రమలకు కీలకమైనవి. అయితే, విమానాలు, లగ్జరీ కార్లు, వైద్య పరికరాలు వంటి అమెరికా నుంచి దిగుమతి చేసుకునే కొన్నిఉత్పత్తులపై సుంకాల తగ్గింపును భారత్ పరిశీలిస్తోందని నివేదికలు సూచిస్తున్నాయి.అమెరికా, భారత్‌తో 45 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటును ఎదుర్కొంటోంది. దీనిని తగ్గించేందుకు ట్రంప్ భారత్‌పై ఒత్తిడి పెంచుతున్నారు. 2024-25లో రెండు దేశాల మధ్య వాణిజ్యం 131.84 బిలియన్ డాలర్లకు చేరింది, అమెరికా భారత్‌కు ప్రధాన వాణిజ్య భాగస్వామిగా కొనసాగుతోంది. అయితే, భారత్ వ్యవసాయ రంగంలో సుంకాల తగ్గింపును వ్యతిరేకిస్తోంది, ఎందుకంటే ఇది దేశీయ రైతుల జీవనోపాధిని ప్రభావితం చేస్తుంది. అంతేకాక, ట్రంప్ యొక్క ఒత్తిడి వ్యూహం భారత్‌లో అసంతప్తిని కలిగిస్తోంది. ముఖ్యంగా ఆయన భారత్-పాకిస్తాన్ వివాదంలో జోక్యం చేసుకునే ప్రయత్నాలపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది.భారత్, అమెరికాతో వాణిజ్య చర్చల్లో తన వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కాపాడుకోవడానికి కట్టుబడి ఉంది. గతంలో యూకే, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ (ఇఎఫ్టిఎ) వంటి దేశాలతో



వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్న భారత్, అమెరికాతో కూడా సమతుల్య ఒప్పందం కోసం ప్రయత్నిస్తోంది. భారత్, జన్యుపరంగా మార్పు చేసిన పంటలు, వైద్య పరికరాల ధరల నియంత్రణ, డేటా స్థానికీకరణ విధానాలపై అమెరికా డిమాండ్లను తిరస్కరించింది. అంతేకాక, అమెరికా సుంకాలకు ప్రతీకారంగా సుంకాలు విధించే బదులు, చర్చల ద్వారా పరిష్కారం కోసం భారత్ ఎంచుకుంది.జూలై 9న ట్రంప్ యొక్క 90 రోజుల సుంకాల విరామం ముగియనుంది, ఇది భారత్‌కు కీలకమైన గడువు. ఈ గడువులోపు ఒప్పందం కుదరకపోతే, భారత ఎగుమతులపై అధిక సుంకాలు విధించే అవకాశం ఉంది. ఇది వజ్రాలు, ఔషధాలు, ఆటో భాగాలు వంటి రంగాలను ప్రభావితం చేయవచ్చు. అయితే, భారత్ తన సుంకాల అంతరాన్ని 13% నుంచి 4%కు తగ్గించే ప్రతిపాదనను పరిశీలిస్తోందని, దీనికి బదులుగా అమెరికా సుంకాల నుంచి మినహాయింపు కోరుతోందని నివేదికలు సూచిస్తున్నాయి. అంతేకాక, భారత్ అమెరికా నుంచి ఎల్ఎన్‌జీ, రక్షణ సామగ్రి దిగుమతులను పెంచే అవకాశాన్ని కూడా పరిశీలిస్తోంది.

భారత్, ట్రంప్ యొక్క 'టేక్ ఇట్ లేదా లీవ్ ఇట్' వాణిజ్య డిమాండ్లను తిరస్కరించి, సమతుల్య, రెండు దేశాలకూ ప్రయోజనకరమైన ఒప్పందం కోసం చర్చలను కొనసాగిస్తోంది. వ్యవసాయం వంటి సున్నితమైన రంగాలను రక్షిస్తూనే, అమెరికాతో వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. జూలై 9 గడువు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈ చర్చల ఫలితం భారత్-అమెరికా ఆర్థిక సంబంధాల భవిష్యత్తును నిర్ణయిస్తుంది.

# ఓల్డ్ సిటీలో ఏం జరుగుతోంది?



హైదరాబాద్ : తెలంగాణలో హైదరాబాద్ అంటే విభిన్న మతాలు, సంస్కృతులు, జాతులు, కులాల కలయిక. గతంలో పాతబస్తీలో మతాల మధ్య ఘర్షణలు పీక్స్ లో ఉండేవి. ఒకరిపై ఒకరు దాడులు, ప్రతి దాడులతో ఉద్రిక్త వాతావరణం నెలకొనేది. కానీ తరువాత కాలంలో ఆ పరిస్థితుల్లో క్రమంగా మార్పులు రావడం, మరీ ముఖ్యంగా మతం పేరుతో రెచ్చిగొట్టడం, హత్యలు, అత్యాచారలు చేయడం తగ్గడంతోపాటు రాజకీయ పార్టీలకు కూడా ఆ తరహా స్టఫ్ కూడా అంతగా దొరికేది కాదు. కానీ ప్రస్తుతం పాతబస్తీ చుట్టుప్రక్కల పరిస్థితులు చూస్తుంటే తిరిగి నిత్యం ఘర్షణల బాద్ గా హైదరాబాద్ ఓల్డ్ సిటీని మార్చేస్తారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.మతం అత్యంత సున్నితమైన అంశం. ఓ మతం మనోభావాలు దెబ్బతినేలా, మరో మతానికి చెందిన వారు వ్యవహరించకూడదు. అలా వ్యవహరిస్తే చట్టంతో కట్టడి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. కానీ పాతబస్తీలో తాజా పరిణామాలు చూస్తుంటే, విమర్శించే నోళ్లు , ఫిర్యాదులు చేసే చేతులు లైట్ తీసుకుందాం అనేలా రేవంత్ రెడ్డి సర్కారు వ్యవహరిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల బక్రీద్ సందర్భంగా గోవధ భారీగా జరుగుతోందని, పాలిచ్చే ఆవులను సైతం దారుణంగా బలిచ్చేస్తున్నారంటూ విహెచ్‌పీ, హిందూ సంఘాలు లబోదిబోమన్నాయి. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సైతం బైక్ పై వెళుతూ చూడండి ఈ గోవధ దారుణం అంటూ వీడియో విడుదల చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని అభ్యర్థించారు. కానీ జరగాల్సిన తంతులలో ఏ మార్పులేదు. గోవధను అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలమైయ్యిందనే విమర్శలు కూడగట్టుకుంది. హిందువులపై మరో మతస్తులు రాళ్లు రువ్వుతుంటే పోలీసులు చర్యలు తీసుకోలేదనే బిజెపి ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్నిరోజులు హిందువులపై దాడులు జరుగుతూనే ఉంటాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఇంతేనంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అలా గోవధను తాకిన రాజకీయాలు మతం ఫ్లకార్డులను తగిలించి, మత రాజకీయాలను పీక్స్‌కు తీసుకెళ్తున్నాయి. తాజాగా మలక్ పేట్ ఘటన సైతం అగ్నికి ఆజ్యం పోసేలా మతాల మధ్య చిచ్చును పెట్టే మరో ఆయుధంగా మారింది. మలక్ పేట్, అస్మాన్ ఘాట్ లోని ఎలైట్ అపార్ట్మెంట్ లో నివసిస్తున్న బ్రహ్మానందం అనే వ్యక్తిపై కొందరు మైనార్టీ యువకులు దాడి చేశారు. బిల్డర్ మనుషులుగా చెప్పుకుంటూ విచక్షణా రహితంగా కొట్టారు. అడ్డుకోబోయిన మహిళలతో సైతం దురుసుగా ప్రవర్తించారు. సెల్లార్ లో అక్రమ నిర్మాణం అడ్డుకున్నందుకే ఓ హిందువును దారుణంగా కొట్టారని తెలయడంతో బిజెపి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి స్పాట్ కు వెళ్లారు. కలిసుందామా.. కలిసుందాం.. లేదా చంపుకుందామా.. చంపుకుందాం.. అంటూ తీవ్రస్దాయిలో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.మైనార్టీలను ఉద్దేశించి రాకేష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పెనుదుమారం రేపాయి. ఎమ్మెల్యే మాటలు మత సామరస్యం దెబ్బతినేలా ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తినా, డోన్ట్ కేర్ అంటూ హిందువుల గొంతుగా బిజెపి నేతలు మాటల తూటాలు విసురుతున్నారు. ఇదే ఘటనపై తాజాగా బిజెపి నాయకురాలు మాధవిలత మరో అడుగు ముందుకేసి ఏకంగా గొడవ జరిగిన అపార్ట్మెంట్ ముందు గణపతి విగ్రహంతో చిన్న గుడి కట్టేశారు. ఇప్పుడు ఈ గుడి కూల్చండి చూద్దామంటూ సవాలు విసిరారు. హిందువులపై దాడులు చేస్తే ఖబడ్దార్ అంటూ వార్నింగ్ ఇచ్చారు.ఇలా ఇటీవల కాలంలో రాష్ట్ర బిజెపిలో కీలక నేతలు చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ దాడులపై మాత్రం ఎంఐఎం నేతలు ఎక్కడా నోరు విప్పడంలేదు. మరోవైపు బిఆర్ఎస్ కూడా మౌనమే నా భాష ఓ మూగ మనసా అంటూ చూస్తూ పోతోంది.పరిస్థితి చేయదాటక ముందే అదుపు చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మతం ముసుగులో దాడులు చేస్తే అది ఎవరైనా, చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామనే సంకేతాలు ఇచ్చిన ధాఖలాలు లేవనే అపవాదు మూటగట్టుకుంటోంది రేవంత్ సర్కార్. ఇదే అవకాశంగా తగ్గేదే లేదంటూ బిజెపి నేతలు హిందు పాలిటిక్స్‌తో ముందుకె ళ్తున్నారు. ఈ మత చిచ్చు రాజకీయాలు చేస్తున్నది ఎవరు, ఎవరు అలా చేసినా ప్రభుత్వం చర్యలు తీసుకుని.. ఇక్కడితో ఆపకపోతే సామాన్య జనం బలవ్వాల్సిన పరిస్థితి వస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# జూబ్లీ బై పోల్ కోసం పార్టీల కసరత్తు

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన బీఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటి వరకూ సిట్టింగ్ ఎమ్మెల్యే మరణిస్తే, తిరిగి ఆ కుటుంబంలోని వ్యక్తులకే ఎమ్మెల్యే సీటు కేటాయించడంతోపాటు, మిగతా పార్టీలు కూడా పోటీకి దూరంగా ఉండేవి. కానీ తాజా రాజకీయాల్లో అటువంటి ఆనవాయితీకి చెక్ పెట్టేశాయి ప్రధానపార్టీలు. ఈ క్రమంలో 6 నెలల్లోపే జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉపఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. సిట్టింగ్ సీటును తిరిగి దక్కించుకునే వ్యూహంతో బీఆర్ఎస్ , ఈసారైనా సత్తా చాటేందుకు అధికార కాంగ్రెస్, తామేం తక్కువ కాదంటూ బిజెపి.. ఇలా మూడు పార్టీలు టార్గెట్ జూబ్లీహిల్స్ అంటూ ఇప్పటి నుండే ఎమ్మెల్యే అభ్యర్థుల వేటలో బిజీగా ఉన్నాయి.బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ స్థానంలో తిరిగి బిఆర్ఎస్ అభ్యర్థి మాత్రమే విజయం సాధించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ జూబ్లిహిల్స్ సీటు వదులుకోకూడదనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ఉంది. 2014లో టీడీపీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన గోపీనాథ్, ఆ తరువాత బీఆర్ఎస్ లో చేరడం 2018, 2023 ఎన్నికల్లో వరుసగా రెండుసార్లు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలవడంతోపాటు, ఇన్నాళ్లు పార్టీకి నమ్మిన బంటులా ఉన్నారు. మాగంటి గోపీనాథ్ కు కేసీఆర్ కుటుంబంతో మంచి సాన్నిహిత్యం ఉంది. ఇటీవలగోపీనాథ్ పార్థీవదేహం వద్ద కేసీఆర్ కంటతడి పెట్టుకున్నారంటే సెంటిమెంట్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. కష్టకాలంలో పార్టీని నమ్ముకోవడంతోపాటు, అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా తన విధేయతనుచాటుకున్న మాగంటి గోపీనాథ్ కుటుంబంలో ఆసక్తి ఉన్నవారికే ఎమ్మెల్యే సీటు కేటాయించాలని బీఆర్ఎస్ భావిస్తోంది. ఒకవేళ పోటీకి మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులకు ఆసక్తి లేకపోతే, పీజేఆర్ కుమారుడువిష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. బిఆర్ఎస్ లో మాగంటి కుటుంబమే బరిలోకి దిగుతుందా, లేక పిజేఆర్ వారసత్వం పోటీ ఇస్తుందా అనే ఆసక్తి నెలకొందిజూబ్లీహిల్స్నియోజకర్గంపై కాంగ్రెస్ లెక్కలు మరోలా ఉన్నాయి. హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ కీలకమైన నియోజకవర్గం కావడంతో ఈసారి హస్తం జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేఅభ్యర్థిగా మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ పోటీచేశారు. అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కు గట్టి పోటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ లో మైనారిటి ఓట్లు అభ్యర్థుల గెలుపోటములు ప్రభావితం చేస్తాయి. ఈక్రమంలో ఈసారి బైపోల్ ఎన్నికల్లోనూ అజారుద్దీన్ కు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలనే భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ లో అజార్ కు పోటీగా గట్టి లాబియింగ్ జరుగుతోంది. జూబ్లీహిల్స్ బరిలో నేనూఉన్నానంటూ పీజేఆర్ కూతరు విజయారెడ్డి సైతం ఇప్పటికే నియోజకవర్గం ప్రజలను ఆకట్టుకునేలా ప్రచారం మొదలుపెట్టారు. ఇలా అధికార పార్టీ నుండి ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికి కేటాయిస్తారనే ఉత్కంఠకొనసాగుతోంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి పుంజుకుంది. అదే జోరు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ చూపించాలని కమలం నేతలు భావిస్తున్నారు. 2023 ఎన్నికల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకలదీపక్ రెడ్డి పోటీచేశారు.

25 వేల ఓట్లు సాధించి తామేం తక్కువ కాదంటూ నిరూపించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బంధువైన దీపక్ రెడ్డి ప్రస్తుతం సికింద్రాబాద్ బిజెపి డివిజన్ ప్రెసిండెంట్ గాఎంపికై పార్టీలో యాక్టివ్‌గా ఉన్నారు. జూబ్లీహిల్స్ బైపోల్ లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తిరిగి దీపక్ రెడ్డిని నిలబెట్టే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ నిర్ణయం మారితే మరో ఇద్దరు మహిళా నేతలు బిజెపి నుండిఎమ్మెల్యే టిక్కెట్ కోసం పోటీపడుతున్నారు. గతంలో బిజెపి సీటు కోసం చివరి వరకూ ప్రయత్నం చేసి కీర్తిరెడ్డి, కిమ్స్ డైరెక్టర్ డాక్టర్ పద్మ కూడా బిజెపి జూబ్లీహిల్స్ టిక్కెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా బిజెపిలోత్రిముఖ పోటీ హీటు పుట్టిస్తోంది.

# 18 ప్లాట్లు 142 కోట్లు... కాసులే.. కాసులు

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించిందనే రాజకీయ కథనం వెలుగులోకి వచ్చింది. అయితే, ఐఖఊః వంటి కీలక ప్రాంతాల్లో ఇటీవలి లావాదేవీలు ఈ కథనాన్ని ఖండిస్తున్నాయి. తెలంగాణ హౌసింగ్ బోర్డు నిర్వహించిన తాజా వేలం ఫలితాలు, నగరంలో రియల్ ఎస్టేట్ డిమాండ్ ఇప్పటికీ బలంగా ఉందని స్పష్టం చేస్తున్నాయి.కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ ఫేజ్ 7లో 18 ఓపెన్ ప్లాట్‌ల వేలం ద్వారా తెలంగాణ హౌసింగ్ బోర్డు రూ.142.78 కోట్ల ఆదాయాన్ని సాధించింది. ఈ వేలంలో చదరపు గజానికి సగటు ధర రూ.2.38 లక్షలుగా నమోదైంది, అత్యధిక బిడ్ రూ.2.98 లక్షల చొప్పున ప్లాట్ నంబర్ 22కి లభించింది. 84 మంది బిడ్డర్లు పాల్గొనడం, ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్‌పై ఆసక్తి ఎంత ఉందో తెలియజేస్తోంది. 198 నుంచి 987 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్లాట్‌లు, హైదరాబాద్‌లో భూమి ధరలు ఇప్పటికీ గణనీయమైన డిమాండ్‌లో ఉన్నాయని సూచిస్తున్నాయి. కేపీహెచ్‌బీతోపాటు, కోకాపేట, శంకర్‌పల్లి, తెల్లాపూర్ వంటి హైదరాబాద్ శివారు ప్రాంతాల్లోనూ గణనీయమైన రియల్ ఎస్టేట్ లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతాల్లో కొత్త ప్రాజెక్టులు, పెట్టుబడులు, కొనుగోళ్లు మార్కెట్ బలాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ డేటా ఆధారంగా, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించినట్లు చెప్పే కథనం నిజానికి ఆధార రహితంగా కనిపిస్తోంది.అధిక డిమాండ్, పోటీ: ఐఖఊః వేలంలో 84 మంది బిడ్డర్ల భాగస్వామ్యం, నగరంలో భూమి కోసం ఉన్న డిమాండ్‌ను స్పష్టం చేస్తుంది. చదరపు గజానికి రూ.2.98 లక్షల వంటి రికార్డు ధరలు, హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను పెట్టుబడిగా చూసే ఆసక్తిని సూచిస్తున్నాయి.శివారు ప్రాంతాల అభివృద్ధి: కోకాపేట, తెల్లాపూర్ వంటి ప్రాంతాలు ఐటీ హబ్‌లు, వాణిజ్య కేంద్రాలకు సమీపంలో ఉండటం వల్ల ఆకర్షణీయంగా మారాయి. ఈ ప్రాంతాల్లో కొత్త రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు మార్కెట్‌ను మరింత బలోపేతం చేస్తున్నాయి. రాజకీయ కథనాలపై అనుమానం: రియల్ ఎస్టేట్ మందగిం చిందనే వాదనలు రాజకీయ ఉద్దేశాలతో కూడినవిగా కనిపిస్తు న్నాయి. కేపీహెచ్‌బీ వంటి లావాదేవీలు, ఈ కథనాలను తోసిపుచ్చే ఆధారాలను అందిస్తున్నాయి.కేపీహెచ్‌బీలో జరిగిన రికార్డు స్థాయి వేలం, ఇతర ప్రాంతాల్లో కొనసాగుతున్న లావాదేవీలు హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఇప్పటికీ బలమైన డిమాండ్‌లో ఉందని స్పష్టం చేస్తున్నాయి. రాజకీయ మార్పులు లేదా కథనాలు మార్కెట్‌ను గణనీయంగా ప్రభావితం చేయలేదని ఈ డేటా సూచిస్తోంది. పెట్టుబడిదారులు, కొనుగోలుదారులు హైదరాబాద్‌ను ఇప్పటికీ లాభదాయకమైన రియల్ ఎస్టేట్ గమ్యస్థానంగా చూస్తున్నారు.

# ఆగని రేషన్ దందా



నిజామాబాద్ :అక్రమ రేషన్ బియ్యం దందా కామారెడ్డి జిల్లాలోఆగడం లేదు. అక్రమార్కులు, రేషన్ డీలర్లు కొందరు కుమ్మక్కై రేషన్ దందా కొనసాగిస్తున్నారు. అక్రమ రేషన్ బియ్యం దందా నిర్వహించే వ్యాపారులకు మూడు నెలల రేషన్ ఒకేసారి రావడంతో వారికి వ్యాపారం కలిసి వచ్చింది.గతంలో నెల నెల రేషన్ బియ్యాన్ని సేకరించి అమ్మేసి ముఠా ఈసారి జూన్ నుంచి మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తుండడంతో రేషన్ డీలర్లకు, అక్రమ రేషన్ బియ్యం దందా నిర్వహించే ముఠాకు వ్యాపారం మరింత కలిసి వచ్చినట్లయినీది. రేషన్ షాప్ ల వద్ద బియ్యం సేకరణ చేపడుతున్నారు. ఒక్కరికి జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల బియ్యం రావడంతో కొంతమంది తమకేందుకు అని రేషన్ బియ్యాన్ని రేషన్ డీలర్లకి అంటగడుతున్నారు.ఇదే అదను గా భావించి రేషన్ డీలర్ లు బియ్యం పంపిణీ చేసే చోటే ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నారు. దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు సాగిన దందా సన్న బియ్యం పంపిణీ కూడా దందాను కొనసాగిస్తున్నారు. మూడు నెలల బియ్యం ఒకే సారీ పంపిణీ చేస్తునీడదనీతో అక్రమ బియ్యం దందా కొనసాగించే వ్యాపారుల కు మరింత కలిసి వచ్చినట్లయినీ ది.గతంలో దొడ్డు బియ్యం అక్రమ దందా కొనసాగుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తే ఆ సన్న బియ్యం కూడా ఆక్రమ ముగా కొనుగోలు చేస్తున్నారు. మిల్లర్లు మరికొందరు అక్రమ బియ్యం దందాను కొనసాగిస్తున్నారు. రేషన్ బియ్యం అమ్మేవారి సంఖ్య ఎక్కువ మొత్తంలో ఉండడంతో వారి వద్ద నుంచి మధ్య దళారులు కొనుగోలు చేసి రైస్ మిల్లర్లకు అమ్ముతున్నారు.నెలకు లక్షల్లో రేషన్ బియ్యం చేతులు మారుతుండగా ఈ నెలలో మరింత రేట్టింపు స్థాయిలో అక్రమ బియ్యం దందా ను కొన సాగిస్తున్నారు. రేషన్ అక్రమ బియ్యం దందా ఎదేచ్ఛగా కొనసాగుతున్న అధికారులకు ఫిర్యాదులు చేసిన నెలసరి మామూళ్లతో తమకు పట్టనట్లుగా విజిలెన్స్ రెవిన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడంతో మూడు పువ్వులు ఆరు కాయలు అనే సామెత లాగా అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నారు. కామారెడ్డి జిల్లాలో 761 రేషన్ దుకాణాలు ఉండగా రేషన్ డీలర్లకు జూన్ మాసంలో మూడు నెలల బియ్యం కోట ఒకేసారి రావడంతో స్టాక్ ఉంచుకోలేక మధ్య దళారులకు అ క్రమంగా రేషన్ బియ్యాన్ని విక్రయిస్తున్నారు.రేషన్ అక్రమ బియ్యం దందాను అరికట్టాల్సిన రెవిన్యూ, పోలీస్, పౌర సరఫరాల శాఖల అధికారులకు నెలసరి మామూలు చెల్లించడం వల్లనే ఈ ఆక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నారు. కొంతమంది అధికారులు నామమాత్రపు తనిఖీలు చేసి మమ అనిపిస్తున్నారు. ఇటీవల కామారెడ్డి పట్టణంలో 500 క్వింటాల రేషన్ బియ్యం పట్టుబడడమే ఇందుకు నిదర్శనం.రేషన్ దందా వెనుక రైస్ మిల్లర్లు అక్రమ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తూ డంపులు చేస్తున్నారు. మారుమూల గ్రామాలు అడ్డాలుగా చేసుకొని అక్రమ డంపులు చేసి రాత్రికి రాత్రి రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నారురైస్ మిల్లర్లు ప్రభుత్వానికి అప్పగించాల్సిన బియ్యాన్ని గతంలో రేషన్ దొడ్డి బియ్యం రావడంతో రీసైక్లింగ్ చేయాల్సి వచ్చేది. ప్రస్తుతం సన్న బియ్యం విక్రయిస్తుండడంతో రీసైక్లింగ్ చేయకుండానే ప్రభుత్వానికి అప్పగించవచ్చని రైస్ మిల్లర్లు భావిస్తున్నారు. రైస్ మిల్ వ్యాపారులకు మరింత కలిసి వచ్చిందని అంటున్నారు.కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి ఎల్లారెడ్డి బాన్సువాడ బిచ్కుంద జుక్కల్ పిట్లం మద్నూర్ దోమకొండ రామారెడ్డి తదితర మండలంలో మారుమూల మండలాల్లో సైతం దంపులు చేసి విక్రయాలు చేపడుతున్నారు. రైస్ మిల్లులే అడ్డాగా పెట్టడం తోపాటు గోదాములు అడ్డాగా చేసుకొని రేషన్ బియ్యం నిల్వలు చేస్తున్నారు.

# తోతాపురి మామిడి పంచాయితీ



రుపతి : తోతాపురి మామిడి పండు.. ఆకర్షణీయం గా ఉండే ఈ రకం మామిడిని "కలెక్టర్ మామిడి " అని ఆంధ్రా ప్రాతంలో పిలుస్తారు. నార్త్‌లో బాగా ఫేమస్ అయిన ఈ పండు ఏపీలో రాయలసీమలో ముఖ్యంగా చిత్తూరులో ఎక్కువగా సాగులో ఉంది. ఆంధ్రా ప్రాంతంలో దీన్ని పెద్దగా తినరు. అక్కడ ఎక్కువగా బంగినపల్లి, రసాలు, పంచదార కల్తీ, పండూరు రకాలకు డిమాండ్. అయితే "కలెక్టర్ కాయ' రకం మామిడిని మ్యాంగో పల్ప్ (గుజ్జు ) తయారు చేయడంలో ఎక్కువగా వాడతారు. ఎక్కువకాలం నిలువ ఉండడంతపాటు గుజ్జు ఎక్కువగా ఉండడంతో 'తోతాపురి "ని ప్రాసెస్ చేసి ఎక్స్పోర్ట్ చేస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు ఈ "తోతాపురి" మామిడి ఏకంగా మూడు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టింది. ఆంధ్రా, కర్ణాటకతోపాటు తమిళనాడు మామిడి రైతులు, ప్రాసెసింగ్ వ్యాపారుల మధ్య ఇది వివాదం రేపింది. చివరకు ఇతర రాష్ట్రాల నుంచి ఏపీకి " తోతాపురి " మామిడి దిగుమతులను అధికారుల నిషేదించడంతో ఇది ప్రభుత్వాల స్థాయిలో వివాదం రేపే స్థాయికి చేరిపోయింది.ఏపీలోని కృష్ణా జిల్లాతో సమానంగా మామిడి సాగులో పోటీ పడేది చిత్తూరు జిల్లా. చిత్తూరు జిల్లాలో మామిడి గుజ్జు తీసి ఎగుమతి చేసే పరిశ్రమలు 47 ఉన్నాయి. వీటిలో చాలా వరకూ 2014–19 మధ్య కాలం లో తెరిచినవే. ఈ సీజన్‌లో వాటిలో 16 పరిశ్రమలను ఓపెన్ చేసి మామిడి గుజ్జు తయారుచేస్తున్నారు. దీనికోసం జిల్లా రైతుల నుంచి మామిడి పళ్ళను సేకరించడం మొదలు పెట్టారు. అయితే రైతులు కేజీ "తోతాపురి' మామిడి పళ్లకి కనీసం 12 రూపాయల మద్దతు ధర డిమాండ్ డిమాండ్ చేయడంతో ప్రభుత్వం వారికి పరిశ్రమలు 8 రూపాయలు ప్రభుత్వం తరపున 4 రూపాయలు కలిపి 12 రూపాయలు అందేలా నిర్ణయం తీసుకుంది. దీనిపై మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు అడ్డు చెప్పారు. ఓపెన్ మార్కెట్ లో "తోతా పురి " మామిడి రేటు కేజీ 5 రూపాయల కంటే ఎక్కువ లేదు. అలాంటప్పుడు తాము 8 రూపాయల చొప్పున ఎందుకు ఇవ్వాలనేది వారి అభ్యంతరం. పైపెచ్చు ఆంధ్రా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో ఉండే "గుడిపాల " మండలం ద్వారా ఏపీలోకి పక్క రాష్ట్రాల రైతులు తమ మామిడిపండ్లను తక్కువ రేటుకే చిత్తూరులోని పరిశ్రమలకు తరలిస్తున్నారు. దీనికి చిత్తూరు జిల్లా మామిడి రైతులు అడ్డు చెప్పడంతో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా లోని పరిశ్రమ లు వేరే రాష్ట్రాల నుంచి మామిడి కొనకుండా పరిశ్రమలను ఆదేశించారు. పైగా షిఫ్టింగ్ పద్ధతిలో పరిశ్రమల వద్ద ఉద్యోగులకు డ్యూటీ లు వేసి మామిడి పళ్ళని అమ్మడానికి వచ్చే రైతుల ఆధార్ కార్డులు, పాస్ బుక్ జిరాక్స్ లు, ఈ క్రాప్ బుకింగ్ వివరాలు, రాయితీ నమోదు వివరాలు చెక్ చేస్తున్నారు. స్థానిక రైతుల మంచి కోసమే ఈ ఆంక్షలు తెచ్చినట్టు అధికారులు చెబుతున్నారు.అయితే ఈ పరిణామంపై పక్క రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఈ నిర్ణయంపై మరోసారి ఆలోచించాలని ఏపీ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. ఇతర జిల్లాల్లో లేని ఆంక్షలు ఒక్క చిత్తూరులోని ఎందుకు అని ఆయన లేఖలో అడిగారు. ఇక కర్ణాటక చీఫ్ సెక్రటరీ శాలిని రాజనీష్ కూడా ఏపీ చీఫ్ సెక్రటరీకి లేఖ రాస్తూ నిర్ణయం " చిరకాల సెంటిమెంట్" లను దెబ్బతీసేలా ఉందని పేర్కొన్నట్టు తెలుస్తోంది. కోలార్ లోని మూడు గుజ్జు పరిశ్రమలు, తుముకూరు దగ్గర మరో పరిశ్రమ తెరవని కారణం వల్లనే వారు చిత్తూరు జిల్లాలోని గుజ్జు పరిశ్రమలకు తమ మామిడిపళ్ళను పంపించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు చిత్తూరు జిల్లాలో అలా పక్క రాష్ట్రం నుంచి వచ్చే మామిడిపండ్లపై బ్యాన్ విధించడం తో అక్కడ వివాదం రాజుకుంది. ఏషియాలోనే అతిపెద్ద టమాట మార్కెట్ లు తమిళనాడులోని కోయంబేడు, చిత్తూరులోని మదనపల్లి, కర్ణాటకలోని కోలార్ లలో ఉన్నాయి. ఇప్పుడు ఇలా పక్క రాష్ట్రం నుంచి వచ్చే మామిడి పళ్ళపై చిత్తూరు జిల్లాలో బ్యాన్ విధిస్తే రేపు దీని ప్రభావం జిల్లాలోని టమాట రైతులపై పడే ప్రభావం ఉందని వ్యాపారులు గుర్తు చేస్తున్నారు. మరి ఈ వివాదం రానున్న రోజుల్లో మరెన్ని పరిణామాలకు దారితీస్తుందో చూడాలి.

# 20నే విశాఖకు మోడీ..



విశాఖపట్టణం : మోదీ విశాఖకు రానున్నారు. జూన్ 21వ తేదీన జరిగే యోగా వేడుకల్లో పాల్గొనేందుకు ఈనెల 20న విశాఖకు చేరుకుంటారు. ఆ రోజు విశాఖలోనే బస చేస్తారు. మరునాడు ఆర్కే బీచ్‌లో నిర్వహించే యోగా కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఢిల్లీకి తిరుగు పయనమవుతారు ప్రధాన మంత్రి మోదీ విశాఖలో పర్యటించను న్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న యోగా కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. ఇందుకోసం జూన్ 20వ తేదీన విశాఖకు చేరుకోనున్నారు.జూన్ 20వ తేదీన భువనేశ్వర్ నుంచి విశాఖ చేరుకోనున్న ప్రధాని మోదీ ఆ రోజు రాత్రి తూర్పు నౌకాదళ అతిథిగృహంలో బస చేయనున్నారు. మరునాడు ఉదయం 6.30 నుంచి 7.45 వరకు విశాఖలోని ఆర్కే బీచ్ లో జరిగే యోగా డేలో పాల్గొననున్నారు. రాష్ట్ర సీఎం చంద్రబాబు కూడా ఈ ఈవెంట్ లో భాగ మవుతారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రధాని మోదీ తిరిగి ఢిల్లీకి వెళ్తారు.జూన్ 21 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా ఏపీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజును భారీ స్థాయిలో యోగా కార్యక్రమాలను చేపట్టనుంది. ఒక్క విశాఖలోనే ఒకే రోజు 5 లక్షల మంది యోగా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్కే బీచ్ లో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు, పలువురు మంత్రులు పాల్గొంటారు.మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఉంది. 25 లక్షల మందికి యోగా సర్టిఫికెట్లు అందజేయాలని భావిస్తోంది. ఇదే విషయాన్ని తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. లక్ష కేంద్రాల్లో యోగా సాధన చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా యోగా అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు. విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్ నుండి భీమిలి బీచ్ వరకు జరిగే యోగా ప్రదర్శనలో భారీ ఎత్తున ప్రజలు భాగస్వాములవుతారని అధికారులు భావిస్తున్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగమయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఎనీఇజీనిటష్త్రతీజీ.జీజూ.ఇనీల.తిని వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఒకేసారి 5 లక్షల మంది యోగా చేయడానికి వీలుగా వేదికను సిద్ధం చేస్తున్నారు. ఉదయం 6:30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. అనేక ప్రముఖ యోగా గురువులు, యోగా అభ్యాసకులు వస్తారు. దీనితో పాటు 1000 యోగా పార్కులు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. యోగా దినోత్సవం సందర్భంగా 45 నిమిషాల ప్రోటోకాల్‌లో దాదాపు 20 ఆసనాలు ప్రధానమంత్రి చేస్తారు. ఇవి మొదటిసారి యోగా చేసేవారు కూడా సులభంగా చేయగలిగే ఆసనాలుఈ కార్యక్రమంపై కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాధవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసారి యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. ప్రధాన కార్యక్రమం ఈసారి విశాఖపట్నంలో జరుగుతుంది. 5 లక్షల మందికిపైగా పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అనేక దేశాల ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

# తల్లికి వందనం రికార్డ్...

నెల్లూరు : ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం.. ఎన్నికల వేళ హామీ ఇచ్చినట్లుగానే సూపర్ సిక్స్‌లో ప్రకటించిన పథకాలను అమలు చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే తల్లికి వందనం పథకాన్ని ప్రారంభించి.. అర్హుల ఖాతాలో నిధులు జమ చేసింది. ఈపథకం కింద కుటుంబంలో ఎంత మంది అర్హులుంటే వారందరికి తల్లికి వందనం అమలు చేసింది. స్కూళ్లు తెరిచిన రోజున అనగా జూన్ 12నే దీన్ని ప్రారంభించగా.. సాంకేతిక కారణాల వల్ల ఒక్క రోజు ఆలస్యమైంది. దాదాపుగా లబ్ధిదారులందరి ఖాతాలో తల్లికి వందనం నిధులు జమ అయినట్లు తెలుస్తోంది. ఈక్రమంలో మంత్రి గొట్టిపాటి రవి తల్లికి వందనం పథకంపై కీలక వ్యాఖ్యలు చేశారు.గత ప్రభుత్వ హయాంలో రంగులు, బొమ్మల పిచ్చితో విద్యా వ్యవస్థను పూర్తిగా నాశనం చేశారని గొట్టిపాటి రవి ఆరోపించారు. కానీ కూటమి ప్రబుత్వం మాత్రం విద్యార్థుల భవిష్యత్తు, టీచర్ల నియామకంపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే స్టూడెంట్స్‌కి మధ్యాహ్న భోజనంలో భాగంగా సన్నబియ్యం వడ్డించే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది. దీనిపై విద్యార్థులు,తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తోంది. దీనిలో భాగంగా కూటమి ప్రభుత్వం.. ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు.. ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్,కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు రూ.13 వేలు అందిస్తోంది. విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతున్నాయి. తల్లికి వందనం ద్వారా ఒక్కొక్కరికీ రూ.15000 చొప్పున సాయం చేస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం.. పాఠశాలల అభివృద్ధికి అని చెప్పి.. ఈమొత్తం నుంచి రూ.2000 కట్ చేసి.. రూ.13000 విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు.ఇక అధిక సంతానం ఉన్న వారి ఖాతాల్లో భారీ ఎత్తున డబ్బులు జమ అయ్యాయి. అన్నమయ్య జిల్లాలోని ఓ కుటుంబానికి తల్లికి వందనం కింద ఏకంగా రూ.1.56 లక్షలు అకౌంట్లలోకి పడ్డాయి. లబ్ధిదారులది ఉమ్మడి కుటుంబం కావడం.. ఫ్యామిలిలో 12 మంది పిల్లలు ఉండటంతో ఇంత భారీ మొత్తంలో నిధులు జమ అయ్యాయి.

ఒకే తల్లికి అంత మంది పిల్లలా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తల్లికి వందనం పథకం అమల్లో.. అక్కడక్కడా పొరపాట్లు జరిగినట్లు తెలుస్తోంది. తల్లికి వందనం పథకం కింద అర్హులైన విద్యార్థులకు ఏటా రూ.15000 అందిస్తామని ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి హామీ ఇచ్చింది. ఇక ఇచ్చిన మాట ప్రకారమే ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం పథకం అమలు ప్రారంభించింది. జూన్ 12వ తేదీ తల్లికి వందనం నిధులు విడుదల చేశారు. జూన్ 13 నుంచి అర్హులైన విద్యార్థుల తల్లుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమవుతోంది. ఈ క్రమంలోనే తమ కుటుంబంలో 12 మందికి తల్లికి వందనం వచ్చిందని, ఐదుగురికి తల్లికి వందనం డబ్బులు వచ్చాయంటూ విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి, సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారుఅయితే తల్లికి వందనం పథకం అర్హుల తుది జాబితాలో పలుచోట్ల పొరబాట్లు జరిగినట్లు అధికారులు గుర్తించారు. వాటిని సరిచేసే పనిలో ఉన్నారు. అర్హులైనవారి వివరాలను గ్రామ, వార్డు సచివాలయాల్లో అధికారులు ప్రదర్శించారు. ఈ క్రమంలోనే నంద్యాల జిల్లాలో చాలా మంది విద్యార్థులకు ఒకటే తల్లి పేరు కనిపిస్తోంది. ప్యాపిలిలో 96 మంది విద్యార్థులకు ఒకటే తల్లి పేరు కనిపిస్తోంది. ఈ రకంగా ఇద్దరి విషయంలో జరిగింది. ప్యాపిలి సచివాలయం–3 పరిధిలో మౌనిక అనే మహిళ పేరును 96 మంది విద్యార్థులకు తల్లిగా చూపించారు. ప్యాపిలి సచివాలయం–4 పరిధిలో శోభ అనే మహిళను కూడా 96 మంది పిల్లలకు తల్లిగా చూపించారు.మరోవైపు తల్లికి వందనం పథకం అమలలో భారీగా అక్రమాలు జరిగాయంటూ కొంతమంది సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఒకే తల్లి పేరు మీద 340 పిల్లల పేర్లు తల్లికి వందనం పథకం కోసం నమోదు చేశారంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్టు వైరల్ అవుతోంది. ప్రతి గ్రామంలోనూ ఇలాగే ఒకే తల్లి పేరుతో 10 నుంచి 30 మంది వరకూ విద్యార్థుల పేర్లు నమోదు చేశారని.. వీరంతా టీడీపీ కార్యకర్తలేనంటూ పోస్టులు పెడుతున్నారు. తల్లికి వందనం పథకం పేరుతో టీడీపీ కార్యకర్తలకు భారీగా ఆర్థిక లబ్ధి చేకూర్చడానికి ప్రయత్నిస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. అయితే ఆధార్ కార్డు నంబర్ ఆధారంగా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సమయం తెలుగు పరీక్షించగా.. తల్లికి వందనం పథకం 2025 రికార్డులలో మీరు చేర్చబడలేదంటూ సమాధానం వచ్చింది. దీంతో ఈ పోస్టు తప్పుదోవ పట్టించేదిగా భావించవచ్చు.మరోవైపు వైరల్ ట్వీట్లపై ఏపీ ఫ్యాక్ట్ చెక్ విభాగం క్లారిటీ ఇచ్చింది. తల్లికి వందనం పథకం అర్హులు, అనర్హుల జాబితా సంబంధిత గ్రామ సచివాలయాల్లో ప్రచురించామని పాఠశాల విద్యాశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. అర్హులైన విద్యార్తులకు సంబంధించిన నగదును ఇప్పటికే వారి తల్లులకు విడుదల చేశామని.. అర్హులై ఉండి, జాబితాలో పేర్లు లేని వారు తమ వివరాలు గ్రామ సచివాలయ శాఖ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది.దరఖాస్తుదారుల ఫిర్యాదులను పరిశీలించి, అర్హులైతే వారికి కూడా లబ్ధి చేకూర్చుతామని.. తల్లిదండ్రులు లేని పిల్లలకు 'తల్లికి వందనం' నగదును సంబంధిత జిల్లా కలెక్టర్ అకౌంటుకు జమచేస్తున్నామని క్లారిటీ ఇచ్చింది. క్షేత్ర స్థాయి పరిశీలన తర్వాత కలెక్టర్ ద్వారా వారికి కూడా తల్లికి వందనం నగదు అందజేస్తామని క్లారిటీ ఇచ్చింది. ఆరుగురు లేదా అంతకంటే ఎక్కువమంది పిల్లలు కలిగిన తల్లుల జాబితానూ పునఃపరిశీలించాక వారికి కూడా తల్లికి వందనం నగదు జమ చేస్తామని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హత గల ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా లబ్ధి చేకూర్చుతామని పాఠశాల విద్యాశాఖ క్లారిటీ ఇచ్చింది.

# రోజాకు వార్నింగ్ బెల్స్



తిరుపతి : మాజీ మంత్రి ఆర్కే రోజా మళ్లీ రాజకీయంగా యాక్టివ్ అయ్యారు. నగరిలోనే కాకుండా ఆమె కూటమి ప్రభుత్వంపై పెద్దయెత్తున విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజాపై ఇప్పటికే నమోదయిన కేసులను పోలీసులు వేగంగా పరిశీలిస్తున్నారని సమాచారం. టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చిన ఆర్కే రోజా నగరి నియోజకవర్గంలో రెండు సార్లు విజయం సాధించారు. మూడోసారి మాత్రం 2024 ఎన్నికల్లో గాలి భాను ప్రకాష్ చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత కొద్ది రోజులు రోజా మౌనంగానే ఉన్నారు. ఈ మధ్య కొన్ని బుల్లి తెర షోలలో కూడా ఆర్కే రోజా పాల్గొంటున్నారు. ఇదే సమయంలో వైసీపీకి వాయిస్ గా మారి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లపై విమర్శలు చేస్తున్నారు. దీంతో ఆర్కే రోజా టీడీపీ హిట్ లిస్ట్ లో చేరిపోయారంటున్నారు.రోజా చేస్తున్న వ్యాఖ్యల పట్ల కూటమి సర్కార్ సీరియస్ గానే ఉందని తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే ఆర్కే రోజాపై నమోదయిన కేసులను పరిశీలించాలని పోలీసులకు ఆదేశాలు పాలకుల నుంచి వెళ్లినట్లు తెలిసింది. మహిళ అయినంత మాత్రాన అవినీతి చేస్తే ఊరుకోవద్దని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు వెళ్లడంతో ప్రస్తుతం ఆర్కే రోజా చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు తెలిసింది. అందిన సమాచారం మేరకు ఆమెపై నమోదయిన కేసులను పరిశీలించి నోటీసులు ఇచ్చి విచారణకు కూడా పిలిచేందుకు పోలీసు అధికారులు సిద్ధమవుతున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఆర్కే రోజా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తొలి రెండున్నరేళ్లు ఏపీఐఐసీ కార్పొరేషన్ ఛైర్మన్ గా పనిచేసి తర్వాత టూరిజం, క్రీడల శాఖ మంత్రిగా పదవి బాధ్యతలను చేపట్టారు. కార్పొరేషన్ ఛైర్మన్ గా ఆమె తీసుకున్న నిర్ణయాలు వివాదాలుగా ఉన్నాయని చెబుతున్నారు. అదే సమయంలో మంత్రిగా ఉన్న సమయంలో ఆడుదాం ఆంధ్ర పేరిట వైసీపీ ప్రభుత్వ హయంలో రాష్ట్రమంతటా క్రీడా సంబరాలను నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భారీగా నిధులు దుర్వినియోగం అయ్యాయని టీడీపీ నేతలు ఆరోపించారు. ఆడుదాం ఆంధ్రపేరిట వంద కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని టీడీపీ నేతుల సీఐడీ అధికారులకు ఫిర్యాదు కూడా చేశారుకూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే పాత్యా సంఘం, కబడ్డీ అసోసియేషన్ లు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై సీఐడీకి ఫిర్యాదు చేశాయి. వంద కోట్ల రూపాయల స్కాం జరిగిందని వారు ఆరోపించారు. ఆర్కే రోజా పై కేవలం ఇదే కాకుండా తిరుమలలో దర్శనం టిక్కెట్ల విషయంపై కూడా ఫిర్యాదులు చేసే అవకాశాలున్నాయి. ఆడుదాం ఆంధ్ర కేసులో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పేరు కూడా వినపడింది. పెద్దయెత్తున అవినీతి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో సీఐడీ అధికారులు ఫైలు దుమ్ము దులుపుతున్నారని తెలిసింది. రెచ్చిపోతున్న రోజాను అడ్డుకట్ట వేయడానికి కేసు నమోదు చేసి విచారించడం మినహా మరొక మార్గం లేదని భావించి ఆ దిశగా చర్యలకు దిగుతున్నట్లు తెలిసింది. మరి ఆర్కే రోజా కేసులను తట్టుకుని ఎలా బయటపడతారన్నది చూడాల్సిందే.

# కుప్పడం పట్టుకు జాతీయ అవార్డు



గుంటూరు : బాపట్ల జిల్లాలోని చీరాలకు ప్రత్యేకమైన. "కుప్పడం పట్టు చీరల'కు జాతీయ అవార్డు లభించింది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద కుప్పడం పట్టు చీరకు జాతీయ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెల 14వ తేదీన న్యూఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం జరుగునుందని ఆ ఉత్తర్వులలో పేర్కొంది. చీరాల కుప్పడం పట్టు చీరకు ప్రకటించిన జాతీయ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిఅందుకోనున్నారుసంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్‌లో ఇప్పటికే కొంత డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చీరాల పట్టు వస్త్రాల వ్యాపారుల్లో ఆనందం నెలకొంది.చీరాలలో మాత్రమే దొరికే కుప్పడం పట్టు వస్త్రాలకు తనదైన ప్రత్యేకత ఉంది. వీటిని మగ్గాలపై మాత్రమే నేస్తారు. ఎంతో నాణ్యతగా కలర్ ఫుల్ గా ఉండే కుప్పడం పట్టు చీరలు లైట్ వెయిట్ గా ఉంటాయి. అందుకే వీటిని ధరించడానికి మహిళలు ఉత్సాహపడుతుంటారు. అయితే రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉండే ఉప్పాడ, ధర్మవరం లాంటి పట్టు వస్త్రాలతో పోలిస్తే కుప్పడం పట్టుకు ఇంతవరకు పాపులర్ కి అంతగా లభించలేదు. దానికోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేకమైన చర్యలు చేపట్టారు. జనవరి 9న జరిగిన కేంద్ర బృంద పర్యటనలో ప్రత్యేకంగా కొప్పడం పట్టు వస్త్రాలతో ఒక చిన్న సైజు ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్లో జరిగిన ఈ కార్యక్రమంలో కుప్పడం పట్టు వ్యాపారస్తులు రకరకాల చీరలను ప్రదర్శించారు. కుప్పడం పట్టు క్వాలిటీ స్పెషాలిటీలతో సంతృప్తి చెందిన కేంద్ర బృందం ఇప్పుడు జాతీయ అవార్డుకు కుప్పం పట్టును సిఫార్సు చేసింది.

దేశ వ్యాప్తంగా కుప్పడం పట్టు పాపులారిటీకి ఈ అవార్డు దోహదపడుతుందని బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆనందం వ్యక్తం చేశారు.

# రాజధాని స్టాండ్ మారలేదా...

విజయవాడ : వైసీపీ అధినేత జగన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటారా? అంటే లేదనే తెలుస్తుంది. రాష్ట్రం మరోసారి విభజన కాకుండా ఉండాలంటే మూడు రాజధానులు అవసరమని ఇప్పటికీ జగన్ నమ్ముతున్నారు. గత ఎన్నికలకు మూడు రాజధానుల నినాదంతోనే వైఎస్ జగన్ వెళ్లారు. అయితే మూడు ప్రాంతాల ప్రజలు జగన్ పార్టీని ఆదరించలేదు. దీంతో రాజధాని అమరావతి అంశం మూడు ప్రాంతాల్లో పనిచేసిందని వైసీపీ నేతలు కూడా నమ్ముతున్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలకు చెందిన వైసీపీ నేతలు అమరావతిని రాజధానిగా కొనసాగిస్తే గెలిచే వారమని చెబుతున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ వంటి వారయితే మూడు రాజధానుల కథ ముగిసిందన్నట్లుగా మాట్లాడారు. అయితే గత ఎన్నికల్లో వైసీపీ దారుణంగా దెబ్బతినడానికి అమరావతి కారణం కాదని జగన్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. అమరావతి రాజధాని అంశమే ప్రధానంగా మారితే ఇటు రాయలసీమ, అటు ఉత్తరాంధ్రలో ఎందుకు ఊడ్చుకుపోతామని ఎదురు ప్రశ్నిస్తున్నారట. అసలు గత ఎన్నికలలో ఓటమికి అమరావతి కారణం మాత్రం కాదని, ఓట్ల శాతం ఒక్కసారిగా పెరగడంతో పాటు ఈవీఎంల వల్లనేనని జగన్ ఇప్పటికీ అభిప్రాయపడుతున్నారని తెలిసింది. చంద్రబాబు నాయుడు కేవలం అమరావతి రాజధానికి మాత్రమే నిధులు ఖర్చు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేయకపోవడం, ఇచ్చిన హామీలు కూడా అందచేయకపోవడం తమకు కలసి వస్తుందని అంటున్నారట. రాజధానిలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడమే కాకుండా, అక్కడ దశల వారీగా అభివృద్ధి చేయాల్సిన సమయంలో ఒక్కసారి అప్పులు చేసి నిధులు కుమ్మరించడాన్ని కూడా ఇతర ప్రాంతాల ప్రజలు తప్పుపడుతున్నారని జగన్ సీనియర్ నేతల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అందుకే వెన్నుపోటు దినం పిలుపు నిస్తే రాష్ట్రం నలుమూలల ఉత్తరాంధ్ర, రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, ప్రజలు వెల్లువెత్తడానికి కూడా కారణం ప్రభుత్వం పెల్లుబుకుతున్న అసంతృప్తి మాత్రమేనని అంటున్నారట. వచ్చే ఎన్నికల్లో కూడా అమరావతి రాజధాని అని మ్యానిఫేస్టోలో పెట్టే అవకాశం మాత్రం కనిపించడం లేదు.

అయితే అదే సమయంలో రాజధాని ప్రస్తావన లేకుండానే ఎన్నికలకు వెళ్లడం మంచిదన్న అభిప్రాయంలో ఉన్నారని తెలిసింది... రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఎన్ని నిధులు వెచ్చించినా నాలుగేళ్లలో పనులు పూర్తి కావని, అయితే కొన్ని కీలక సంస్థలను మాత్రం ఇతర ప్రాంతాలకు తరలించడంతో పాటు రాజధానికి మరో నలభై వేల ఎకరాలను సేకరించడం కూడా అనవసరమన్న అభిప్రాయంలో వైఎస్ జగన్ ఉన్నారని చెబుతున్నారు. రాజధాని అంశంపై ఎవరూ మాట్లాడవద్దని కూడా సీనియర్ నేతలకు జగన్ సూచించినట్లు తెలిసింది. దీనిపై పార్టీ స్టాండ్ తాను మాత్రమే ప్రకటిస్తానని, అది అందరికీ ఆమోదయోగ్యంగానే ఉంటుందని చెబుతున్నారు. అంతే తప్ప ఇప్పుడు ప్రచారం జరుగుతున్నట్లు మూడు రాజధానుల నుంచి వెనక్కు మళ్లారని మాత్రం అనుకోవద్దని కూడా జగన్ చెబుతుండటం విశేషం.

# నాగాలమ్మ గుడి కూల్చివేతపై రచ్చ...

తిరుపతి :ప్రజల సెంటిమెంట్ పై కొడితే రియాక్షన్ ఎలా ఉంటుందో చూపించారు. తాము భక్తితో కొలిచే ఆలయాన్ని తొలగించే ప్రయత్నం చేయగా ఓ టిడిపి నేతతో పాటు ఆయన అనుచరులను గ్రామస్తులు చితక్కొట్టారు. వెంటాడి, వెంబడించి మరి దాడి చేశారు. చివరకు పోలీసులు వచ్చి వారిని రక్షించాల్సిన పరిస్థితి వచ్చింది. భూ వివాదం నేపథ్యంలోనే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. తిరుపతిలో జరిగిన ఈ ఘటనపై సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం నడుస్తోంది. అందుకు సంబంధించి వీడియోలు వైరల్ అవుతున్నాయి.తిరుపతి రూరల్(మండలం దామినేడులో ఓ స్థలం విషయంలో వివాదం నడుస్తోంది. దీనిపై స్థానిక టిడిపి నేత కృష్ణమూర్తి నాయుడుకు గ్రామస్తులతో పంచాయితీ నడుస్తున్నట్లు సమాచారం. అయితే కృష్ణమూర్తి నాయుడు తో పాటు ఆయన అనుచరులు ఒక్కసారిగా వచ్చి ఆ స్థలంలో ఉన్న ఆలయాన్ని తొలగించే ప్రయత్నం చేశారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన గ్రామస్తులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ కృష్ణమూర్తి వర్గం తిరగబడడంతో ఒక్కసారిగా గ్రామస్తులు సైతం మూకుమ్మడి దాడి చేశారు. ఇరు వర్గాల మధ్య కర్రలు, రాళ్లతో పరస్పర దాడులు జరిగాయి. పోలీసులు రంగ ప్రవేశం చేశారు. గ్రామస్తులను అడ్డుకున్నారు. కృష్ణమూర్తి నాయుడుతో పాటు ఆయన అనుచరులను తిరుచానూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. గత కొద్దిరోజులుగా ఈ స్థలం వివాదం నలుగుతోంది. ఈ తరుణంలోనే ఈ ఘటన జరిగినట్లు సమాచారం.మరోవైపు ఈ ఘటనపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విపరీతంగా ప్రచారం చేస్తోంది. తెలుగుదేశం కూటమి హయాంలో జరుగుతున్న అరాచకం అంటూ ఈ వీడియోను సర్క్యులేట్ చేస్తోంది.

# నేదునూరు యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

### నేదునూరు గ్రామ యూత్ అధ్యక్షుడు గా మాలగల మహేందర్



మహేశ్వరం, జూన్ 17, (ప్రజా కలం )

కందుకూరు మండలం నేదునూరు గ్రామం మన్నెగూడలో కిచ్చన్నగారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది.నేదునూరు గ్రామ యూత్ ప్రెసిడెంట్ గా మాలగల మహేందర్,వైస్ ప్రెసిడెంట్ గా ఆదిరాల సుధాకర్,గుమ్మడి సాయి కిరణ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ గా యండి సోహైల్ బేగ్,కుక్క మహేష్, సోషల్ మీడియా ప్రెసిడెంట్ గా బైకం లోకేష్ యాదవ్, మాన్యగూడ గ్రామ యూత్ ప్రెసిడెంట్ గా వరికుప్పల శివ కుమార్,వైస్ ప్రెసిడెంట్ గా ఎగిరిశెట్టి గణేష్, వరికుప్పల శివకృష్ణ,జనరల్ సెక్రటరీ గా వలిగే చింటూ,భానువత్ ప్రేమ్ కుమార్, సోషల్ మీడియా ప్రెసిడెంట్ గ వరికుప్పల శ్రీనివాస్ ఎన్నుకోబడ్డారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం మాజీ వైస్ ఎంపీపీ గంగుల శామంత ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మండలం కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, ఏఎంసి డైరెక్టర్ అంకగల పుష్ప దర్శన్, సింగిల్ విండో డైరెక్టర్ సాదా పాండు రంగారెడ్డి ఇంద్రమ్మ కమిటీ డైరెక్టర్ ఎన్ నాగరాజు, గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి బాబు, ఏ శంకర్,యండి అజారుద్దీన్,ఎన్ శ్రీరాములు, శివాని రాజు, యండి అమ్రోజ్, ఏ పాండు,బి శంకర్, ఏ మహేందర్, ఏ శ్రీను,కుక్క ప్రకాష్,సాటు జంగిలి,కుక్క రాజు,మరియు కాంగ్రెస్ కార్యకర్తలు. కాంగ్రెస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న కందుకూరు మండల మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి

## కందుకూరు మండల కోఆర్డినేటర్ ఎండి అప్జల్ బేగ్

మహేశ్వరం, జూన్ 17,(ప్రజా కలం )

కందుకూరు మండల నేదునూరు గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కందుకూర్ మండల్ తహసీల్దార్



గోపాల్ సీనియర్ అసిస్టెంట్ సురేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, ధరణి విజయ్, భూభారతి రెవెన్యూ సదస్సు అక్బర్జా రెవిన్యూ రైతుల నుండి విరాసత్వం, విస్తీర్ణం మిస్సింగ్ సమస్యలు. పాసుబుక్కుల సమస్యల మీద దరఖాస్తులు తీసుకోవడం జరిగింది.అదేవిదంగా 18.6.2025 రోజున ఆలీఖాన్ పల్లి రైతులు పాల్గొనాలని .19.6.2025. రోజున నేదునూరు గ్రామ రైతులు పాల్గొనాలని తహసీల్దార్ గోపాల్ గారు గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కందుకూరు మండల మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, కందుకూరు మండల కోఆర్డినేటర్ ఎండి. అప్జల్ బేగ్, మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ డైరెక్టర్ పుష్ప దర్శన్, గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి బాబు, గడిగె రాములు. కే మహేష్, ఏ పాండు, ఇంద్రమ్మ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, గ్రామ రైతులు దుడ్డు కృష్ణ,సాకలి బిక్షపతి, యాదగిరి రెడ్డి,బి గణేష్ గ్రామ రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి కి వినతి పత్రం అందజేసిన మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్

రాజేంద్రనగర్ జూన్ 17, (ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలర్ దేవ్ పల్లి డివిజన్ ప్రధానమైన సమస్యలమీద మహాత్మా జ్యోతిరావు పూలే భవనం (ప్రగతిభవన్)లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రధాన సమస్యలపైన వినతి పత్రం ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ కి జి. చిన్నారెడ్డి కి అందజేయడం జరిగింది, గ్రేటర్ కార్పొరేషన్ లోనే అతిపెద్ద డివిజన్ అయిన మైలర్ దేవ్ పల్లి(59)వ డివిజన్ లో ప్రస్తుత ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల సమస్యలు గాలికి వదిలి వారి స్వలాభ పనులకోసం ప్రజల మౌలిక సదుపాయాలను పట్టించుకోకుండా ఉన్నారు. ప్రధానంగా గత ప్రభుత్వములో అమలు జరిగి మధ్యంతరంగా నిలిచి పోయిన డబల్ బెడ్ రూమ్ నిర్మాణాల్ని పూర్తిచేయట కోసం, అనేక బస్తీలల్లో ప్రధాన రోడ్లకు అడ్డుగా ఉన్న ట్రాన్స్ఫర్మర్స్ విద్యుత్ స్తంబాలు అడ్డుదిడ్డంగా ఉన్నవాటిని సరైన స్థలములో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయుట కొరకు, అలాగే ప్రతీ బస్తీలల్లో చెత్త తొలగింపు పక్రియ, డ్రైనేజ్ వ్యవస్థను కూడా ఆధునికరించి మూతలు లేని మనువల్స్ ని మరమ్మత్తులు త్వరగా చేపట్టే విధంగా, బస్తీలల్లో మురుగు ప్రవహించకుండా జి.హెచ్.ఎమ్.సి అధికారులను అలాగే వాటర్అండ్ సివేరేజ్ బోర్డుకి ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ తో పాటు ఎడ్లపాడు సూర్యం, భాస్కర్, అశోక్ కుమార్, మల్లేష్, జి రాజు, ప్రవీణ్, రాము, ఉప్పల్ శ్రీను, భగవాన్ దాస్, సునీల్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




# వీరాంజనేయ స్వామి దేవాలయం స్థలాన్ని ఆక్రమించిన కాంగ్రెస్ నేత

### బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడ రామకృష్ణారెడ్డి

### మహేశ్వరం మండల బీజేవైఎం అధ్యక్షులు శ్రవణ్





మహేశ్వరం, జూన్ 17,(ప్రజా కలం )

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని జల్పల్లి మున్సిపాలిటీ పహాడీ షరీఫ్ ప్రాంతంలో ఉన్న శతాబ్దాల పురాతనత కలిగిన వీరాంజనేయ స్వామి దేవాలయ స్థలాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ నేత ఓ దుర్మార్గపు కుట్రతో కబ్జా చేయడం జరిగింది. హిందువుల విశ్వాసానికి ప్రతీక అయినటువంటి దేవాలయ స్థలాన్ని అక్రమంగా తన ఆధీనంలోకి తీసుకుని, అక్కడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించడం అత్యంత దారుణం, అధర్మం అని ఇది కేవలం భూమి ఆక్రమణ కాదు ఇది హిందూ ధర్మంపై నేరంగా చేసిన దాడి ఇది హిందువుల మనోభావాలను తుంచివేయడమే కాదు, వారిని చిన్నచూపు చూసిన దుశ్చర్య. ఈ చర్యలు చట్టానికి, సమాజ నైతికతకు, హిందూ సముదాయ గౌరవానికి వ్యతిరేకంగా సాగుతున్నాయని ఈ ఘటనపై తీవ్ర నిరసనగా, జల్పల్లి మున్సిపాలిటీ కమిషనర్ గారికి పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులకు బీజేపీ జల్పల్లి మండల అధ్యక్షులు మనోజ్ నేతృత్వంలో అధికారికంగా ఫిర్యాదు అందజేయడం జరిగింది.

దేవాలయ స్థలాన్ని వెంటనే మళ్లీ స్వాధీనం చేసి, బాధ్యులైన కాంగ్రెస్ నేతపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠినమైన శిక్షలు విధించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.మనోజ్ మాట్లాడు తూ హిందువుల దేవాలయాలపై దాడులు మేము ఏ క్షణమూ సహించమని దేవాలయాల్ని కాపాడండి – కబ్జాదార్లను కారాగా రానికి పంపాలని కోరారు.కాంగ్రెసు నేతల అక్రమ కబ్జాలకు ఇక చరమగీతం పాడాల్సిన సమయం వచ్చింది! మనోజ్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడ రామకృష్ణారెడ్డి, మహేశ్వరం మండల బీజేవైఎం అధ్యక్షులు శ్రవణ్, రంగారెడ్డి జిల్లా దిశా బోర్డు మెంబర్ అంబాజీ శ్రీనివాస్ యాదవ్, జలపల్లి సీనియర్ నాయకులు శాంత కుమార్,సంతోష్, నాగార్జున, శ్రీకాంత్ హరికృష్ణ, రాజేందర్,శివ ,అరవింద్,ప్రవీణ్ గౌడ్,సతీష్,నంద పవన్ బిట్టు, లక్ష్మీనారాయణ కిరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

### మహేశ్వరం ప్రాజెక్టు సీడీపీఓ శాంతి శ్రీ



మహేశ్వరం, జూన్ 17, (ప్రజా కలం)

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం సిడిపిఓ శాంతి శ్రీ ఆధ్వర్యంలో రావిర్యాల 3 అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా 2025 – 26 విద్యా సంవత్సరానికి అంగన్వాడి కేంద్రానికి పిల్లలను ఆహ్వానించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిడిఓ శాంతి శ్రీ గ్రామ పరిధిలోని పెద్దలకు, తల్లులకు అంగన్వాడి కేంద్రంలో పూర్వ ప్రాధమిక విద్య వలన పిల్లలో కలిగే వివిధ రకాల అభివృద్ధులను ప్రైవేట్ స్కూల్లకు దీటుగా అంగన్వాడి విద్యా భోదన జరుగు విధానం గురుంచి చెప్పటం జరిగింది. ఫ్రీ స్కూల్ కు సంబంధించిన రోజువారి టైం టేబుల్, సెలబస్స్, కార్నర్స్ (రీడింగ్ కార్నర్, బ్లాక్స్ & ఫజిల్ కార్నర్, టాయి కార్నర్, ఆర్ట్ & క్రాఫ్ట్) అసెస్మెంట్ కార్డ్, ఫ్రీ స్కూల్ కిట్ గురుంచి వివరించటం జరిగింది. సామాజిక అభివృద్ధి:– తన పనులు తాను చేసుకోవటం, తప్పు ఒప్పులను అర్థం చేసుకోవటం. భాషాభివృద్ధి:– శరీర భాగాల పై అవగాహన చిత్రాలను చూసి క్రమ పద్ధతిలో చేయటం. మేధో వికాసం:– నిన్న, నేడు, రేపులను అర్థం చేసుకోవటం, మునగటం, తేలటం, కరగటం, కరగక పోవటం గురుంచి తెలుసుకోవటం. శారీరక అభివృద్ధి :– ముని వేళ్ళ మీద నడవగలగడం, నిలువు అడ్డం వంకర గీతాలు గీయటం బడికి సంసిద్ధత:– పెద్ద, చిన్న, బరువు, తేలిక, అంకెలను అక్షరాలను జతచేయటం వేరు చేయటం గురుంచి తెలియజేయటం పిల్లల తల్లి తండ్రులతో 3 సం,,రాలు నిండిన ప్రతి బాల బాలికలను అంగన్వాడి కేంద్రమునకు పంపించి, పూర్వ ప్రాధమిక విద్యా సేవలను వినియోగించుకోమని కోరటం జరిగింది.

ఈ కార్యక్రమంలో సాము హిక అక్షరాభ్యాసం నిర్వహించటం జరిగింది. అంగన్వాడికి వచ్చే పిల్లలకు స్కూల్ బ్యాగులను క్రైం రిపోర్టర్ శ్రీ వెంకటేష్ గారు పంపిణి చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శ్రీమతి శాంతి శ్రీ సుపర్వైసర్ విద్యావతి, వార్డ్ ఆఫీసర్ శ్రీ మనోహర్, అంగన్వాడి టీచర్ అనురాధ, ఆశ వర్కర్ దివ్య, తల్లులు పెద్దలు శివ కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ

ప్రజా కలం ప్రతినిధి జూన్ 17 మెదక్ జిల్లా రేగోడు మండల పరిధిలోని మర్పల్లి



గ్రామంలో ఇందిరమ్మ గృహాలు మంజూరు కావడంతో ఉల్లి కళావతి కి లక్ష్మయ్య ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ చేసి మంజూరి పత్రం అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గున్న సంగమేశ్వర్ గుప్తా చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ స్థలాలు ఉన్నవారికి గృహ నిర్మాణం చేసుకునేందుకు మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో పీసీసీ సభ్యులు మున్నూరు కిషన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డిసెంబర్ రావు సూచనలతో గృహాలు నిర్మించుకునే వారికి భూమి పూజ మంజూరి పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరి కుమార్ రామ్ కిషన్ జనార్ధన్ చంద్రం రాజు తదితరులు ఉన్నారు

# ఘనంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### సాయి నగర్ చౌరస్తాలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో జన్మదిన సంబరాలు

మల్కాజిగిరి,జూన్ 17,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను




గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయి నగర్ చౌరస్తాలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన కేకును కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ తో కలిసి కట్ చేశారు. అనంతరం బాణసంచాకాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నంది కంటి శ్రీధర్ మాట్లాడుతూ మంచి మనసున్న నాయకుడు పేదల పక్షపాతి మర్రి రాజశేఖర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలి ఆకాంక్షించారు. రానున్న రోజులలో బీఆర్ఎస్ కు బీఆర్ఎస్ కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు మేకల రాము యాదవ్,జిఏసి వెంకన్న,బైరు అనిల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నేతలు పాల్గొన్నారు.




# పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణి




కంటోన్మెంట్: జూన్ 17: ప్రజాకలం ప్రతినిధి

కంటోన్మెంట్ నియోజకవర్గం 150 డివిజన్ రెజిమెంటల్ బజార్ లోని హిల్ స్ట్రీట్ స్కూల్లోని విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు వైష్ణవి యాదవ్ ఉచితంగా పుస్తకాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యే జీవితంలో

## విజయానికి విద్యపునాది

విజయానికి మార్గం అని, చదువుకుంటేనే జీవితాలు బాగుపడతాయని వెల్లడించారు. పేద పిల్లలకు విద్యను అందించడానికి అన్ని రకాలుగా సహాయం అందిస్తాను అన్నారు. పేద విద్యార్థులకు కాంగ్రెస్ నాయకురాలు వైష్ణవి యాదవ్ అండగా నిలిచారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు పుస్తకాలను పంపిణీ చేశారు. పుస్తకాలు పంపిణీ చేయడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. మరింత మంది ముందుకొచ్చి సేవా కార్యక్రమాల్లోపాల్గొనాలని, మానవసేవే మాధవ సేవ అన్నారు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పేద పిల్లలకు సహాయం చేసి విద్యావంతులను చేస్తేనే వారి భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని, ఒక మెరుగైన సమాజం నిర్మించ గలుగుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# డివిజన్ లో సమస్య పరిష్కారం చేసిన ముద్దం

### హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో కార్పొరేటర్ పర్యటన

కంటోన్మెంట్: జూన్ 17 ప్రజా కలం ప్రతినిధి

ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలోఅన్ని విభాగాల అధికారులతో రివ్యూ సమావేశం ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే కాగా, డివిజన్ ప్రజల సమస్యలను ముద్దం తెలుసుకున్నారు .ఆ కార్యక్రమంలో హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ సమస్యలను ముద్దం దృష్టి కి తీసుకువచ్చారు.డ్రైనేజ్ ,వర్షం నీరు బయటికి వెళ్లడానికి మార్గం ఏర్పాటు చేయాలని, ఎలక్ట్రికల్స్ స్తంభాలు ఎర్పాటు,లోవోల్టేజ్ సమస్య పరిష్కారం చేయాలని కోరారు. కుక్కల షెడ్డును తొలగించాలని, కాలనీలోని డంపింగ్ వ్యర్థాలను ఖాళీ చేయించాలని కోరారు. ఎమ్మెల్యే ఆదేశం మేరకు ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సమస్యలను అన్ని విభాగాల అధికారులు, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఎ ఈ ఆశ, డి ఈ అఖిల్ గ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ, కరెంట్ డిపార్ట్మెంట్ లైన్మెన్ స్ట్రీట్ లైట్ కృష్ణ టౌన్ ప్లానింగ్ సచిన్ నవీన్ జిహెచ్ఎంసి జవాన్ రాజు తో కలిసి స్వయంగాహనుమాన్ నగర్ లో పాదయాత్ర చేసి వారి సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేశారు. వారి వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రెటరీ హరినాథ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్, ఖదీర్ బాయ్,బుర్రి యాదగిరి, శ్యామ్ మోహన్ మక్కల మహేష్,అధ్యక్షుడు పోచయ్య,సెక్రెటరీ రెబ్బల రవి, నరసింహ,టెంపుల్ రాజు, జాంగిర్,మల్లేష్,రమేష్ గౌడ్,సంపత్ కుమార్,రమేష్ ,మహిళలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాబోయే స్థానిక ఎన్నికలలో గ్రామ ప్రజలు సహకరించాలి.

## -యువత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు, సైబర్ నేరాలకు దూరంగా ఉండాలి.

## - ప్రధాన కోడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి- దౌల్తాబాద్ ఎస్సై ప్రేమ్ దీప్



సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జూన్ 17.

రాబోయే స్థానిక ఎన్నికలలో గ్రామ ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం రోజున మండల పరిధిలోని దొమ్మాట గ్రామాన్ని సందర్శించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని, ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలన్నారు. ప్రజల రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం అని అన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండి, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళొద్దన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గ్రామాలను సందర్శించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు, పెద్దలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని అన్నారు. గ్రామ ప్రధాన కూడలిలో, ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని తెలిపారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు, అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ పర్సనల్ డాటా ను షేర్ చేయవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హైల్ప్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే, ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## దేవాలయం ముందు సిసి రోడ్ పనులు పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి




మహేశ్వరం,జూన్ 17,(ప్రజా కలం ) మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రం బడంగ్ పేట మున్సిపల్ అల్మాస్గూడ గ్రామం ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ముందు సిసి రోడ్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పరిశీలించారు. మున్సిపల్ ఏఈ ,డిఈ కమిషనర్ గారితో మాట్లాడి ఇంకా రెండు మీటర్లు పెంచాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి వేయిస్తామని చెప్పడం జరిగింది. అలాగే బి ఆర్ ఆర్ ఎంక్లవ్ నుంచి ఐ మాత టెంపుల్ వరకు రోడ్డు మరమ్మతులు, ప్యాచెస్ ఈ బోనాల పండుగ వరకు కంప్లీట్ కావాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించి అప్పటివరకు వేయిస్తామని హామీ ఇచ్చారు.

## శివరాంపల్లి రైల్వే గేట్ రహదారి మూసివేత తో స్థానిక ప్రజల ఇబ్బందులు

### రైల్వే నిలయం లో డీజీఏం ఉదయ్ నాథ్ ని కలిసి వినతి పత్రం అందజేసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, జూన్ 17,(ప్రజా కలం)**

రాజేంద్రనగర్ నియోజక వర్గం శివరాంపల్లి రైల్వే గేట్ రహదారి మూసివేసి గోడ నిర్మించడం వల్ల డివిజన్ లోని చాలా కాలనీల ప్రజలు ఈ సమస్య వల్ల పడుతున్న ఇబ్బందులను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి డివిజన్లోని ముఖ్య నాయకుల తో కలిసి ఏంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి విన్నపించడంతో స్పందించిన ఎంపి తన కార్యాలయం నుంచి రైల్వే అధికారికి విన్నప ప్రతి బాధిక సంబంధించిన వినతి పత్రాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి హైద్రాబాద్ సికింద్రాబాద్ లోని రైల్వే నిలయం లో డీజీఏం ఉదయ్ నాథ్ కోట్ల ని మర్యాదపూ ర్వకంగా కలిసి వినతి పత్రం అందజేస్తూ సమస్యను వివరిస్తూ గత 3 సంవత్సరాల క్రింద శివరాం పల్లి రైల్వే స్టేషన్ దగ్గర ఉన్నటువంటి రోడ్ మెయింటెనెన్స్ వర్క్ పేరు చెప్పి, క్లోజ్ చేశార అని ఇప్పటి వరకు ఓపెన్ చేయలేదు, రోడ్ కి అడ్డంగా గోడ నిర్మించారు,ఈ రోడ్ 40 సంవత్సరాలు గా మా డివిజన్లోని చాలా కాలనీ వాసూలు ఇది ముఖ్యమైన రహదారిగా వాడుతున్నారు,ఇది ఆరంఘర్ రైల్వే అండర్ పాస్ కంటే ముందు నుంచి వాడుతున్నటువంటి పురాతన రోడ్ ఇది బంధు చేయడం వల్ల చుట్టూ పక్కల ఉన్నటువంటి ప్రజలకు చాలా ఇబ్బందులు, స్కూల్,కాలేజి లకు వెళ్ళే విద్యార్థులు కు చాలా ఇబ్బందిగా ఉందని ముఖ్యంగా విద్యార్థుల అత్యవసర సేవలకు, రోజువారి రవాణాకు చాలా ముఖ్యమైనదని తెలియజేయడం జరిగింది. గోడ నిర్మించడం కారణంగా మార్గము మూసి వేయబడటం వలన నివాసితులు దాదాపు 5 నుంచి 6 కిలోమీటర్ల వరకు ప్రయాణించాల్సి వస్తుంది. దీనివల్ల నా ముఖ్యంగా 108 అంబులెన్స్, సేవలు మరియు ఆసుపత్రులకు చేరుకోవడంలో గణనీయమైన అసౌకర్యం, జాప్యం ఏర్పడిందని వివరించడం జరిగింది.

సానుకూలంగా స్పందించిన డీజీఏం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సాదిస్తానని దీనికి సంబంధించిన కింది స్థాయి అధికారులతో పూర్తి సమాచారం తీసుకొని సమస్య తీరే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్, సీనియర్ నాయకులు సంతు గౌడ్, మధుసూదన్ రెడ్డి, గోపాల్ నాయక్, పలు బస్తీలో నుంచి ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## కబ్జాకు గురవుతున్న మణికొండ ముష్కిన్ చెరువును పరిశీలించిన మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ గుట్టమీది నరేందర్



**రాజేంద్రనగర్ , జూన్ 17, (ప్రజా కలం)**

రాజేంద్రనగర్ నియోజక వర్గం గండిపేట మండలం మణికొండ మున్సిపల్ పుప్పాలగూడ పరిధి లోని ముష్కిన్ చెరువు ఒకప్పుడు సర్వే నెంబర్ 376, 255, 257, 258, 259, 260 ల ప్రకారం 52 ఎకరాలు ఉండవలసిన చెరువు అన్యక్రాంతమై 12 ఎకరాలకు కుదించుకు పోయిందనీ స్థానికులు తెలియ చేశారు. హైడ్రా, హెచ్.ఎం.డి.ఏ వారు చేపట్టిన ముష్కిన్ చెరువు అభివృద్ధి పనులను మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, సంగం శ్రీకాంత్, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్, యాలాల కిరణ్, జై రామ్, సుమనళిని, బాబురావు, కందడ ప్రవీణ్ కుమార్, చెరుకూరి బాలాజీ, రమణ మూర్తి తదితరులు పరిశీలించారు.ఈ విషయమై మూడు నెలల క్రితం పర్యటించి నప్పుడు ముష్కిన్ చెరువును కాపాడాలని దీన్ని అభివృద్ధి చేసి ప్రజలకు పర్యాటక ప్రాంతంగా అందుబాటు లోకి తీసుకు రావాలని కోరారు.

ప్రస్తుతము సర్వే నెంబర్ 259 లో ముష్కిన్ చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ బండు నిర్మించి అభివృద్ధి చేస్తున్నారని, ఈ బండ్ కడుతున్న కారణంగా సహజ నీటి ప్రవాహానికి అడ్డుకట్టగా మారే ప్రమాదం ఉందని అన్నారు.ఇకపోతే ఈ బండ్ ఆనుకొని వర్షపు నీరు పారడానికి కాలువ తవ్వుతున్న దృశ్యాలు కనపడ్డాయి. ఈ కాలువ ద్వారా వర్షపునీరు కన్నా రాబోయే కాలంలో ఆ పక్కనే చిన్న మురికి కాలువ ద్వారా ప్రవహిస్తున్న మురుగు నీరు పొంగి ఈ కాలువలో ప్రవేశించి రాబోయే కాలం ముష్కిన్ చెరువు మొత్తం మురుగు నీరు నిండే అవకాశం ఉంది. చుట్టు పక్కల నుంచి ప్రవహించే మురుగు నీరుకి సరియైన వ్యవస్థ నిర్మించకుండా వదిలేస్తే ఆ మురుగు నీరు మొత్తం ముష్టి చెరువును ముంచెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాల కోసం చెరువును కాపాడాలని ఆయన కోరారు.ఇకపోతే చుట్టుపక్కల తుమ్మ చెట్లు పెరిగిన కారణంగా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు తెలియ జేయడం, వారిని నివారించడానికి వెళ్ళినప్పుడు వారు స్థానికుల మీద మరియు ఇప్పుడు అభివృద్ధి పనులు చూస్తున్న సూపర్వైజర్ల మీద దాడి చేయ బోయినట్టు తెలిసింది. గతంలో కూడా ఈ అసాంఘిక కార్యక్రమాల గురించి, అక్రమ గ్యాస్ ఫిల్లింగ్ కేంద్రం గురించి అధికారులు దృష్టికి తీసుకు వెళ్లి నప్పటికీ ఏ రకమైన చర్యలు చేపట్టక పోవడం అసాంఘిక కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని ఇచ్చినట్టు ఉందని అన్నారు. హోల్ మార్క్ విసినియా అపార్ట్మెంట్స్ ఎదురుగుండా ఉన్న రెడీ మిక్స్ ప్లాంట్ ను హైకోర్టు మూసి వేయమని ఒక నెలన్నర క్రితం తీర్పు ఇచ్చినప్పటికీ ఆ రెడీ మిక్స్ ప్లాంట్ ముందు ఉన్న రోడ్డును వారు ధ్వంసం చేసిన దానికి వారిపై మణికొండ మున్సిపాలిటీ వారు ఏ రకమైన చర్యలు చేపట్టక పోవడం ఆ రోడ్డును పునర్నిర్మించక పోవడం వారి పరిపాలన తీరును తెలియ జేస్తుందని అన్నారు. కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి ఈ ప్రాంతంలో ఉన్న మురుగునీటి వ్యవస్థ, అసాంఘిక కార్యక్రమాలకు చెక్ పెట్టడం రోడ్డును పునర్ నిర్మించాలని చెప్పి బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ నాయకులు డిమాండ్ చేశారు.

# అంతం లేని 'బడి' దోపిడీ

## ప్రయివేటులో లక్షల రూపాయల ఫీజు తడిసి మోపెడవుతున్న రకరకాల రుసుములు ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా నాయకులు సిద్దు



**మహేశ్వరం, జూన్ 17, (ప్రజా కలం )**

విద్యాహక్కు చట్టం సెక్షన్ 12 (1)సీని జాతీయంగా 20 రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. ఏపీ, తమిళనాడు. ఢిల్లీ సహా అనేక రాష్ట్రాలలో ప్రయివేట్ స్కూళ్లలో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయిస్తున్నారు. ఈ సెక్షన్ను తెలంగాణ, పంజాబ్, కేరళ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలు మాత్రమే అమలు చేయడం లేదు. 2024 ఆగస్టులో కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజ్యసభలో మాట్లాడుతూ తెలంగాణ, పంజాబ్, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలుచేయాలని కోరారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్నది. విద్యా హక్కు చట్టం అమలు చేస్తే స్కూళ్లలో 25 శాతం పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించాల్సి ఉంటుంది.ప్రయివేట్ బడుల దోపిడీకి రాష్ట్రంలో అంతులేకుండా పోతున్నది. ప్రభుత్వ చట్టాలకు తూట్లు పొడుస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను నిలువుదోపిడీకి గురి చేస్తున్నా రు. నర్సరీ, ఎల్ కేజీ, యూకేజీ విద్యార్థులకు వేల నుంచి లక్షలలో ఫీజుల పేరుతో దండుకుం టున్నారు. దీనికి తోడుగా పుస్తకాలు, కరికులం. ఫెయింట్స్, బ్యాగులతో సహా అన్నీ స్కూళ్లలోనే బహిరంగంగా విక్రయాలు చేస్తున్నా, జిల్లా. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు కళ్లప్పగించి చూస్తున్నా రు. పేద, మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థిక భారం ఆదా చేయాలనుకున్నా, తప్పక కొనాల్సిన పరిస్థితి దాపురిస్తోంది. ప్రాథమిక విద్య పునాది గట్టిగా ఉంటేనే పిల్లల భవిష్యత్తు బాగుంటుంద ని తల్లిదండ్రులు భావిస్తుంటారు. ఇందుకోసం ఎల్కేజీ, యూకేజీ, ఒకటో తరగతి స్థాయి నుంచే కార్పొరేట్, ప్రయివేటు స్కూళ్లను కొందరు తల్లి దండ్రులు ఆశ్రయిస్తున్నారు. ఎంత ఖర్చు పెడితే అంత ఎక్కువ చదువు వస్తుందని భావించే తల్లి తండ్రులు సైతం ఉన్నారు. పిల్లల చదువులపై తల్లిదండ్రులు అనేక ఆశలు పెంచుకుంటూఖర్చు పెడుతున్నారు. తగిన ఆదాయం లేనివారు సైతం ప్రయివేటు బడిలో చేర్పిస్తున్నారు. తాము పడిన కష్టాలు పిల్లలు పడొద్దని ప్రేమతోనూ మరికొందరు ప్రయివేటు స్కూల్ బాట పడుతుండటం గమనార్హం. వేల రూపాయల పుస్తకాలునూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలు పునః ప్రా రంభమయ్యాయి. విద్యార్థులకు పుస్తకాలు, రాతపుస్తకా లు, బ్యాగులు, యూనిఫామ్, ఇతరత్రా విద్యా సామగ్రి అవసరం. ప్రయివేటు విద్యార్థులకైతే ఇవన్నీ తప్పక కొనుక్కోవాల్సిన పరిస్థితి.

కొనుగోలు చేయాలంటే విద్యా ర్థుల తల్లిదండ్రులు తమ ఆర్థిక పరిస్థితికి వెనుకాముందు ఆలోచించాల్సిందే. పెరిగిన ధరలతో విద్యార్థులకు పాఠ శాలకు అవసరమైన సామగ్రి కొనుగోలు చేయాలంటే రూ. వేలలలో ఖర్చు చేయాల్సిందే. జూన్ నెలలో పేద,మధ్య తరగతి తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడుతోంది. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రయివేటులోనూ ప్రభుత్వ పాఠ్యపుస్తకాలనే వినియోగిస్తున్నారు. వీటితో 6 నుంచి 8 తరగతి వరకు ఐఐటీ ఫౌండేషన్ వంటి స్పెషల్ బుక్స్ కొనాల్సి వస్తోంది. 9, 10వ తరగతులకు పాఠ్యపుస్తకాలపైనే దృష్టి కేంద్రీకరిస్తున్నారు. దీంతో ఉన్నత తరగ తుల విద్యార్థులకు కొంత భారం తగ్గుతోంది. సాధారణ ఖర్చులకు అదనంగా డిజటల్, ఆన్లైన్ తరగతులకు అంతర్జాలం ప్రాజెక్టు పనులకు ఇతర వస్తువులు, తర్వాత నెలలలో వార్షికోత్సవం, జాతీయ, సంప్రదాయ పండుగల సందర్భంగా వేషధారణలకు, పరీక్ష రుసుములు, వ్యాన్, బస్సులకు ఇలా వెచ్చించాల్సిన పరిస్థితులు ఉన్నాయి. పాఠశాల ఫీజులు సైతం తడిసి మోపెడవుతున్నాయి. నర్సరీకే రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు పెడు తుండటం గమనార్హం.20 రాష్ట్రాలలో విద్యాహక్కు చట్టం విద్యాహక్కు చట్టం సెక్షన్ 12 (1)సీని జాతీయం ష్ట్రాలు అమలుచేస్తున్నాయి. ఏపీ, తమిళనాడు.. అనేక రాష్ట్రాలలో ప్రయివేట్ స్కూళ్లలో 25 శాతా పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయిస్తున్నాయి న్ను తెలంగాణ, పంజాబ్, కేరళ, పశ్చిమ బెంగా రాష్ట్రాలు మాత్రమే అమలు చేయడం లేదు. 202 లో కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజ్యసభలో మా తెలంగాణ, పంజాబ్, కేరళ, పశ్చిమబెంగాల్ ఈ పథకాన్ని అమలుచేయాలని కోరారు. అంద ప్రభుత్వం ఇంకా మీనమేషాలు లెక్కిస్తున్నది. విదా చట్టం అమలు చేస్తే స్కూళ్లలో 25 శాతం పేద కు ఉచితంగా విద్య అందించాల్సి వస్తోంది. అయి గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత ప్రజా పాలన సైతం అమలు చేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుందని అన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## -ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండలం ఇంచార్జీ బక్కని రవి మాదిగ



మహేశ్వరం, జూన్ 17, (ప్రజా కలం ) జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ, గ్రామాన ఘనంగా నిర్వహించాలి ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండలం ఇంచార్జీ బక్కని రవి మాదిగ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరక ఈరోజు 17-06-25 నాడు సుభాన్పూర్ గ్రామంలో కమిటీ నీ సంస్థగతంగా బలోపేతంగా సుభాన్పూర్ గ్రామ ఎమ్మార్పీఎస్, ఏంఎస్ఎఫ్,ఏంఎస్పి నూతన కమిటీని మహేశ్వరం మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ, అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ ,మండల ఉప అధ్యక్షుడు మల్లేష్ మాదిగ గార్ల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి అట్టడుగు వర్గాల ప్రజల సమస్యలను అజెండాగా తీసుకొని ముందుకు పోయే ప్రయాణంలో సంస్థాగతంగా గ్రామస్థాయిలో జాతిని బలోపేతం చేయడానికి ఈ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ గద్దెలు లేని చోట ఏర్పాటు చేసుకొని జులై 7న జరిగే 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పెద్ద ఎత్తున మన జాతి తో పాటు అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేసి ఘనంగా గ్రామ, గ్రామాన పిలుపునిస్తూ, నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ చేయించడం జరిగింది. అలాగే కృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు రావడం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవంగా భావించాలన్నారు, 30సం ఎమ్మార్పీఎస్ ఉద్యమం సాధించిన విజయాలను జాతి బిడ్డలకు విద్యార్థులకు తెలియజేశారు. అలాగే మంద కృష్ణ మాదిగ కి సుదీర్ఘ పోరాటం చేసి ఎందరో అమరవీరులు ప్రాణాలు త్యాగం చేసి జాతి కోసం నిలిచారని సామాజిక అంశాల పై పోరాటం చేసి ఆరోగ్య వికలాంగులు,వితంతువులు , వృద్ధుల పెన్షన్లను బియ్యం కోట పెంపు ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ పాస్టక్ కోర్టు లు అని తెలిపారు.

సుభాన్పూర్ తన గ్రామ కమిటీ సభ్యులు అధ్యక్షులు వరకల కుమార్ మాదిగ, ఉపాధ్యక్షులు ఎర్ర విజయ్ కుమార్ మాదిగ,కోశాధికారి ఎర్ర ప్రవీణ్ కార్యదర్శి ఎర్ర విక్రమ్,ప్రధాన కార్యదర్శి సిద్ధాపురం రమేష్,అధికార ప్రతినిధి కల్లు శేఖర్ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.గౌరవ సలహాదారులుగా, ఎర్ర వెంకటయ్యా, మక్కల్ క్రిష్ణయ్య,వరకల మస్తాన్ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు ఎర్ర కృష్ణ మాదిగ, మండల ఉప అధ్యక్షుడు మల్లేష్ మాదిగ , జంగయ్య మాదిగ, శంకరయ్య మాదిగ, కుమార్ మాదిగ, వెంకటయ్యా మాదిగ, శేఖర్ మాదిగ తదితర ఎమ్మార్పీఎస్ గ్రామ పెద్దలు జాతి బిడ్డలు పాల్గొన్నారు,



# నేటి యువతరానికి స్ఫూర్తి అగసర నందిని

## -మందకృష్ణ మాదిగ

### ఇండియాకు బంగారు పతకం సాధించిన బిసి బిడ్డ అగసర నందినికి ఎమ్మార్పీఎస్ అధినేత,పద్మశ్రీ, మంద కృష్ణ మాదిగ ఘన సన్మానం..

మేడిపల్లి జూన్ 17(ప్రజాకలం న్యూస్)

ఇటీవల దక్షిణ కొరియాలో జరిగిన ఆసియా అథ్లెటిక్ చాంపియన్ షిప్ లో భారత్ తరుపున హెప్టాత్లాన్ పోటీలో పాల్గొని బంగారు పతకం సాధించిన బిసి బిడ్డ అగసర నందినిని మంగళవారం హైదరాబాద్ లో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కలిసి శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆసియ ఖండంలో మన దేశ ఖ్యాతిని నిలబెట్టిన అగసర నందిని నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని మంద కృష్ణ మాదిగ అన్నారు. అణగారిన సమాజంలో పుట్టి ఎన్నో సవాళ్లు ఎదుర్కొని జాతీయ స్థాయి క్రీడాకారిణిగా ఎదిగి అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి దేశ గౌరవాన్ని నిలబెట్టిన అగసర నందినిని చూసి గర్వపడుతున్నానని అన్నారు.నందిని మరెన్నో విజయాలు సాదించి దేశానికి ఆనేక పతకాలు సాధించి గొప్ప పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అగసర నందినికి అన్ని విధాలుగా చేయూతనివ్వాలి,వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.అణగారిన వర్గాల నుండి ఎదుగుతున్న క్రీడాకారుల పట్ల ప్రభుత్వాలు వివక్షత చూపడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జానపద ఎం ఆర్పీఎస్ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ కళాకారులు ,బిసి నేత వరంగల్ శ్రీనన్న,బిసి టైమ్స్ అధినేత సంగెం సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను పీడిస్తున్న ప్రైవేట్ పాఠశాలలు

### కడ్తాల్ మండల విద్యాధికారికి ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతి పత్రం

### ఏబీవీపీ రాష్ట్ర నాయకులు క్యామ శ్రీకాంత్



మహేశ్వరం, జూన్ 17, (ప్రజా కలం)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కడ్తాల్ శాఖ ఆధ్వర్యంలో కడ్తాల్ మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు ,నోట్స్ పుస్తకాలు ,స్టేషనరీ వస్తువులు, యూనిఫామ్స్ అధిక ధరలకు అమ్ముతున్నారు,అడ్మిషన్ ఫీజులతో దోచుకుంటున్నారు, మరియు 30%-50% ఫీజును మొదలు కడితేనే పాఠశాలలకు అనుమతిస్తున్నారు ,అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యా బోధన చేయిస్తున్నారు,తమ పిల్లలను మంచిగా చదివించాలనే ఉద్దేశంతో ఉన్నా తల్లిదండ్రుల ఆసక్తిని ప్రైవేట్ పాఠశాలలు సొమ్ము చేసుకుంటున్నాయని నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు క్యామ శ్రీకాంత్ ,కడ్తాల్ నగర కార్యదర్శి పవన్ నాయకులు సందీప్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

### పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, జూన్ 17, (ప్రజా కలం)**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ లోని 25 వార్డులో రూ 11 కోట్లతో సీసీ రోడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ పనులను నూతన బి టి రోడ్డు పనులకు శకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. పేద ప్రజలకు జీవితంలో ఆదరణ,భరోసా కల్పించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశ అమలు చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు చిత్త శుద్ధితో ఉందని పేర్కొన్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులు,నాలుగు నూతన పథకాలు ప్రారంభించి ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కట్టుబడి ఉందని అన్నారు. ఈ సంక్షేమ పథకాల పంపిణీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు..

# పుట్టినరోజు సందర్భంగా కేసీఆర్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్న ఎమ్మెల్యే మర్రి

మల్కాజిగిరి,జూన్17,(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుని ఎర్రవల్లి లోని వారి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఎమ్మెల్యేను ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థానాల్లో ఉండేలా కెసిఆర్ ఆశీర్వదించినట్లు మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి,సబితా అనిల్ కిషోర్ గౌడ్,మేకల సునీత రాము యాదవ్,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశు రాం రెడ్డి,రావుల అంజయ్య జేఏసీ వెంకన్న, మురుగేష్,మాజీ కాంటోన్మెంట్ బోర్డ్ మెంబర్,పాండు యాదవ్,లడ్డు నరేందర్ రెడ్డి, వంగ రాజేశ్వర్ రెడ్డి,డోలి రమేష్,ఉస్మాన్, శ్రీరామ్ ఉ



పేందర్,హేమంత్ పటేల్, వంశీ,రాజశేఖర్,అరుణ్ రావు, జెకె సాయి గౌడ్,నర్సింగ్ రావు,నిఖిల్ రెడ్డి మర్రి శ్రీను బాచి,బాబు,వెంకటేష్ కృష్ణ,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్థానికం'పై సర్వత్రా ఆసక్తి..

### - ప్రయత్నాలు ముమ్మరం చేసిన ఆశావహులు..




వలిగొండ జూన్ 17 ప్రజాకలం: స్థానిక సమరానికి సంబంధించి ఈనె లాఖరు లోపు ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్నట్లు రాష్ట్ర మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల ప్రకటించడంపై ఆశావహులు అప్రమత్తం అవుతున్నారు.ఏడాదిగా ఇలాంటి ప్రకటనలు వస్తున్న ప్పటికీ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనే సంకేతాలు ఇవ్వడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. స్థానిక సమరంపై రాష్ట్ర మంత్రివర్గం ప్రత్యేకంగా సమావేశం కానుండడంతో ఎలాగైనా షెడ్యూల్ రానుందని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి.అయితే తొలుత పంచాయతీ ఎన్నికలా...లేక పరిషత్ ఎన్నికలా అనే దానిపై సందిగ్ధం నెలకొంది.తొలుత పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి నప్పటికీ ప్రభుత్వం పరిషత్ ఎన్నికలపైనే దృష్టి సా రిస్తుండడంతో కొంతమంది ఆశావహుల్లో అందోళన వ్యక్తమవుతోంది.

అయితే ఎన్నికలు ఏవైనా ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు.ప్రకటన విడుదలైతే జిల్లాలో రాజకీయ వేడి షురూ కానుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది....

# హైదరాబాద్ విమానాశ్రయం నుండి ఆఫ్రికాకు నేరుగా విమాన సేవలు

### ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ హైదరాబాద్ నుంచి అడ్డిస్ అబాబాకు నాన్-స్టాప్ సేవలు




శంషాబాద్, జూన్ 17, (ప్రజా కలం)

జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ (గాయల్ ) హైదరాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ (రాజీయా ) నుండి ఆఫ్రికా ఖండానికి నేరుగా విమాన సేవలు ప్రారంభిస్తూ, దేశీయ అంతర్జాతీయ విమాన సేవల విస్తరణలో మరో కీలక ఘట్టాన్ని ప్రారంభించింది. అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న మెట్రో విమానాశ్రయాల్లో హైదరాబాద్ ఒకటిగా నిలుస్తుండగా, ఇథియోపియా రాజధాని అడ్డిస్ అబాబాలోని బోల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు నేరుగా ప్రారంభమైన ఈ సర్వీసు, 2025 జూన్ 17న ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గాయల్ సీనియర్ అధికారులతో పాటు, ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ ప్రతినిధులు ఇతర ముఖ్య వ్యక్తులు పాల్గొన్నారు.ఈ సేవలను ఆఫ్రికాలో అతిపెద్ద, అత్యంత విశ్వసనీయమైన విమానయాన సంస్థ అయిన ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ నిర్వహిస్తోంది. ఇది హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ వాణిజ్యం, పర్యాటకం మరియు ప్రజల మధ్య సంబంధాల కేంద్రంగా మారుస్తుంది. దక్షిణ భారతదేశం మరియు ఆఫ్రికా ఖండం మధ్య కీలకమైన గాలి మార్గంగా ఈ నూతన రూట్ వ్యవహరిస్తోంది.విమాన సర్వీసుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి: విమాన నం. మార్గం బయలుదేరు సమయం (స్థానిక కాలమానం) రాక సమయం (స్థానిక కాలమానం) కార్యకలాప దినాలు ఈ టి -682 అడ్డిస్ అబాబా హైదరాబాద్ 16:30 01:00 (తరువాతి రోజు) సోమ, బుధ, శుక్ర ఈ టి -683 హైదరాబాద్ ? అడ్డిస్ అబాబా 02:00 05:55 (తరువాతి రోజు) మంగళ, గురు, శని ప్రతి వారం మూడుసార్లు నడిచే ఈ విమాన సర్వీసు సుమారు 6 గంటల 25 నిమిషాల ప్రయాణాన్ని సులభంగా అందించనుంది. అడ్డిస్ అబాబా - ఇథియోపియా రాజధాని ఆఫ్రికాలో వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపార కేంద్రంగా, అలాగే సాంస్కృతిక, చరిత్రపరమైన కేంద్రంగా గుర్తింపు పొందుతోంది. ఈ నేరుగా కనెక్షన్ ద్వారా వ్యాపార, విహార మరియు వైద్య పర్యాటక ప్రయాణికులకు మరింత అనుకూలత లభించనుంది. ఇది భారత్-ఆఫ్రికా దేశాల మధ్య వాణిజ్యం మరియు పెట్టుబడులకు మార్గదర్శకంగా నిలవనుంది. భారతదేశం వైద్య పర్యాటనలో గ్లోబల్ హబ్‌గా నిలుస్తోంది. ఇథియోపియా, నైజీరియా, టాంజానియా, ఉగాండా, రువాండా, జాంబియా, కేమరూన్, కెన్యా వంటి దేశాల నుండి అనేక మంది రోగులు అత్యాధునిక వైద్యం కోసం భారతదేశానికి వస్తున్నారు. కార్డియాలజీ, ఆంకాలజీ, ఆర్థోపెడిక్స్ మరియు ఫెర్టిలిటీ తదితర రంగాలలో ఉన్న నిపుణుల సేవలు, తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్సలు, ఆంగ్ల భాష మాట్లాడే వైద్య బృందాలు భారత వైద్య రంగాన్ని విశ్వసనీయంగా మారుస్తున్నాయి. ఈ నూతన విమాన సర్వీసుతో వైద్య ప్రయాణాల వ్యవస్థ మరింత వేగవంతం అవుతుంది.వ్యాపార ప్రయాణికుల కొరకు ఇది ఆఫ్రికా ఖండంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు వేగవంతమైన చేరువను కల్పిస్తుంది. పర్యాటకుల కొరకు ఇది ఇథియోపియా లోని విశేషమైన వారసత్వం, ప్రకృతి వైభవం మరియు సంస్కృతిని అన్వేషించేందుకు అద్భుతమైన అవకాశం.ఈ సందర్భంలో గాయల్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శ్రీ ప్రదీప్ పనిక్కర్ మాట్లాడుతూ ,"ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ ప్రయాణికుల సేవలను హైదరాబాద్‌కు స్వాగతించడం మాకు గర్వకారణం. అడ్డిస్ అబాబాతో నేరుగా కొత్త మార్గాన్ని ప్రారంభించడం ద్వారా, హైదరాబాద్‌ను మరిన్ని అంతర్జాతీయ గమ్యస్థానాలకు కలుపుతున్న మా కట్టుబాటును ఇది వెల్లడిస్తోంది. ఆఫ్రికా ఒక వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్. ఈ నూతన సేవ ద్వారానే వ్యాపారం, పర్యాటకం మరియు సాంస్కృతిక పరస్పర సంబంధాలు బలపడతాయి," అని పేర్కొన్నారు.అడ్డిస్ అబాబా విమానాశ్రయం హైదరాబాద్ నుండి ప్రపంచంలోని 125కు పైగా అంతర్జాతీయ గమ్యస్థానాలకు కనెక్టివిటీ కల్పిస్తోంది. ఇది మార్గమధ్య కేంద్రంగా, అలాగే కార్గో గేట్‌వేగా కూడా కీలకంగా వ్యవహరిస్తోంది.గాయల్ తమ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, అంతర్జాతీయ విమాన రూట్లను విస్తరించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. సమగ్రంగా నిర్మితమైన రాజీయా టెర్మినల్ దక్షిణాసియా, మిడిల్ ఈస్ట్ మరియు యూరప్ మధ్య ప్రధాన హబ్‌గా పురోగమిస్తోంది. ఈ అభివృద్ధి రాజీయా ను గ్లోబల్ ప్రయాణికుల కొరకు ప్రాధాన్యత గల గమ్యస్థానంగా నిలపడానికి కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.

# పెద్ద చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరం, జూన్ 17,(ప్రజా కలం )

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రముఖ పెద్ద చెరువును మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సందర్శించారు. చెరువు పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆమె సమీక్షించారు.చెరువును మూడు కిలోమీటర్ల మేర పాదయాత్రగా పరిశీలించిన ఎమ్మెల్యే , అక్కడి సమస్యలను నేరుగా గుర్తించారు. బతుకమ్మ ఘాట్, వాకర్స్ కోసం ఏర్పాటు చేస్తున్న వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్, స్ట్రీట్ లైట్స్, వాలీబాల్ కోర్ట్, క్రికెట్ గ్రౌండ్, చెరువు అందచందాల కోసం చేపట్టిన సుందరీకరణ పనుల పురోగతిని అధికారులతో సమీక్షించారు.చెరువుకు ఆనుకొని ఉన్న వైకుంఠధామాల పరిస్థితిని కూడా పరిశీలించిన ఆమె, ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు సూచనలు ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆమెతోపాటు మీర్పేట్ మున్సిపల్ కమిషనర్ జ్ఞానేశ్వర్, డీ.ఈ. వెంకన్న, ఏఈ తదితర అధికారులు, కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, దిండు భూపేష్ గౌడ్, అర్కల భూపాల్ రెడ్డి, రాజ్ కుమార్, రామిడి రామిరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, దీప్లాల్ చౌహాన్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మదారి రమేష్, సిద్ధల అంజయ్య, పల్లె జంగయ్య, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ వీర రాఘవరెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, విజయలక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com